WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జనవరి 9, 2025 | సంపుటి - 21 | సంచిక 113 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## లాయర్‌తో విచారణ కుదరదు

- కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు
- కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి
- ఎసిబి విచారణకు సహకరించాలని సూచన



**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ▸▸తరువాయి 2లో

## ఫార్ములా ఈ కార్ రేసు కేసు ఏసీబీ దూకుడు



- నిధుల విడుదలపై అరవింద్ కుమార్‌కు ప్రశ్నలు
- ఇడి విచారణలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** ఫార్ములా ఈ కార్ రేసు కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో నోటీసులు అందుకున్న అప్పటి పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్

## అమెరికాలో మరోమారు కార్చిచ్చు



- లాస్ ఏంజిల్స్‌లో వేల ఎకరాలు దగ్ధం
- సురక్షిత ప్రాంతాలకు 30వేలమంది తరలింపు

న్యూయార్క్: అమెరికాలో కుబేరులకు ఆవాసాలైన మూడు నగరాల్లో లాస్ ఏంజెలెస్ ఒకటి. ఇప్పుడు ఆ సిటీలోని అత్యంత ఖరీదైన ప్రదేశాన్ని కార్చిచ్చు చుట్టుముట్టింది. దీంతో వేలాది ఎకరాల్లోని విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇక్కడ సంపన్నవర్గాలు నివసించే

## ఆంధ్ర, తెలంగాణలో ఐటి దాడులు

### రియల్ లైఫ్ బంటి, బబ్లీ కేసులో ఐటీ సోదాలు



**హైదరాబాద్, (నినాదం):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఐటీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఆంధ్ర, తెలంగాణలో సుమారు 12 ప్రాంతాల్లో ఐటీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌లో నాలుగు చోట్ల తనిఖీలు జరుగుతుండగా.. ఆంధ్రాలో ఎనిమిది చోట్ల సోదాలు జరుగుతున్నట్లు

## ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు

- కేసులు అసలు సమస్యే కాదు
- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు




**హైదరాబాద్, (నినాదం):** కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను‘ అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు‘ అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడిరచారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి ▸▸తరువాయి 2లో

# తవ్వినకొద్దీ వక్రబుద్ధి

### ముచ్చింతల్ లో మాయా హోమ్ విధ్వంసం

- ఓ సేవాసంస్థతో కలిసి రూ 35 కోట్ల భూమికి గాలం

**రంగారెడ్డి బ్యూరో జనవరి08(నినాదం):** రాష్ట్రంలోనే అతిపెద్ద రియల్ సంస్థగా చెప్పుకునే మాయా హోమ్ వక్రబుద్ధి తవ్వినకొద్దీ బయటపడుతోంది. ముచ్చింతల్ ను కబ్జాలకోసం చుట్టుముట్టి దేశానికే సుపరిచితమైన ఊరికి క్రీడాప్రాంగణం లేకుండా చేసింది. నిరుపేదల 20 ఏళ్ల పోరాటానికి గ్రహణంగా మారింది. గత పాలకుల దుర్మార్గానికి, మాయా హోమ్ స్వార్థానికి ముచ్చింతల్ తన విలువైన భూ నష్టానికి సిద్ధంగా ఉంది.




వివరాలివి...

ముచ్చింతల్ గ్రామంలో మాయా హోమ్ రియల్ ఆగడాలు అంతా ఇంతా కావు. నినాదం ఇటీవలి కథనంలో రోడ్డు ఆక్రమణకు సదరు సంస్థ చేస్తున్న ప్రయత్నాలను తెలుసుకున్నాం. ఇదే కాకుండా సదరు గ్రామ రెవిన్యూ పరిధిలోని 77 సర్వే నెంబర్లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 5.36 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. కానీ ఇక్కడ ఏడెకరాల వరకు భూమి ఉండవచ్చని గ్రామస్తుల అంచనా. రాయి కొట్టుకొని జీవించే వడ్డెర కులస్తులు ఇక్కడ మూడు తరాలు జీవనం కొనసాగించారు. కాలానుగుణంగా ఏర్పడిన మార్పుల వల్ల వారి వృత్తి ఆగిపోయింది. ముఖ్యంగా శంషాబాద్ ఎయిర్ ఫోర్టు ఏర్పాటు, హైదరాబాద్ నగర విస్తరణతో ఈ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందింది.ఇదే క్రమంలో గ్రామంలో జనాభా సైతం రోజురోజుకు పెరిగింది.ఫలితంగా నివాస స్థలాలకు ఆస్కారం లేకుండా పోతోంది. దీంతో ఇక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామస్తులు గత 20 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు.

2

## జైళ్ల వార్షిక నివేదిక విడుదల

- సత్ప్రవర్తన కలిగిన 213 మంది ఖైదీలు విడుదల
- జైల్లో ఉండి 750 మంది డిగ్రీ పూర్తి చేశారు
- అల్లు అర్జున్ విడుదలలో ఎలాంటి తప్పిదం లేదు
- జైల్ డీజీ సౌమ్య మిశ్రా



## స్పేస్ స్టేషన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

### ఇస్రో కొత్త చీఫ్‌నారాయణన్



**తిరువనంతపురం,(నినాదం):** ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్ర యాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

- ఆప్‌కు మద్దతు పలికిన మమతా బెనర్జీ
- ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, (నినాదం):** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మద్దతు ప్రకటించినట్లు ఆప్ జాతీయ కన్వీనర్, ▸▸తరువాయి 2లో

## ఎలికేశ్వరంలో టెన్షన్...టెన్షన్

### పరిహారం అందించే వరకు పనులు జరగనివ్వం : నిర్వాసితులు

- పరిహారం కోసం కెనాల్ పనుల అడ్డగింత
- మహిళా రైతుల ఆత్మహత్యాయత్నాలు
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘటన
- ఉద్రిక్తంగా మారిన చిన్నకాళేశ్వరం పనులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం చిన్నకాళేశ్వరం ప్రాజెక్టులో బాగంగా ఎలికేశ్వరంలో మొదలైన కెనాల్ పనులతో ఆ గ్రామంలో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. కెనాల్ పనుల్లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్‌తో గత నాలుగు రోజులుగా ఎలికేశ్వరంలోని రైతులు పనులు అడ్డుకుంటున్నారు. ▸▸తరువాయి 2లో



## నీరుగారుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం

- ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా తగ్గని పేదరికం
- కేంద్ర, రాష్ట్రాల తీరుతో మోసపోతున్న జనం

4

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన



2

**న్యూఢిల్లీ, (నినాదం):** కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడిరచారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పెద్ద అడుగు

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు
- గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం
- రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం
- ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి
- ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ
- ఇద్దరం కలసి ఎపి అభివృద్ధికి కృషి చేస్తాం
- విశాఖ బహిరంగ సభలో సిఎంచంద్రబాబు

2



## రేవంత్‌రెడ్డివి డైవర్షన్ టాక్టిక్స్

- పాలనపై ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై కేసులు
- రేవంత్‌కు తగిన గుణపాఠం చెప్తాం
- ప్రాణాలు కాపాడే పోలీసులకే రక్షణ లేదు
- రిటైర్మెంట్ ఉద్యోగులకు శాపంగా కాంగ్రెస్ : హరీశ్‌రావు

వివరాలు 2లో..



## ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు

నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మొత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

### ఫార్ములా ఈ కార్ రేసు కేసు

# ఏసీబీ దూకుడు

బుధవాం ఉదయం ఏసీబీ విచారణకు వచ్చారు. దాదాపు మూడు గంటలుగా అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నించింది. ముగ్గురు ఏసీబీ అధికారుల బృందం.. ఫార్ములా ఈ కార్ రేసులో నిధుల మళ్లింపుకు సంబంధించే ఏసీబీ ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రూ.55 కోట్ల నిధులను విదేశీ కంపెనీకి హెచ్ఎండీఏ చెల్లించిన నేపథ్యంలో ఇదే విషయంపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారని సమాచారం. రూ.55 కోట్లు ఎఫ్ఈవో సంస్థకు చెల్లించిన నేపథ్యంలో విదేశీ కంపెనీకి నగదు బదిలీ వెనుక ఉన్న అసలు కోణం ఏంటి.. ఇది ఎవరి నిర్ణయం... నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా అంటూ అరవింద్ కుమార్‌కు ఏసీబీ వరుస ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ ప్రశ్నలకు అరవింద్ కుమార్ కూడా కీలక సమాచారం చెప్పినట్లు సమాచారం. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అరవింద్ కుమార్ చెబుతున్న స్టేట్‌మెంట్‌ను ఏసీబీ రికార్డు చేస్తోంది. 55కోట్లు నిధుల విదేశీ అకౌంట్లు కు జమ చేయడం ఎవరి నిర్ణయం..ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎందుకు నిధులు రిలీజ్ చేశారు..కేబినెట్ అప్రూవల్ లేకుండా నిధులు రిలీజ్ చేయవద్దని మీకు తెలియదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రిగా కేటీఆర్ ఆదేశాలు ఇచ్చినా .. ఆ రూల్స్‌ను ప్రజాప్రతినిధులకు చెప్పాల్సిన బాధ్యత ఉంది కదా ?రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా .. బ్యాంక్ ఎలా నగదు బదిలీ చేసింది ?హెచ్ఎండీఏ పరిధిని మించి నగదు బదిలీ చేసింది.. మౌఖిక ఆదేశాలు కేవలం కేటీఆర్ మాత్రమే ఇచ్చారా లేక ఇంకా ఎవరైనా ఉన్నారా ?ఎఫ్ఈవోతో చేసుకున్న అగ్రిమెంట్ ఏంటి? అగ్రిమెంట్‌లోరాసుకున్న నిబంధనలు ఏంటి?గ్రీన్ కో స్పాన్సర్ షిప్ నుంచి వైదొలగడానికి కారణం ఏంటి ?ఒప్పందం ప్రకారం 2024 లో నిర్వహించాల్సిన రేస్ ఎందుకు నిర్వహించలేక పోయారు...? హెచ్ఎండీఏ కార్ రేసింగ్ కోసం కాకుండా .. ఇంకా వేటికైనా నిధులు రిలీజ్ చేశారా ?హెచ్ఎండీఏ నిర్ణయాల్లో చైర్మన్ పాత్ర ఏమైనా ఉంటుందా అంటూ ఇలా వరుసగా ఏసీబీ ప్రశ్నలు సంధించింది . ఓవైపు ఏసీబీ కార్యాలయంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండగా.. మరోవైపు ఈడీ కార్యాలయంలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు విచారించారు. ప్రధానంగా ఈ కార్ రేసులో హెచ్ఎమ్‌డీఏ పాత్ర స్వల్పంగా ఉన్నప్పటికీ స్పాన్సర్స్ చెల్లించాల్సిన డబ్బును హెచ్ఎండీఏ ఎందుకు చెల్లించాల్సి వచ్చిందని బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు.

## రేవంత్‌రెడ్డివి డైవర్షన్ టాక్టిక్స్

హైదరాబాద్, (నినాదం): కాంగ్రెస్ పాలనపై నిత్యం నిలదీసినందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డికి ఎలా గుణపాఠం చెప్పాలో మాకు తెలుసునని ఆయన అన్నారు. కేటీఆర్‌కు ఆపద వస్తే పార్టీ మొత్తం అండగా నిలబడుతది అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రాఫ్ దిగజారిపోతున్నది.. కాబట్టి ఇలాంటి కేసులు పెట్టి ప్రజలను డైవర్షన్ చేస్తున్నడు. కుట్రలో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టిండు. ప్రతి నాయకుడికి, కార్యకర్తకు ఆపదొస్తే బీఆర్ఎస్ ఎట్లా నిలబడ్డదో, పార్టీ మొత్తం కేటీఆర్ వెంట ఉంటది. లగచర్ల గిరిజన రైతుల కోసం కేటీఆర్ ఎంతో కష్టపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటుగా అండగా నిలబడి, న్యాయం చేశాడు అని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాది కాలంలో ఏం చేసినవు నాయనా నువ్వు, పబ్లిక్ అటెన్షన్ డైవర్షన్ తప్ప అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. కేటీఆర్ మీద అక్రమ కేసు పెట్టి, అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేసి, పబ్లిక్ అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నవ్. లగచర్ల రైతులను అరెస్టు చేసి, 15 రోజులు డైవర్షన్ చేసినవు. అల్లు అర్జున్ పేరు మీద డైవర్షన్ టాక్టిక్స్ చేసినవు. దానికంటే ముందు తెలంగాణ తల్లి విగ్రహం మార్చి అదో 15 రోజులు డైవర్షన్. టీఎస్‌ను టీజీగా మారుస్తున్నా అని ఒక డైవర్షన్ టాక్టిక్స్. తెలంగాణ ఎంబ్లమ్ మారుస్తున్నా అని చెప్పి డైవర్షన్ టాక్టిక్స్. ఇవి తప్ప నువ్వు ప్రజలకు చేసిందేమైనా ఉన్నదా? నువ్విచ్చిన హామీలు అమలు చేసిందేమన్నా ఉన్నదా? కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాల పరిస్థితి ఏమైంది? అని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కిట్లు బంద్ అయిపోయినయి, న్యూట్రిషన్ కిట్లు బంద్ అయిపోయినయి. బతుకమ్మ చీరెలు బంద్ అయిపోయినయి, రైతుబంధు బందయిపోయింది, బీసీ బంధు బందయిపోయింది, దళిత బంధు బందయిపోయింది. కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలతో పాటు రిటైర్మెంట్ ఉద్యోగులకు కూడా శాపంగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపే రోజుల్లో వారిని మానసిక క్షోభకు గురి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. దాదాపు 7,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు వారికి హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకుంటే గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని దుస్థితికి విశ్రాంత ఉద్యోగులను నెట్టడం శోచనీయమని విమర్శించారు.

## స్పేస్ స్టేషన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

ఇస్రో చైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'థాంక్యూ దీదీ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌నకు తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. మమత దీదీకి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. థాంక్యూ దీదీ. మా మంచి చెడుల్లో మీరు ఎల్లప్పుడూ అండగా నిలిచారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాజా పరిణామంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌నకు మద్దతుగా నిలిచిన 'ఇండియా' కూటమి మిత్రపక్షాల జాబితాలో తాజాగా ఆప్ చేరడం గమనార్హం. గతంలో సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించాయి. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఆప్.. ఆ తర్వాత జరిగిన హరియాణా ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో మత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2015లో 67 స్థానాలు గెలుచుకొని తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్.. ఆ తర్వాత 2020లో 62 సీట్లతో అధికారం నిలబెట్టుకుని ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేస్తోంది.

# ఆంధ్ర, తెలంగాణలో ఐటి దాడులు

సమాచారం. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఇళ్లతో పాటు మైన్స్ యజమానులకు చెందిన ఇళ్లల్లోనూ, కార్యాలయాల్లోనూ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రియల్ లైఫ్ బంటి, బబ్లీ కేసులో ఐటీ సోదాలు నిర్వహిస్తోంది. భువనేశ్వర్‌లో అరెస్ట్ అయిన హన్సిత , అనిల్ కుమార్ మహంతి కేసులో సోదాలు కొనసాగుతున్నాయి. ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ పీకే మిశ్రకు అల్లుడు, కూతురు అని చెప్పుకుంటూ హన్సిత, అనిల్ వసూళ్లకు పాల్పడ్డారు. మొత్తం 12 ప్రాంతాల నుంచి రూ.100 కోట్లకుపైగా వీరుఇద్దరు వసూళ్లకు పాల్పడ్డారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ పేరుని వాడుకున్న హన్సిత, అనిల్.. ప్రభుత్వంలో పనులు చేయిస్తామంటూ పలు కంపెనీల నుంచి డబ్బులు వసూలు చేశారు. రెండు రోజుల క్రితం భువనేశ్వర్‌లో హన్సిత, అనిల్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా వీరి నుంచి కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టారు. హన్సిత, అనిల్ ఇచ్చిన సమాచారంతో 12 ప్రాంతాల్లో ఐటీ సోదాలు చేపడుతోంది. హైదరాబాద్, ఆంధ్ర, భువనేశ్వర్, ఢల్లీ, రa◌ార్ఖండ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. వసూళ్లు చేసిన డబ్బులతో హన్సిత, అనిల్ లగ్జరీ లైఫ్‌ను ఎంజాయ్ చేసినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. లగ్జరీ కార్లు , అధునాతన విల్లాలతో పాటు లైఫ్‌ను ఎంజాయ్ చేశారు హన్సిత, అనిల్. ఇన్కమ్ టాక్స్ లేకుండా చేస్తానంటూ కంపెనీల నుంచి వసూల్లో పాల్పడ్డారు వీరిద్దరు. టాక్స్ ఎగ్గొట్టేందుకు హన్సిత, అనిల్‌లకు కంపెనీలు పెద్ద మొత్తంలో లంచాలు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దేశవ్యాప్తంగానే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ఈ ఇద్దరికి ముడుపులు ముట్టజెప్పినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆంధ్ర, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పలు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. ఎవరెవరైతే ఈ జంటకు లంచాలో అప్పజెప్పారో వారి ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. కాగా.. ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కూతురు, అల్లుడినంటూ హన్సిత, అనిల్‌ను భారీగా డబ్బుల వసూళ్లకు పాల్పడ్డారు. ముఖ్యంగా మైనింగ్, నిర్మాణ రంగాల్లో ఉన్న ధనవంతులను చేస్తూ ప్రభుత్వ టెండర్లు ఇప్పిస్తామని నమ్మించేవారు. అందుకు సంబంధించిన ఫోటోలు, ఫేక్ సంబంధాలను చూపించి బాధితుల నుంచి భారీగా డబ్బులు వసూళ్లు చేశారు. ఈ క్రమంలో మోసానికి గురైన ఓ గనుల వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదుతో రీయల్ బంటి, బబ్లీ కేసు వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసిన భువనేశ్వర పోలీసులు దర్యాప్తు చేపట్టగా... ఈ దంపతులకు సంబంధించి అనేక విషయాలు బయటపడ్డాయి. చాలా మంది వద్ద నుంచి కోట్ల రూపాయలు మోసం చేసినట్లు ఆధారాలు లభించాయి. వీరి భారిన పడి మోసపోయిన వారు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్న పోలీసులు కోరారు.

# ఎలికేశ్వరంలో టెన్షన్...టెన్షన్...

పరిహారం అందించే వరకు పనులు ముందుకు సాగనివ్వమంటూ ఆందోళన చేపట్టారు. అయితే మూడు రోజులుగా పోలీస్ పహారాలో కెనాల్ పనులు నిర్వహిస్తుండగా నిర్వాసితుల ఆందోళన తీవ్రరూపం దాల్చి ఓ మహిళా రైతు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను పోలీసులు మహాదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా బుధవారం మళ్లీ నిర్వాసితుల ఆందోళనలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. మరో మహిళా రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. తాము ఏండ్ల తరబడి భూములను నమ్ముకుని బతుకుతున్నామని, ఈనాడు ప్రాజెక్టు పేరుతో అన్యాయంగా లాక్కుని ఏ ఆధారం లేకుండా చేస్తున్నారంటూ ఆరోపిస్తూ రాళ్లబండి కమల అనే మహిళా రైతు పురుగుల మందు సేవించింది. గమనించిన పోలీసులు ఆమెను మహాదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. అయితే పోలీసు బలగాలు మోహరించడంతో నిర్వాసితులు ఆందోళన మరింత ఉధృతం చేస్తున్నారు. పరిహారం అందించే వరకు పనులు జరగనివ్వమని అడ్డుకుంటుండగా పోలీసులు అధికారులు పనులు నిర్వహించే విధంగా నిర్వాసితులను అడ్డుకుంటున్నారు.

**ఎలికేశ్వరంలో ఉద్రిక్త పరిస్థితులు...**

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బాగంగా చేపట్టిన కెనాల్ పనుల్లో భూములు కోల్పోతున్న రైతుల గత నాలుగు రోజులుగా పనులను అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నారు. పనులు ముందుకు నడిపించేలా అధికారులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఆందోళన తీవ్రరూపం దాల్చుతోంది. పరిహారం చెల్లిం చిన తర్వాత పనులు ప్రారంభించుకోవాలంటూ నిర్వాసితులు మొరపెట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోకపోవడం పోలీస్ పహారాలో పనులు సాగించడంతో నిర్వాసితులు ఆత్మహత్యయత్నాలకు పాల్పడుతున్నారు. నాలుగు రోజుల వ్యవధిలో ఇద్దరు మహిళా రైతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

**పోలీసుల తీరుపై విమర్శలు...**

ఎలికేశ్వరంలో కెనాల్ పనులను నిర్వాసితులు అడ్డుకుంటున్న విషయంలో పోలీసుల వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నాయి. ఆందోళనకారులను బలవంతంగా దూరంగా తీసుకెళ్లడం, బురదలో లాక్కుని పోవడంలాంటి ఘటనలు పోలీసుల పనితీరుపై చర్చకు తెరలేపుతున్నాయి. న్యాయబద్ధంగా నిర్వాసితులు పనులు అడ్డుకుంటే ఆ సమస్యను పరిష్కరించకుండా పోలీసులు అత్యుత్సాహం చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బాధిత మహిళకు తహశీల్దార్ పరామర్శ...**

ఎలికేశ్వరంలో కెనాల్ పనులు అడ్డుకుంటూ చేపట్టిన ఆందోళనలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళను స్థానిక తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ పరామర్శించారు.

భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చిన ఆయన బాధిత మహిళకు మెరుగైన చికిత్స కోసం భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించాలని డాక్టర్‌కు సూచించారు. అయితే బాధిత మహిళ కుటుంబ సభ్యులు అందుకు ఒప్పుకోకపోవడంతో తహశీల్దార్ వెనుదిరిగి వెళ్లారు.

**తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా...**

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో బాగంగా ఎలికేశ్వరంలో చేపట్టిన కెనాల్ నిర్మాణ పనుల్లో భూములు కోల్పోతున్న రైతులు మహాదేవపూర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తమకు నష్టపరిహారం అందించే వరకు భూముల్లో పనులు నిర్వహించవద్దని, పోలీసులతో తమపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. పనులను నిలిపివేసి తమకు న్యాయం చేయాలని, పోలీసులతో దాడులు ఆపివేయించాలని ధర్నా నిర్వహించారు.

# తవ్వేన కొద్దీ వక్రబుద్ధి

**సేవాసంస్థతో కలిసి భారీ స్కెచ్...**

ఇక్కడి పరిస్థితులు ఇలా ఉండగా ఈ భూమిని ఆక్రమించుకునేందుకు సదరు రియల్ ఎస్టేట్ సంస్థ భారీ స్కెచ్ వేసింది.మరో సేవా సంస్థతో కలిసి వారి అవసరాల కోసం సబ్ స్టేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధంచేసారు.దీనికి గ్రామస్తుల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో వారు వెనక్కి తగ్గారు. అయినా దీనికి చుట్టూ వారీ భూములే ఉండడంతో ఎట్టి పరిస్థితుల్లో సదరు భూమిని తామే ఆక్రమించుకోవాలని శతవిధాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగానే ఇక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, క్రీడా ప్రాంగణం నిర్మాణం చేయకుండా మాయా హోమ్ సంస్థ పరోక్షంగా అడ్డుపడుతుందనే ఆరోపణలున్నాయి.బిఆర్ఎస్ గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. కానీ ఇక్కడ స్థలం ఉన్నప్పటికీ సదరు రియల్ సంస్థతో స్థానిక ప్రజాప్రతినిధులు కుమ్మక్కై దీనిని అడ్డుకున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. వెరసి మొత్తం తెలంగాణ రాష్ట్రంలో క్రీడా ప్రాంగణం లేని ఏకైక గ్రామంగా ముచ్చింతల్



నిలిచింది. పల్లె ప్రకృతి వనం సైతం ఇక్కడ ఏర్పాటు చేయకుండా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం గమనార్హం. స్వయంగా ఎంపీడీవో గ్రామానికి వచ్చి విచారించినా ఇక్కడ స్థలం ఉన్నట్లుగా వారికి చెప్పకుండా దాచినట్లు తెలిసింది.ఇక ఇదే స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం కొనసాగుతున్న సంగతి విధితమే. కనుక ఇక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు పడిరదని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఎపిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అయితే గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎపి ఎంతగానో నష్టపోయిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విశాఖలో ప్రధాని సమక్షంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగిన సందర్భంగా జరిగిన సభలో సిఎంచంద్రబాబు మాట్లాడారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోదీ ప్రధానిగా ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోదీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం' అని చంద్రబాబు వివరించారు. 'మోదీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు' అని చంద్రబాబు కొనియాడారు. అంతకు ముందు ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన రోడ్ షో అదిరిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఎక్కడ లేని ఉత్సాహం వస్తోందని చంద్రబాబు తెలిపారు. విశాఖ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున నమస్కారాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. సభకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## జైళ్ల వార్షిక నివేదిక విడుదల

హైదరాబాద్,(నినాదం): ఇటీవల పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ఎంత దుమారం రేపిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఘటనలో హీరో అల్లు అర్జున్ అరెస్టయిన సంగతి కూడా తెలిసిందే. అయితే.. నాటకీయ పరిణామాల మధ్య అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇదిలా ఉండగా, అల్లు అర్జున్ విడుదల సమయంలో వెనుక గేట్ నుండి పంపడంపై కూడా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు జైల్ డీజీ సౌమ్య మిశ్రా. అల్లు అర్జున్ ను జైలు వెనుక గేటు నుండి పంపడంలో తమ నుండి ఎలాంటి తప్పు లేదని స్పష్టం చేశారు సౌమ్య మిశ్రా. జైళ్ల వార్షిక నివేదిక విడుదల సందర్భంగా మాట్లాడుతూ.. ఈ మేరకు సౌమ్య వ్యాఖ్యలు చేశారు. చివరిసారిగా 2019 లో వార్షిక సమావేశం ఏర్పాటు చేశామని.. 2024 లో జైల్ అదాలత్ లో 1045 లో అవకాశం కల్పించామని అన్నారు సౌమ్య. 2650 మంది ఖైదీలు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ట్రైనింగ్ తీసుకుంటున్నారని.. సత్ప్రవర్తన కలిగిన 213 మంది ఖైదీలను విడుదల చేసినట్లు తెలిపారు.2024 లో 8 మంది ఖైదీలకు బ్యాంక్ లోన్స్ ఇచ్చామని.. జైల్లో ఉండి 750 మంది డిగ్రీ పూర్తి చేశారని, 225 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్ట పొందారని అన్నారు. జైల్లో ఉన్న ఖైదీల ద్వారా ఇంటికి అవసరమైన పరికరాలను ఖైదీలతో తయారు చేయించామని.. ఖైదీల నుండి టైలరింగ్,ప్రింటింగ్ ప్రెస్ బేకరి యూనిటి,పౌల్టీ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేశామని అన్నారు. జైల్లో ఉన్న ఖైదీలకు ఉపాధి కల్పనకు అవసరమైన జాతీయ చమురు కంపెనీలతో 29 అవుట్ లే అవుట్ లెట్ల ను ఏర్పాటు చేశామని అన్నారు సౌమ్య.నుమయిష్ ఎగ్జిబిషన్ లో మా స్టాల్ ఏర్పాటు చేశామని.. గతంలో నుమయిష్ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన స్టాల్ కి తెలంగాణ ప్రభుత్వం అవార్డు ఇచ్చిందని తెలిపారు సౌమ్య. జైళ్లను ఎ`లాస్టిక్ రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న జైళ్లను మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందని సౌమ్య తెలిపారు.

## లాయర్‌తో విచారణ కుదరదు

ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## అమెరికాలో మరోమారు కార్చిచ్చు

ది పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు 3000 ఎకరాలు దగ్ధమయ్యాయి. దీంతో 30,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలామంది తమ సామగ్రి, వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి తరలివెళ్లారు. వీధుల్లో పొగ కమ్మేసింది. మరోవైపు ఒక్కసారిగా ప్రజలు రోడ్ల పైకి రావడంతో చాలాచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. ఇక్కడ కొండలపై ఉన్న రహదారులు ఇరుగ్గా ఉంటాయి. దీనికితోడు గాలులు ఎక్కువగా వీయడంతో మంటలు తొందరగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ స్పందిస్తూ.. 'చాలా నిర్మాణాలు కాలిపోయాయి. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టొచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు' అని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 13,000 నిర్మాణాలకు కార్చిచ్చు ముప్పున్నట్లు లాస్ ఏంజెలెస్ అగ్నిమాక అధికారి క్రిస్టీన్ క్రాప్లీ చెప్పారు. బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్, మలిబు, శాన్‌ఫెర్నాండో ప్రాంతాలకు కార్చిచ్చు వ్యాపించే ప్రమాదం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడి అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. హాలీవుడ్ స్టార్లు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ వంటి నటుల ఇళ్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. మరికొందరి ఇళ్లు కూడా అగ్నికీలలకు సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జోబైడెన్ ఇక్కడి కార్చిచ్చుపై స్పందించారు. తరచూ అప్‌డేట్లు తెలుసుకొంటున్నట్లు వెల్లడిరచారు. అక్కడి ప్రజలకు అవసరమైన అన్నిరకాల సాయాలను శ్వేతసౌధం చేస్తుందన్నారు. స్థానిక అధికారులతో తన బృందం టచ్‌లో ఉన్నట్లు వెల్లడిరచారు. ఇప్పటికే మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ గ్రాంట్‌ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

### రోడ్డు ప్రమాద బాధితులకు

## నగదు రహిత చికిత్సలు

అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని.. అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR.**

**O.S. No. 805 OF 2024**

**BETWEEN:-**
1. Smt.V.Kanakadurga @ Kuppa Kanakadurga W/o. Late Sri.Kuppa Samba Siva Sarma,Aged about 47 years, Occ : housewife,
2. Ms.Kuppa Lakshmi Satvika D/o.Late Sri. Kuppa Samba Siva Sarma, Aged about 22 years, Occ: Student,
3 .Ms.Kuppa Krishna Sahithi D/o.Late Sri. Kuppa Samba Siva Sarma, Aged about 20 years, Occ: Student, Plaintiff No 1 to 3 are R/o H.No.13-20-124, J.P. Enclave,Flat No 303, III rd Floor, Sharada Nagar, Road No.4, Saroor Nagar, Ranga Reddy District , also at Meerpet Ranga Reddy District

......Plaintiff

A N D

1.All Concerned
2.Sub Registrar, L.B.Nagar, Ranga Reddy District. S…Defendants

NOTICE

To,
All Concerned. Defendant No 1

This is to inform to the general public, that the above named Plaintiff's have filed the above Suit under section 26 Order VII Rules 1 & 2 R/W section 34 of Specific Relief Act for declaration to declare the Plaintiff's are the legal heirs of the deceased Kuppa Samba Siva Sarma who died on 12-07-2024. If anybody having any objection or interest can appear in person or through advocate before the above said court on 14-02-2025 at 10.30 A.M. failing which the matter will be decided in accordance with the law. Hence, this notice.

Date : 10-01-2025.
Place :L.B.Nagar.

**// BY ORDER THE COURT//**
V.CHANDRA SEKHAR.
Advocate.
D.No.9-123/2, II Floor, RoadNo1,KodandaramNagar, P&T Colony, Dilsukh Nagar, Hyderabad- 500 060.
Phone 9885180471.


# రోడ్లు అభివృద్ధికి సూచికలు

- త్వరలో అప్ప,బీజాపూర్ రోడ్డు పనులు ప్రారంభం
- 24 కోట్లతో మ్యూడిమాల, రావులపల్లి, బిటి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అభివృద్ధి పనులు ప్రారంభించిన ఆర్అండ్‌బి శాఖ

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమారు

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి








**చేవెళ్ల, జనవరి 08(నినాదం న్యూస్):** రోడ్లు అభివృద్ధికి సూచికలని కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం, చేవెళ్ల మండలంలో ప్రాథమిక వ్యవసాయ, సహకార పరపతి సంఘము (భవనము), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గోడౌన్, ముడిమాల గేట్ నుండి మేడిపల్లి వరకు 24 కోట్ల బడ్జెట్ తో బీటీ రోడ్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య,మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి చేవెళ్ల ఇంఛార్జ్ పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేవర సమత వెంకట రెడ్డిలు రైతులపై వారికి ఉన్న ప్రేమను చాటుకోవడంతోపాటు, తన స్వంత డబ్బులతో వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనమును 40 లక్షల రూపాయల వ్యయంతో కట్టించినందుకు ఎంతో సంతోషిస్తున్నామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో చేయాలని భావించే దాతలకు (దంపతులకు) ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాన్ని, మండలాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి మీరు మరింత ముందుకు పోవాలని కోరుకుంటున్నాను అన్నారు. చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన రోడ్లు, కాలువలకు బడ్జెట్ ను ప్రభుత్వం నుండి సహకారం అందించే విధంగా చూస్తానని తెలిపారు. మూడేళ్లుగా రోడ్లు అదే విధంగా హైదరాబాద్ నుండి చేవెళ్ల రోడ్డును అభివృద్ధి చేయడానికి మరింత సహకారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. రాజోలి బడ్జెట్ సమావేశాల్లో చేవెళ్ల నియోజకవర్గ సంబంధించిన ప్రత్యేక బడ్జెట్ ఉండేలా చూస్తున్నారు. హైదరాబాద్ నుండి చేవెళ్ల రోడ్డు ఇరువైపుల ఉన్న చెట్లను నష్ట పోకుండా వాటిని రోడ్డుకు ఇరువైపుల మరలా తీసి పెట్టడానికి ప్రత్యేక మిషనరీతో ఏర్పాటు చేస్తామన్నారు. మనిషి జీవితంలో అన్నీ పోగొట్టుకున్న, డబ్బు పోగొట్టుకున్న తిరిగి సంపాదించుకోవచ్చు, కానీ హైదరాబాద్ నుండి చేవెళ్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. వారి ప్రాణాలను తిరిగి తేలేకపోతాము కాని మరల ఇంకొకరి ప్రాణాలు పోకుండా చూడటము కోసమే ప్రత్యేక రోడ్ల నిర్మాణాలు చేపట్టడానికి పూనుకుంటామని తెలిపారు. చేవెళ్ల, వికారాబాద్ వైపుల ప్రతి రోడ్డును ప్రత్యేకంగా పరిశీలించి తగినంత ప్రభుత్వం నుండి సహాయం చేసే విధంగా చూసుకుంటామన్నారు.

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..**

నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్ తోనే రంగారెడ్డి జిల్లా పలు అభివృద్ధిలో ముందుకు పోతుందని అన్నారు. శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ప్రాంతంలో భూములకు మంచి ధరలు, రియల్ ఎస్టేట్ పెరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా పని చేస్తున్నారు. మహిళలకు మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతులకు రుణాలు వంటి కార్యక్రమాలతో ప్రభుత్వం ప్రజ మాట నిలబెట్టుకుంటుందని తెలిపారు. అంతే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో, డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహారెడ్డి, జిల్లా లైబ్రరీ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, జిల్లా, పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పీసీసీ ప్రధాన కార్యదర్శి జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సర్దార్ నగర్ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఓబీసీ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ దర్శన్, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, మహిళా ప్రధాన కార్యదర్శి గోనే సరిత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూధన్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ వీరేశ్ రాములు, మాజీ సర్పంచ్ దవల్గార్ గోపాల్ రెడ్డి, ముడిమ్యాల మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మల్లారి మల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, నరేందర్, జనార్ధన్, మల్లేష్, సత్తయ్య, మాజీ సర్పంచుల పదాల ప్రభాకర్, రామచంద్రయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు మల్లారి కార్తీక్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు సురేందర్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం తరుణ్, పాషా, కేసారం శ్రీనివాస్, బూర్ల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మాణిక్యం, బురాన్ సురేష్, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, సాయి రెడ్డి, కన్నా,మహేందర్ ముదిరాజ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

Muthoot Finance

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **15.01.2025,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరుపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 20.01.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 9-3-139, 1వ అంతస్తు, మెదక్ రోడ్, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్:502103 (సిద్దిపేట జిల్లా) (3070)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సిద్దిపేట-రైతు బజార్(3070)- MHL- 5255,

**2వ వేలం తేదీ : 21.01.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 30-127, మొదటి అంతస్తు. అమరకృష్ణ లాడ్జ్, ఎస్.జి రోడ్, జడ్చెర్ల-509301, మెహబూబ్‌నగర్, తెలంగాణ (మెహబూబ్‌నగర్ జిల్లా) (2214)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- జన్నారం(TE)(5113)- MSL- 3981, 4157,

**2వ వేలం తేదీ : 21.01.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హౌస్ నెం: 5-5-72, 1వ అంతస్తు, హెచ్ డిఎఫ్‌సి పైన, వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా) (3414)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కామారెడ్డి-వివేకానంద కాలనీ(3414)- MAL- 13290, MHL- 5066, పిట్లం(TE)(5005)- MHL- 1868,

**2వ వేలం తేదీ : 18.01.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ప్రశాంతి హోమ్స్ ఎదురుగా, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా) (4774)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఖానాపూర్(TE)(5152)- MHL- 3892, నందిపేట్(TE)(4738)- MSL- 10883, నిర్మల్ - మంచేరియల్ X రోడ్(5153)- MHL- 2885, నిజామాబాదు-వినాయక్ నగర్(4774)- MSL- 6269, నిజామాబాదు-కంటేశ్వర్(2116)- MPL- 54, నిజామాబాదు-ఆర్మూరు(2840)- MSL- 21762, నిజామాబాద్-హైదరాబాద్ రోడ్(2730)- MSL- 19585, నిజామాబాద్-బోధన్ రోడ్(2392)- MSL- 38341, 39437, 40219, 40521,

**2వ వేలం తేదీ : 21.01.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 2, ఎస్‌హెచ్ 9, 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ ప్రక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా) (2632)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సంగారెడ్డి- మంజీర నగర్ (5179)- MPL- 34, సంగారెడ్డి-భవాని నగర్(3013)- MHL- 2791, జహీరాబాద్-అల్లీపూర్(4119)- MHL- 6626, జహీరాబాద్(AP)(2205)- MAL- 9059, MLM- 549,

గమనిక:- వేలం వేసే తేదీ (15.01.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టి సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : నిజామాబాదు
Date : 09.01.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

बैंक ऑफ इंडिया Bank of India BOI

**రికవరీ శాఖ,** 10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004, ఫోన్: 8004265659.
**E-mail: assetrecovery.telangana@bankofindia.co.in**

**SARFAESI యాక్ట్, 2002 & అందులో ఏర్పడిన రూల్స్ క్రింద ముందస్తు ఇ-వేలం**

SARFAESI యాక్ట్, 2002 మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద అమ్మకం యొక్క అన్ని అధికారాములను వినియోగించుకొనుచూ మరియు అమ్మకపు యొక్క ఈ నోటీసును జారీ చేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు పూర్తి అధికారములను కలిగి ఉన్నారు. ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులుకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన దిగువ తెలిపినట్లు బకాయిల వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను **'ఏది ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు అక్కడ ఏదైతే ఎలా ఉందో అది అలానే'** పద్ధతిపై **27-01-2025న** ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

1.ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. **2)** సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీల వారి వ్యయ ప్రయాసల మేరకు లేదా ఇందుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి గల కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదేని వ్యవహరించుట కొరకు బ్యాంక్ వారు బాధ్యులుకారు/బాధ్యత వహించరు/జవాబుదారి కూడా కారు. **3)** ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము+ వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). **4)** బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే బాధ్యత వహించవలెను. 5) బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపన్ను, విద్యుత్, నీరు, సంక్షేమ సంఘం నిర్వహణ బకాయిలు లేదా మరేదైనా ఇతర బకాయిలు మొదలైన ఆస్తిపై ఏదైనా చట్టబద్ధమైన/ప్రభుత్వం/మునిసిపాలిటీ క్లెయిమ్‌ల గురించి కాగోరు బిడ్డర్లు తమంతట తాము తనిఖీ చేసుకుని మరియు సంతృప్తి చెందవలెను. 6) ఇ-వేలం ఆస్తి/లకు సంబంధించి భవిష్యత్తులో ఏవైనా వ్యాజ్యాలు తలెత్తితే, వేలం అటువంటి వ్యాజ్యం యొక్క ఫలితానికి లోబడి ఉంటుందని కాగోరు బిడ్డర్లు గమనించాలి. 7. బిడ్‌ను సమర్పించే ముందు కాగోరు బిడ్డర్లు సరైన/స్వతంత్ర శ్రద్ధ వహించాలి.

**అమ్మకం తేది మరియు సమయం: 27-01-2025 న సమయం: ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు. (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు బహుళ పొడిగింపులతో)**

**1. శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు (రుణగ్రహీత), 2. శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల (సహ రుణగ్రహీత), 3. శ్రీ ముత్తంశెట్టి సుమేధ్ యాగ్ని (సహ రుణగ్రహీత), 4. శ్రీమతి ముత్తంశెట్టి అఖిల (సహ-రుణగ్రహీత) చిరునామా:** ఇం.నెం. 1-9-375/GWW/7, (PTIN No.1060103435), గ్రీన్ వాక్ వేస్, బద్వెల్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం మరియు మునిసిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500030 కు సంబంధించి 09-10-2024న ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకపు ప్రకటనకు రెఫరెన్స్‌తో

1. శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు (రుణగ్రహీత), 2. శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల (సహ రుణగ్రహీత), 3. శ్రీ ముత్తంశెట్టి సుమేధ్ యాగ్ని (సహ రుణగ్రహీత), 4. శ్రీమతి ముత్తంశెట్టి అఖిల (సహ-రుణగ్రహీత) కు సంబంధించి షెడ్యూల్ చేసిన ఆస్తి అమ్మకం కొరకు జాతీయ దినపత్రిక ది సౌత్ ఇండియా టైమ్స్ మరియు స్థానిక భాష నినాదంలో **09-10-2024న** ప్రచురించబడిన అమ్మకపు నోటీస్ ప్రచురణ ప్రకారం బిడ్లు కోరుతూ **11-11-2024న** దిగువ తెలిపిన షెడ్యూల్ చేసిన ఆస్తి ఇ-వేలం కొరకు పెట్టబడినది.

**కొన్ని కారణాల వలన ఆస్తి ఇ-వేలం 25-03-2025న వాయిదా వేయబడినది. మరియు ఇప్పుడు అదే ఆస్తి 27-01-2025న ముందస్తు ఇ-వేలం కొరకు దిగువ నియమ నిబంధనలతో బిడ్లు కోరబడుతున్నవి. ఆసక్తి గల వ్యక్తులు 27-01-2025న బిడ్లు దాఖలు చేయడం ద్వారా బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చును.**

**స్థిరాస్తి యొక్క షెడ్యూల్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క మున్సిపల్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్ర నగర్ మండలం, బద్వేల్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 268, 277(పార్ట్), 278(పార్ట్) & 279 (పార్ట్) లలోని ఫైల్ నెం. 9883/02/03/2015/HO తేది: 27.10.2015లో పర్మిట్ నెం. 45943/HO/SZ/Cir-6/2015 ద్వారా కవర్ చేయబడి ఉండి "గ్రీన్ వాక్ వేస్"గా పిలువబడే లేఅవుట్‌లో భాగముగా ఏర్పడి ఉండి మొత్తం 3000 చ.గ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం. 6 & 7 లో ఉన్న 30470 చ.అ.ల ప్లింత్ ఏరియాతో మున్సిపల్ నెం. 1-9-375/GWW/7 (PTIN No.1060103435) గల గ్రౌండ్ + 3 అప్పర్ అంతస్తులు కలిగిన నివాస భవనము గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ ఏరియా, దక్షిణం: ప్లాట్ నెం.8, తూర్పు: ఓపెన్ ఏరియా మరియు ప్లాట్ నెం.15, పడమర: 40' వెడల్పు రోడ్డు.

**స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: 2661.60 లక్షలు.**
**బయానా: 266.16 లక్షలు బిడ్డు పెంపుదల మొత్తం: 5.00 లక్షలు**

**నియమ నిబంధనలు: 1)** ఆస్తి వివరముల కొరకు https://baanknet.comను దర్శించండి. **2)** వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా **27.01.2025న ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు ప్రతి పది నిమిషాల అపరిమిత పొడిగింపుతో)** ఇ-వేలం ఆన్‌లైన్ బిడ్డింగ్ నిర్వహించబడును. **3)** కాగోరు బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి **బ్యాంక్ వ్యాలెట్‌కు** డిపాజిట్ చేయబడును. **4)** బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడేంత నగదు కలిగియుండవలెను. **5)** కాగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను. **6)** ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in** ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. **7)** అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in/** లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును. **8)** సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి. **9)** అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. **10)** వేలం కొనుగోలుదారు ఇతర చట్టబద్ధ బకాయిలు, రిజిస్ట్రేషన్ చార్జీలు & ఏవేని వర్తించు స్టాంప్ డ్యూటీ చార్జీలతో కలుపుకొని టిడిఎస్‌ను భరించవలెను.

**గమనిక:** గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

**ప్రదేశము : హైదరాబాద్, తేది: 08-01-2025** **సం/- బ్రాంచ్ మేనేజర్**

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేదీ: 19.12.2024 | ఎన్‌పిఎ తేదీ: 07.11.2023 |
|---|---|---|
| **1) గంటా అరుణ్ కుమార్, తండ్రి: జ్యోతి కుమార్ గంటా,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం. 301, వీధి నెం 16, వాసవి పబ్లిక్ స్కూల్ ప్రక్కన, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029, బి/ఓ: "మెస్సర్స్ ఎ వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్" యొక్క భాగస్వామి, చిరునామా-1: ప్లాట్ నెం. 2, ఫ్లాట్ నెం. 204, సాయి శ్రేష్ఠ ఎన్‌క్లేవ్, హనుమాన్ నగర్, రిలయన్స్ ఫ్రెష్ పక్కన, నాగోల్-500068, చిరునామా-2: ఫ్లాట్ నెం: 203, పంచవట్ కాలనీ, ఆటో నగర్, మన్సూరాబాద్, హయత్ నగర్, రంగారెడ్డి, 7730999972. **2) నల్లాని క్రాంతి కుమార్, తండ్రి: రమేష్ రావు నల్లాని,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం 103, లైవ్ ఆర్కాడియా అపార్ట్‌మెంట్, ఎ పి ఎస్ ఇ బి కాలనీ, మారుతీ సుజుకి సర్వీస్ ఎదురుగా, సరస్వతి నగర్, హస్తినాపురం, పిఓ: వైశాలినగర్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079, బి/ఓ: మెస్సర్స్ ఎ వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్" యొక్క భాగస్వామి, చిరునామా-1: ప్లాట్ నెం. 2, ఫ్లాట్ నెం: 204, సాయి శ్రేష్ఠ ఎన్‌క్లేవ్, హనుమాన్ నగర్, రిలయన్స్ ఫ్రెష్ పక్కన, నాగోల్-500068, చిరునామా-2: ఫ్లాట్ నెం: 203, పంచవట్‌కాలనీ, ఆటో నగర్, మన్సూరాబాద్, హయత్ నగర్, రంగారెడ్డి, 9182396346. **3) గంటా దివ్య @ అలియాస్ గంటా దియా, భర్త: అరుణ్ కుమార్,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం. 301, వీధి నెం 16, వాసవి పబ్లిక్ స్కూల్ పక్కన, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029, 7730999971. **4) గంటా సంపూర్ణ, భర్త: గంటా జ్యోతి,** వయస్సు: 63 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: 1-4-249/56/2 (లేదా) 1-4-249/56/1, బాలాజీ నగర్, సూర్యాపేట, నల్గొండ జిల్లా-508203, 8179390937. **5) మేడా స్వప్న, తండ్రి: మేడా సుధాకర్,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: 3-5-658, విఠల్ వాడి, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029, ఒ/ఓ: "టెక్ మహీంద్రా", "BSG OPS" గా పని చేస్తున్నారు. 9701257717. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 39,02,663/- | రుణము మొత్తం రూ. 35,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: HMYTHTF2202160001 - స్థిరాస్తి వివరణ షెడ్యూల్ "ఎ":** సూర్యాపేట మం॥ మరియు జిల్లా, సూర్యాపేట మున్సిపల్ పరిధి క్రింద, బి. మాధారం వద్ద 232.50 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 194.40 చ॥మీ॥ల ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియా కలిగి ఉన్న స్థలంలో 540.50 చ॥అ॥లతో ఆర్.సి.సి.తో నిర్మించబడిన నివాస గృహము నెం. 1-4-249/56/2, పిటిఐఎన్ నెం. 1043004644 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఎం.డి. జానీ యొక్క గృహము, **పడమర వైపు:** 8 అడుగుల రోడ్డు (వాస్తవానికి: 8 అడుగుల వెడల్పు లేన్), **ఉత్తరం వైపు:** వెంకట్ రెడ్డి యొక్క భూమి, **దక్షిణం వైపు:** నాగభూషణం యొక్క గృహము.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 07.01.2025,**
ప్రదేశం: హైదరాబాద్, రంగారెడ్డి & సూర్యాపేట

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

[illegible]

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేదీ: 17.12.2024 | ఎన్‌పిఎ తేదీ: 10.03.2023 |
|---|---|---|
| [illegible] | రావలసిన బకాయి మొత్తం రూ. 34,67,157/- | రుణము మొత్తం రూ. 75,00,000/- |

[illegible]


మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 07.01.2025,**
ప్రదేశం: హైదరాబాద్ & చౌటుప్పల్

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఇంటిగ్రేటేడ్ మార్కెట్లను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం న్యూస్):** నిజామాబాద్ నగరంలోని అహ్మది బజార్, ఖలీల్ వాడిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ , మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అహ్మది బజార్ లో రూ.9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు పూర్తి అయ్యి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న ప్రారంభం కాకపోవడం తో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు.97 షట్టర్స్ తో నిర్మాణం అయినా మార్కెట్ నాన్ వెజ్ కు 38,జనరల్ కు 59 చొప్పున విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయి అని ప్రజలకు త్వరలో అందుబాటులోకి వచ్చేల చర్యలు తీసుకుంటాం అన్నారు. ఖలీల్ వాడిలోని మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు రూ.4.50 కోట్ల వ్యయంతో దాదాపు పూర్తి కావడం జరిగిందని అన్నారు మిగిలిన పనులకు రూ.1.50 కోట్ల రూపాయలు మంజురు చేయడం జరిగిందన్నారు త్వరలో పనులు పూర్తి చేసేల చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం అన్నారు.మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో నాన్ వెజ్ 32,ఫ్లవర్ %ూ% ఫ్రూట్స్ 16,వెజ్ 64 స్టాల్స్ ను మున్సిపల్ విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయి అని అన్నారు. మార్కెట్ల ప్రారంభం ఆలస్యనికి గల కారణాలు కమీషనర్ రుఅడిగి తెలుసుకున్నారు, చట్టపరమైన విధివిధానాలు పూర్తి చేసి అతి త్వరలో మార్కెట్ ప్రారంభనికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళి , ఆర్ అండ్ బి ఎఇ సాయి కుమార్, మున్సిపల్ సిబ్బంది, బీజేపీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సహకారంతోనే అధికారంలోకి వచ్చాం

- టీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఉద్యోగులు సహకరించడం వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్లో టీఎన్జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా భూపతిరెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగులు కోరిన ప్రకారం నిజామాబాద్ లోని తన నియోజకవర్గంలో కళ్యాణ మండపం ఏర్పాటు కోసం ఎకరం భూమి, కోటి రూపాయలు నిధులు అందజేస్తానన్నారు. అసైన్డ్ భూములలో ఉద్యోగులు ఇండ్లు నిర్మించుకునే విధంగా 80 గజాల స్థలాన్ని అందించేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 207 వివిధ ఉద్యోగ సంఘాలు టీఎన్జీవోస్ పరిధిలో పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగులు చేస్తున్న కృషిని తెలంగాణ ప్రభుత్వం గమనిస్తుందని ఆయన అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన 51 సమస్యలను ప్రభుత్వానికి అందజేశామని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర విశిష్టను తెలిపే విధంగా గేయాన్ని ఆలపించారు. అనంతరం టీఎన్జీవోస్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, నుడా చైర్మన్ కేశ వేణు, టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ రెహమాన్, టీఎన్జీవో గౌరవధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, ఉపాధ్యక్షులు గైని గంగారం, జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్, ప్రధాన కార్యదర్శి శంకర్,వివిధ జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు, జిల్లా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో వైట్ కాలర్ డే సెలబ్రేషన్స్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని నారాయణ పాఠశాలలో ఈ కిడ్జ్ ఇంట్రో ఆఫ్ వైట్ కాలర్ డేని జరుపుకున్నారు. ఈ వేడుకలో చిన్నారులందరూ చక్కని వైట్ కాలర్ దుస్తులతో విచ్చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఏజీఎం శివాజి పటేల్, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న, కోఆర్డినేటర్స్ కల్పన, అజిమా, నరేష్, విపి తిరుమల పాల్గొని చిన్నప్పటి నుంచి చిన్నారులకు ఇలాంటి కార్యక్రమాలు చేయించి అవగాహన కల్పించే విధంగా బోధనలు చేయడం జరుగుతుందన్నారు.



# రేషన్ బియ్యం అక్రమాలపై చర్యలేవీ !

సంపాదకీయం

పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలోబియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేశాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యం ధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈ పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ధ అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం. ఈ బియ్యం ఆటో, లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రానిదని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్‌లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిదర్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. కాకినాడ ఓడరేవులో సిద్ధంగా వున్న ఓడను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీ చేసి సీజ్ చేయమని ఆదేశించారు. విశాఖపట్నం ఓడరేవులో రాష్ట్ర సివిల్ సప్లరు శాఖ మంత్రి ఇలాగే ఓ ఓడను తనిఖీ చేసి అందులో వున్న బియ్యం పేదల బియ్యమేనని ప్రకటించారు. ఇక తెలంగాణలో ఎంత దోచకున్నారో కిక్కురుమనడం లేదు. ఒకవైపు తిండి లేక పేదలు అల్లాడుతుంటే ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందే. అధికార పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడంవల్ల, అందులో ఎక్కువ మంది బియ్యం అమ్ముకునే వారు వుండే అవకాశం ఉంది. కానీ అత్యధిక పేదలు రేషన్ బియ్యంతోనే నెలలో కొద్ది రోజులైనా కడుపు నింపుకుంటున్నారు. ఇలా అక్రమాలను పక్కన పెట్టి సన్న బియ్యం ఇస్తామని ఒకరు, నాణ్యమైన బియ్యం ఇస్తామని మరొకరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత...బియ్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. రేషన్ కార్డులకు ఇస్తున్న బియ్యానికి కిలో రూ.43.50 ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇంత ఖర్చు చేసినా పేదలకు మంచి బియ్యం ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నది కూడా ప్రశ్నే. ధాన్యం సేకరణ నుండే పాలకులు,ఉన్నతాధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారు. నివాస ప్రాంతాల్లో స్టోర్ల ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నేరుగా ఇతర రాష్ట్రాలకు తరలించి నాయకులు అప్పనంగా సంపాదించుకుంటున్నారు. గ్రామాల వారీగా కార్డులు ఉన్నవారి వివరాలు సేకరించి, అందులో పేదలు ఎంత మందన్నది గుర్తించాలి. నిజమైన పేదలకే బియ్యం అందాలి. బియ్యం ధరలను కూడా సవరించాలి. అప్పుడే ఈ పథకంలో అక్రమాలను నిరోధించగలం. ప్రజా పంపిణీలో అక్రమాలను అరికట్టాలి. దోషులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అసలు సిసలు పేదలకు అందించాలి.సార్వత్రిక ప్రజా పంపిణీ అమలు కొరకు ఉద్యమించాలి. అయితే పేదలు ఎవరన్నది కూడా నిర్వచించాలి. ఇన్నేళ్లుగా వారు పేదలుగానే ఎందుకు మగ్గుతున్నారో అధ్యయనం చేయాలి. ఇన్నేళ్లుగా పథకాలు వారికి అందుతున్నా ఎందుకు పేదరికం నుంచి బయటపడడం లేదో కూడా అధ్యయనం చేయాలి. ప్రభుత్వాలు కేవలం ప్రేక్షకపాత్రను వదిలి పనిచేయాలి.

# నీరుగారుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం

## ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా తగ్గని పేదరికం - కేంద్ర, రాష్ట్రాల తీరుతో మోసపోతున్న జనం



**న్యూఢిల్లీ, (నినాదం):** ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం నీరుగారింది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా పేదరికం మాత్రం తగ్గడం లేదు. ఏటికేడు ఉచిత పథకాల రూపకల్పన దీనిని సూచిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో జనం మోసపోతున్నారు. పేదరికం పెరగడంతో రక్తహీనత, తల్లీబిడ్డల మరణాలు పెరిగిపోయాయి. దీంతో జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం మందికి సబ్సిడీ ధాన్యం అందివ్వాలని కేంద్రం నిర్ణయించింది. కరోనా సమయంలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 2020 జనవరి 1నుండి ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఇంత కాలంగా ఆహార ధాన్యాల సబ్సిడీ అందిస్తున్న పేదరికం, ఆకలి బాధలు తగ్గకపోగా పెరిగాయి. ప్రపంచ ఆకలి సూచికలో 156 దేశాల్లో మన దేశం 110వ స్థానంలో ఉంది. సార్వత్రిక ప్రజా పంపిణీ విధానం అమలు చేయడం దీనికి కీలక పరిష్కారం అని సూచనలు వస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ ప్రభుత్వం తమ వ్యాపార, కంపెనీల ప్రయోజనాల కోసం ఆహార పంటల సాగును తగ్గించి, వాణిజ్య పంటలను బలవంతాన అమలు చేయించారు. చరిత్రలో ఎన్నడూ ఎరగని ఆకలి, కరువులతో కోట్ల మంది భారతీయులు చనిపోయారు. స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆహార పంటల అభివృద్ధికి కొన్ని చర్యలు చేపట్టినా, ప్రజల ఆకలి బాధలను తీర్చలేకపోయింది. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు 1960వ దశకంలో చైనా, పాకిస్తాన్‌లతో వచ్చిన యుద్ధాలు ఆహారధాన్యాల సమస్యను మరింత తీవ్రం చేశాయి. తిండిగింజల కొరత పెరిగింది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ఆవిర్భవించింది. 1964లో ఆహారధాన్యాల కమిటీని ఏర్పాటు చేసి ఒకవైపు ఆహారధాన్యాల ధరల పెరుగుదలను, అక్రమ నిల్వలను అరికట్టడం, మరోవైపు పేదలకు తక్కువ ధరకు ఆహారధాన్యాలు అందించడం ప్రారంభించారు. హరిత విప్లవం తర్వాత 1970-80 మధ్య గిరిజన ప్రాంత ప్రజలకు, క్రమంగా గ్రామ, పట్టణ పేదలకు విస్తరించారు. 1992 జూన్ నుండి పునరుద్ధరించబడిన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కరువు పీడిత ప్రాంతాలు, గిరిజన, ఎడారి ఉన్న 1775 ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. 1977 నుండి లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ఆహార ధాన్యాలు అందించారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న వారికి కుటుంబానికి 20 కిలోల చొప్పున బియ్యం, పేదల్లో మరింత పేదరికంలో వున్న వారికి 2002 నుండి అంత్యోదయ అన్న యోజన పథకం ద్వారా కటుంబానికి 35 కిలోలు ఇచ్చారు. ఎన్.టి.రామరావు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన రేషన్ బియ్యం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ పథకాన్ని రద్దు చేయాలని ప్రయత్నించిన కాంగ్రెసు తర్వాతి కాలంలో రూపాయికే కిలో బియ్యం హామీ ఇవ్వాల్సి వచ్చింది. చంద్రబాబు ఈ బియ్యం పథకాన్ని కుదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. . వైసిపి పాలనలో ఇంటి వద్దకే బియ్యం అందించాల్సి వచ్చింది. ఇంత చేసినా రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 54 శాతం మందికి మాత్రమే రేషన్ బియ్యం అందుతుంది. 2020 జనాభా ఆధారంగా చూస్తే 50 శాతం మందికి మాత్రమే అందుతుంది. బియ్యంతో పాటు, చక్కెర, కందిపప్పు, ఆయిల్, కిరోసిన్ లాంటి సరుకులు ఇవ్వాల్సి వుండగా బియ్యం మాత్రమే పంపిణీ అవుతుంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధితో జనం అల్లాడిపోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న పాలకులు పేదలకు అవసరమైన కనీస నిత్యావసర సరుకులను మాత్రం ప్రజా పంపిణీ ద్వారా అందించడం లేదు. లక్షల టన్నుల ధాన్యం భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో మగ్గిపోతున్న పేదలకు ఎందుకు పంచడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా పాలకుల తీరు మారలేదు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులను గట్టెక్కించే ప్రయత్నాలు చేయడం లేదు. దేశానికి సరిపడా తిండిగింజలు ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడం లేదు. దేశ ఆహార భద్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎఫ్‌సిఐ గోడౌన్లను మూసివేయడం లేదా ప్రైవేటీకరించడం ఈ ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది.గత 13 సంవత్సరాలుగా జనాభా లెక్కలు సేకరించకుండా 2011 లెక్కల ఆధారంగానే ప్రస్తుత ప్రజా పంపిణీ అమలు చేస్తున్నారు. ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు అంటూ ఈ పథకాన్ని కుదించడానికి అనేక ప్రయత్నాలు కేంద్రం చేస్తోంది. 2013-14లో ఆహార సబ్సిడీ కోసం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 0.8 శాతం ఖర్చు చేస్తుండగా, 2019-20లో 0.5 శాతానికి తగ్గించివేశారు. కరోనా సమయంలో అనివార్యంగా 2021-22లో 1.2 శాతానికి పెంచి ఆ తర్వాత 2023-24లో 0.7 శాతానికి తగ్గించివేశారు. ఎఫ్.సి.ఐ ద్వారా ఇస్తున్న సబ్సిడీకి 2021-22లో రూ.2,08,929 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ. 1,37,207 కోట్లు మాత్రమే కేటాయించింది. దీనివల్ల బియ్యం, గోధుమల సేకరణ తగ్గింది. 2015-16లో 342.18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించగా, 2022-23లో 434.83 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు. ఇదే కాలంలో గోధుమల సేకరణ 57 శాతం తగ్గింది. ఇవన్నీ సమీక్షించి పక్కాగా పథకాలను అమలు చేయాల్సిన సమయం ఇది.

# మేధో వలసలు భారత్‌కు వరమా, శాపమా !

### జనవరి "ప్రవాసీ భారతీయుల దినోత్సవం లేదా ఎన్ఆర్ఐ డే" సందర్భంగా

09 జనవరి 1915న ప్రవాసీ భారతీయుడైన మహాత్మాగాంధీ దక్షిణ ఆఫ్రికా నుంచి తిరిగి తన జన్మ భూమికి చేరిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 09 జనవరిన "ప్రవాసీ భారతీయుల దినోత్సవం లేదా ప్రవాసీ భారతీయ దివస్ లేదా నాన్-రెసిడెంట్ ఇండియన్స్ డే"గా 2003 నుంచి పాటించడం జరుతున్నది. ప్రవాసీ భారతీయుల నైపుణ్యాలు, మేధస్సు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, సంపదలను తమ జన్మభూమి అభివృద్ధికి వినియోగించడాన్ని ప్రోత్సహించడం,<ప్రవాసాలను సాదరంగా ఆహ్వానించడం, భారత అభివృద్ధికి కృషి చేసిన ప్రవాసీలను సన్మానించడం లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రవాసీ భారతీయుల దినోత్సవం ఉపయోగపడుతున్నది. ప్రవాసీ భారతీయ దివస్ నేపథ్యంలో న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ "వికసిత్ భారత్ సాధనకు ప్రవాసీ భారతీయుల పాత్ర" అనబడే ప్రత్యేక సదస్సును 07 – 09 జనవరి వరకు నిర్వహించడం కూడా కొనసాగుతున్నది.

**'వికసిత్ భారత్' లక్ష్యానికి ఊతం ఇస్తున్న ప్రవాసీ భారతీయులు:**

ప్రవాసీ భారతీయులతో పాటు భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు (పరసన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్, పిఐఓ) కూడా భారత దేశంలో పెట్టుబడులు పెట్టి దేశాభివృద్ధికి చేయూతనివ్వడం నిరంతరం కొనసాగాలని ప్రభుత్వం, పౌర సమాజం కోరుకుంటున్నది. సంస్కృతులు, వాణిజ్యం, టెక్నాలజీ, ఇన్నొవేషన్, సృజన మెండుగా ఉన్న దేశభక్తి కలిగిన ప్రవాసీ భారతీయులు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దోహదపడాలనే సదుద్దేశంతో ఎన్ఆర్ఐలను ప్రోత్సహిస్తూ రెడ్ కార్పెట్ ఆహ్వానం పలుకుతోంది. 2024 వివరాల ప్రకారం 15 మిలియన్ల ప్రవాసీ భారతీయులు, మరో 20 మిలియన్ల భారత మూలాలు కలిగిన పిఐఓలు పలు అభివృద్ధి చెందిన దేశాల్లో స్థిరపడి ఉన్నారు. అత్యధిక ప్రవాసీ భారతీయులు కలిగిన దేశంగా అమెరికా ప్రసిద్ధిగాంచింది. అమెరికాలో 44.6 లక్షలు, యూఏఈలో 35 లక్షలు, మలేసియాలా 29.14 లక్షలు, కెనడాలో 28.76 లక్షలు, సౌదీ అరేబియాలా 24.64 లక్షల ప్రవాసీ భారతీయులు ఉన్నారని తెలుస్తున్నది.

**మేధో వలసకు పర్యాయపదంగా నిలుస్తున్న భారతం:**

'మేధో వలస' లేదా 'బ్రెయిన్ డ్రేయిన్' అనబడే పదాన్ని తొలిసారి యూకెలో 1960లో ప్రయోగించారు. నైపుణ్యం, ఉన్నత విద్య ప్రమాణాలు కలిగిన యువత ఉన్నత భవితకు తమ దేశాన్ని వదిలి అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడాన్ని 'మేధో వలస లేదా హూమన్ క్యాపిటల్ ఫ్లైట్' అని అంటున్నారు. అభివృద్ధి చెందుతున్న యువభారతం నుంచి ఆకర్షణీయ వేతనాలు, ఉద్యోగ అవకాశాలు, ఉన్నత ప్రమాణాలు కలిగిన యూనివర్సిటీల విద్యా బోధనలు, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు అవకాశాలు, ఉత్తమ జీవనశైలి, సులభ వీసా విధానాలు, రూపాయి విలువ పతనం, రాజకీయ స్థిరత్వం లాంటి కారణాలతో భారత యువత లక్షల సంఖ్యలో ప్రతి ఏట అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడం, అక్కడే స్థిరపడి ప్రవాసీ భారతీయులుగా మారడం జరుగుతోంది. ఉన్నత విద్యకు మాత్రమే కాకుండా నైపుణ్యం, సృజనశీల మేధస్సు కలిగిన వ్యక్తులుకూడా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడడం కూడా కొనసాగుతున్నాయి. భారత్‌లో విద్యా ప్రమాణాలు తగ్గడం, పరిశోధనాలయాల కొరత, నిరుద్యోగం, వేతన వ్యత్యాసాలు, రాజకీయ అస్థిరత్వం, జీవనశైలి ప్రమాణాలు తగ్గడం, ఆర్థిక అవకాశాలు మూతపడడం లాంటి కారణాలు కూడా యువత విదేశీ పయనాలకు దోహదపడుతున్నాయి. అమెరికాలో 12 శాతం శాస్త్రవేత్తలు, 38 శాతం వైద్యులు, 36 శాతం నాసా ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలిసి ఆశ్చర్యపోతున్నాం. అంతే కాకుండా మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో 34 శాతం, ఐబిఎంలో 28 శాతం, ఇంటెల్‌లో 17 శాతం, గూగుల్‌లో 12 శాతం ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలుసుకోవాలి. మేధో వలసలో ప్రథమ స్థానం భారత్ చేజిక్కించుకుంది. 2022 ఏడాదిలో 7.7 లక్షల యువత విద్య కోసం విదేశాలకు వెళుతున్నారు. 2024లో దాదాపు 1.8 మిలియన్ల భారతీయ యువత చదువుల నిమిత్తం విమానయానం చేసారని తెలుస్తున్నది. 2014 నుంచి నేటి వరకు 23,000 మిలియనీర్లు భారత్‌ను వదిలి విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. మేధో వలసను తగ్గించడానికి మన యూనివర్సిటీ విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయి వరకు పెంచడం, తిరిగి వచ్చే ప్రవాసీ భారతీయులకు పన్ను రాయితీలను ఇవ్వడం, పేటెంట్ పొందే వారికి పన్నులు తగ్గించడం లాంటివని కల్పించాలని సూచిస్తున్నారు.

**మేధో వలస వరమా, శాపమా !**

భారత దేశ అమూల్య వనరు అయిన మేధావులు, నైపుణ్యం కలిగిన టెక్నోక్రాట్లు, ప్రొఫెషనల్స్ దేశాన్ని వదిలి వెళ్లడం జన్మభూమికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నది. అదే విధంగా నిరంతరం మేధో వలస కొనసాగితే దేశ సామాజిక-ఆర్థిక సమగ్రాభివృద్ధికి తీవ్రమైన విఘాతం కలుగుతుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల స్వదేశంలో ఇన్నొవేషన్, పరిశోధనలు, సుస్థిరాభివృద్ధి కుంటుపడుతుంది. మేధో వనరు వలస వల్ల దేశానికి కొంత ఆర్థిక చేయూత లభిస్తే అది కొంత వరకు ఊరటను ఇస్తుంది. ఒక మొక్కను నాటి, సకల పరిచర్యలు చేసి, నీరు పోసి, ఎరువు వేసి పెంచిన తర్వాత పండ్లు లభించే స్థాయిలో దానిని మరొకరు ఇవ్వడం ఎంత బాధను కలిగిస్తుందో అంతే నష్టాన్ని మేధో వలస కూడా జన్మభూమికి చేస్తుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల అభివృద్ధి చెందిన దేశాలకుపెట్టుబడి పెట్టకుండానే 'రెడీ టు యూజ్ స్కిల్డ్ యూత్' ఉచితంగా లభిస్తున్నది.

18వ ప్రవాసీ భారతీయ దినం వేదిక భారత దేశానికి, ప్రవాసీ భారతీయులకు మధ్య వారధిగా నిలవాలని, ప్రవాసీ పౌర సమాజం తిరిగి తమ దేశంలో మేధోపరమైన, ఆర్థికపరమైన పెట్టుబడులు పెట్టి భారతాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేర్చడానికి తమ వంతు కృషి చేయాలని కోరుకుందాం. మన ప్రవాసీలను ప్రేమతో ఆలింగనం చేసుకుందాం.

– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037


# భారత భూభాగం ఆక్రమణ

### బంగ్లా కథనాలను తిప్పికొట్టిన బిఎస్ఎఫ్



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ ఖండిరచింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. 'నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్దా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి' అని బీఎస్ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది. అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్న ట్లు బీఎస్ఎఫ్ వివరించింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్ఎఫ్ అభిప్రాయపడిరది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది. మాల్దా జిల్లాలో సుక్‌దేబ్‌పుర్‌లో సరిహద్దుల వెంట బీఎస్ఎఫ్, బీజీబీ గార్డ్స్‌కు మధ్య ఫెన్సింగ్ విషయంలో గొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ తర్వాత బీఎస్ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలు పెట్టారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు



**అమరావతి:** పుత్తడి ధర మరోమారు పెరిగింది..! వరుసగా మూడు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 2024లో గోల్డ్ రన్ హై స్పీడ్‌లో సాగింది. ఈ 2025లో కూడా అంతకుమించి బంగారం పరుగులు తీస్తుందని వ్యాపారవేత్తలు అంటున్నారు. దేశీయ మార్కెట్లో రూ.90 వేలకు చేరే ఛాన్స్ ఉందంటున్నారు..! ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి పై రూ.100 పెరగగా, 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (జనవరి 8) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.72,250గా.. 24 క్యారెట్ల ధర రూ.78,820గా ఉంది. మరోవైపు నిన్న భారీగా పెరిగిన వెండి ధర నేడు స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.92,500గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి రూ.లక్షగా కొనసాగుతోంది.

# తిరుమలలో పూర్తికావచ్చిన వైకుఠ ఏకాదశి ఏర్పాట్లు

### పదిరోజులపాటు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం – మహాకుంభ మేళాలలో తిరుమల నమూనా ఆలయం

తిరుమల: తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ఇలవైకుంఠం తిరుమలలో ఏటా వైకుంఠ ఏకాదశికి భారీగా భక్తులు తరలివస్తారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచుతామని, అందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టామని టిటిడి ఈఓ శ్యామలా రావు ప్రకటించారు. మహా కుంభమేళలో టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుందని తెలిపారు. 2.89 ఎకరాల భూమి కుంభమేళా లో కేటాయించారని, అక్కడ నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. శ్రీవారి ఆలయంలో జరిగే అన్నీ సేవలు, కైంకర్యాలు నమూనా ఆలయంలో నిర్వహిస్తామన్నారు. జనవరి 18, 26.. ఫిబ్రవరి 3, 26 తేదిలలో కళ్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల నుండి కుంభమేళాకి కళ్యాణ రథం ప్రారంభించారు. ఇకపోతే వైకుంఠ ద్వార దర్శన టికెట్లు ఉన్న వారికే పది రోజుల పాటు దర్శనం, టికెట్లు లేకుంటే దర్శనం లేదు అని స్పష్టం చేశారు. పది రోజుల్లో 7 లక్షలమంది దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 9న సర్వదర్శన టికెట్లు జారీ నిలిపివేస్తున్నామని తెలిపారు. సిఫార్సు లేఖలు రద్దు చేశామన్నారు. వసతి ఎవరు ముందు వస్తే వారికే కేటాయిస్తామని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 10న ఉదయం 4:30 గంటలకు విఐపీ దర్శనం ఉందన్నారు. 8:30 గంటలకు సామాన్య భక్తులు దర్శనం ఉంటుందన్నారు. ఏకాదశి నాడు స్వర్ణ రథం ఊరేగింపు ఉంటుందన్నారు. 12 గంటలకు వాహన మండపంలో భక్తులు కోసం ఉత్సవమూర్తు లుంటారని తెలిపారు. ద్వాదశి నాడు శ్రీవారి పుష్కరిణి లో చక్రస్నానం ఉంటుందన్నారు. 9వ తేది ఉదయం 5 గంటలకు తిరుమల తిరుపతి లో 94 కౌంటర్‌లో టోకెన్ లు కేటాయిస్తున్నామన్నారు. 10, 11, 12 తేదిలకు 9 తేది కేటాయింపులున్నాయన్నారు. తక్కిన రోజుల్లో ఏరోజుకారోజు మూడు ప్రదేశాలలో టోకెన్ కేటాయిస్తామన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కేటాయించామన్నారు. ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామన్నారు. 12 వేల వాహనాలకు వాహన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విఐపీలకు రాంభకిఛ వద్దే వాహనాలు అనుమతిస్తామన్నారు. భద్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టామ న్నారు. టోకెన్ ఇచ్చే కేంద్రాల వద్ద విజిలెన్స్, పోలీసుల సహాయంతో ఏర్పాట్లు చేశామన్నారు. అన్న ప్రసాద కేంద్రం ఉదయం ఆరు గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆలయంలో అలంకరణ ప్రత్యేక నిపుణులతో చేయిస్తున్నామన్నారు. మూడువేల శ్రీవారి సేవకుల సేవలు వాడుకుంటామని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైకుంఠ ఏకాదశికి విఐపీల తాకిడి అధికంగా ఉన్న సందర్భంగా ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తామన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు టికెట్ పైనే రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా తిరుమలలో రూట్ మ్యాప్ తెలుసుకోవచ్చునని చెప్పారు.

# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సామాజిక దృక్పథంతో విద్యనందించాలి

- తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి







**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నినాదం న్యూస్):** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాఖ వారు మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సామాజిక దృక్పథంతో పోటీ ప్రపంచంలో కాలానుగుణంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. స్థానిక పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యార్థులను విజ్ఞానవంతులుగా మలిచినారని పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. వి రమణ రావు, రాష్ట్ర కోశాధికారి ఎస్. జయ సింహా గౌడ్ లను శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆయా పాఠశాలల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలలో రాణించాలి



**మహేశ్వరం, జనవరి8 (నినాదం న్యూస్) :** యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం అమీర్ ఖాన్ పేట లీగ్ సీజన్ 5 లో రాయల్ చాలెంజ్ బెంగళూరు పై గుజరాత్ టైటాన్ ఘనవిజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కే హరీష్ ఏ శ్రీకాంత్ శివాజీ బ్యాటింగ్ రానుచ్చారు. తెలంగాణ ఉద్యమకారు డు కాకి నరసింహ, నరేందర్ సభ్యులు టీం ను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో యువత రాణించాలన్నారు. క్రీడా నైపుణ్యం గల యువత చాలా మంది ఉన్నారని, అలాంటివారిని గుర్తించి ప్రోత్సహించాలని వ్యాయామనికి సూచించారు. అదేవిధంగా యువతులు వలయు నట్లుకాకున్న నారోగ్యమంతరించు నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టి నేడు ఆటల్లో నిమగ్నమయ్యారు. యువకులు ఎంతో ఉత్సాహంగా ఈ క్రీడా పోటీల్లో పాల్గొని పోటీతత్వంతో ఆటలు ఆడారు గెలిచారు. గెలిచిన ఓడిన ఆటల్లో గెలుపోటములు సహజమని యువకుల ఓటమిని పట్టించుకోకుండా సంతసించారు. "క్రీడలు యువతల మానసిక స్థైర్యాన్ని నింపి చురుకుదనాన్ని పెంచడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో ఎస్సీ స్మశాన వాటిక

- స్మశాన వాటిక భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం
- ఇదేమిటని అడిగితే అక్రమ కేసులు..



**కోదాడ/అనంతగిరి, జనవరి 8 (నినాదం న్యూస్):** అనాదికాలంగా ఉన్న ఎస్సీ స్మశాన వాటిక భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, భూమిని కబ్జా కోరల నుండి కాపాడాలని అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఎస్సీలు వేడుకుంటున్నారు. బుధవారం వారు మాట్లాడుతూ... పాలవరం గ్రామంలో సర్వేనెంబర్ 233 ప్రభుత్వ భూమి ఎస్సి మాదిగలకు స్మశాన వాటికగా అనధికాలంగా కొనసాగుతూ వచ్చిందని తెలిపారు. దహన సంస్కారాలు తీసుకోకు వెళ్లే మార్గంలో కాలువ అడ్డుగా ఉండటం వలన ఆ కాలవలో మృతదేహాలు కూడా పడ్డాయని తెలిపారు. ఇలా ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితుల్లో పెద్దమనుషుల సమక్షంలో మరో చోటుకి తీసుకు వెళ్లే విధంగా మాట్లాడి మరోచోటికి స్మశాన వాటికను మార్చినట్లుగా తెలిపారు. ఇదే అదునుగా భావించి కొంతమంది అడిగే వారు ఎవరూ లేరని ధీమాతో రాజకీయ పలుకుబడిన ఉపయోగించి అక్రమ తప్పుడు ధృవపత్రాలను సృష్టించి కబ్జా చేస్తున్నారని అడిగితే కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై అధికారుల దృష్టికి తీసుకువెళ్తే వారు సర్వే చేసి 233లో ప్రభుత్వ భూమి మాదిగల స్మశాన వాటిక అని పంచనామా చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేశారని అయినప్పటికీ కొంతమంది ఆ రాళ్ళను పీకి వేసి మళ్లీ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## 2 కోట్ల 36 లక్షలతో..
## అభివృద్ధి పనులకు శ్రీకారం

- అనంతగిరి మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి
- కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, జనవరి 8 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలంలో నేడు,రేపు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి 2 కోట్ల 36 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... మండలంలో మంజూరైన 8 అంగనవాడి భవనాలు, 7 నూతన గ్రామపంచాయతీలు, అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాలతో పాటుపలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని, కొత్తగూడెం నుండి పర్యటన ప్రారంభమవుతుందని, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# సీపీఐ 100 వసంతాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- జనవరి 28న జరిగే సీపీఐ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు

**చేవెళ్ల, జనవరి8 (నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం నాడు చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం కార్యదర్శి కె రామస్వామి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర దానికి సంబంధించిన పోస్టర్స్ ను విడుదల చేశారు ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ భారత దేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఏర్పడింది 2024 డిసెంబర్ 26 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వసంతాలలోకి అడుగుపెడుతున్న కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించడానికి ప్రతి సిపిఐ కార్యకర్త ప్రచారం నిర్వహించాలని ఆయన తెలిపారు. జిల్లాలో చేవెళ్ల మరియు ఎల్బీనగర్ ప్రాంతాలలో భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు వీటితోపాటు జిల్లాలోని అన్ని మండలా కేంద్రాలలో సభ లు ప్రదర్శనలు నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం మరియు తెలంగాణ మలిదశ ఉద్యమంలో సిపిఐ పార్టీ పోరాటం మరువ లేనిదే అని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు సిపిఐ జిల్లా రైతు సంఘం కార్యదర్శి ప్రభు లింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్పల్లి మండల కార్యదర్శి పి సుధీర్ షాబాద్ మండల కార్యదర్శి నక్కల జంగయ్య ఏ కేస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, మంజుల బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మండల ఏఐటీయూసీ అధ్యక్షులు శివ వెంకటయ్య మీనాక్షి వెంకటమ్మ జయమ్మ రాజు అంజిరెడ్డి సత్యనారాయణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

- రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీ బాలాజీ, చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం







**చేవెళ్ల. జనవరి8 (నినాదం న్యూస్):** విద్యార్థులు ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని రాజేంద్ర నగర్ ట్రాఫిక్ ఏసిపి శ్రీ బాలాజీ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యసాయి గ్రామర్ ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రాజేంద్ర నగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి శ్రీ బాలాజీ పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డుపై నడవడం, పాదచారుల సిగ్నల్స్ తదితర అంశాలను విద్యార్థులకు వివరించిన పోలీసు అధికారులు ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అరుణ్ మోని, శ్రీమతి. పి స్నేహలత, స్టాఫ్ సెక్రటరీ కూన బెహ్రో, రవాణా శాఖ ఇంచార్జి శివరాం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్ర దానంపై అపోహలు వద్దు

- నేత్రదాత డాక్టర్ జీడి అంకూస్ సంస్మరణ సభలో వక్తలు

**జమ్మికుంట, జనవరి 8 (నినాదం న్యూస్) :** నేత్రదానంతో ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు నింపిన నేత్రదాత డాక్టర్ అంకూస్ సంస్మరణ సభ బుధవారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవనంలో సదాశయ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేత్రదాత డాక్టర్ జీడి అంకూస్ ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం సంస్మరణ సభను ఏర్పాటు చేసి ,వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చగిరి నరహరి, డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకుజ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన భార్య కటుకూరి స్వరూప కుమారుడు సందీప్ ,కూతుర్లు, శిల్ప, రుతీషా సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య



చిదురాల శ్రీనివాస్ ముత్యాల జగదీశ్వర్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# బడ్జెట్ స్కూల్స్‌కి బరోస ఇచ్చిన మంత్రి తుమ్మల

- ఘనంగా ట్రస్మా రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం
- ట్రస్మా పుట్టింది ఖమ్మంలో
- ట్రస్మాకు అండగా ఉండటం నా బాధ్యత
- కీర్తిశేషులు శేషు కుమార్‌ను గుర్తు చేసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు




**కరీంనగర్, జనవరి 8(నినాదం న్యూస్ ) :** బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంఘం ఇంత బలంగా ఉన్నదంటేనే మీకు సమస్యలు ఉన్నట్లు అర్థం అవుతుందని, మీ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బడ్జెట్ స్కూల్స్ కి బరోసా ఇచ్చారు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు . ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు , రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి గా ఐవి రమణారావు, కోశాధికారి గా జయసింహ గౌడ్ లతో పాటు ఇతర కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ట్రస్మా పుట్టింది ఖమ్మంలో అని గర్వంగా చెప్పుకుంటున్నానని, అందుకోసం ట్రస్మా కు వెన్ను దన్నుగా ఉండటం నా భాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కు చెందిన దివంగత ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన ట్రస్మా పివస్టీ లు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకత్వం భారీ సంఖ్యలో హాజరయ్యారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
**ఖైరతాబాద్ బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004. ఫోన్: 040-23323923, 23323924.

**డిమాండ్ నోటీస్**

03.01.2025న పంపిన రిజిస్టర్డ్ పోస్ట్ తిరిగి వచ్చినందున మేము ప్రతికలో ప్రచురిస్తున్నాము.

దిగువ వారికి, 1) శ్రీ రవీంద్ర వర్మ పెన్మత్స ఫ్లాట్ నెం.1, మున్సిపల్ నెం.6-3-252/ఏ/15/ఎఫ్-1, జీవిఎఫ్ సందేశ్ అపార్ట్‌మెంట్స్, ఎర్రమంజిల్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ 500082. మొబైల్:- 9440645883. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసినారు. వాటి మొత్తం కలుపుకొని **రూ.30,00,000/-**. మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావల్సిన బకాయి మొత్తం రూ. |
| --- | --- | --- |
| గృహ రుణము (860975110000558) | Rs.30,00,000.00 | రూ.33,68,057.82 + సాలుకు 9.75% వంతున 29.12.2024 నుండి వర్తింపుతో వడ్డీ + నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా. |
| మొత్తం | Rs.30,00,000.00 | |

**2.** బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
శ్రీ పెన్మత్స రవీంద్ర వర్మ పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, ఎర్రమంజిల్ కాలనీ వద్ద ఉన్న మున్సిపల్ నెం. 6-3-252/ఏ/15 గల ఆవరణములలోని పోర్షన్‌లో ఉన్న కాంప్లెక్స్‌లో 40 చ.గ.ల దామాషా అవిభాజ్య వాటా గల భూమితో పాటు 800 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "సందేశ్ అపార్ట్‌మెంట్స్"లోని గ్రౌండ్ ఫ్లోర్, మున్సిపల్ నెం.6-3-252/ఏ/15/ఎఫ్-1 గల నివాస ఫ్లాట్ నెం.1 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్ మరియు ఫ్లాట్ నెం.2, దక్షిణం: ఓపెన్, తూర్పు: ఓపెన్, పడమర: ఓపెన్.
**3.** సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి **29-12-2024** నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.
**4.** పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు **రూ.33,68,057.82** మరియు సాలుకు 9.75% వంతున తదుపరి వడ్డీ + 29-12-2024 నుండి వర్తింపుతో నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున 2.00% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన **గృహ రుణ ఖాతా (860975110000558)**లోని ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
**5.** బ్యాంక్‌కు రావల్సిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాల వ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటిసు ప్రచురణ తేది వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
**6.** పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగీక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
**7.** సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
**8.** పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
**9.** పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
**10.** బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

తేది: 30.12.2024 — బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — ఖైరతాబాద్ బ్రాంచ్

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది: 19.12.2024 | ఎన్‌పిఎ తేది: 08.07.2024 |
| --- | --- | --- |
| **1) అత్తారి గురు రాజ్, తండ్రి: అత్తారి వెంకయ్య,** వయస్సు: 59 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఫ్లాట్ నెం. 1301 (లేదా) 130, బ్లాక్-ఎ, ఎస్పైర్ అపార్ట్‌మెంట్స్, దుర్గం చెరువు రోడ్, కావూరి హిల్స్, విజేత సూపర్ హిల్స్ దగ్గర, మాదాపూర్, కె.వి. రంగారెడ్డి-500081, చిరునామా-2: ఎఫ్.నెం. 502, ధీరజ్ రెసిడెన్షియల్, సప్తగిరి కాలనీ, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, బి/ఓ: "సుఖీభవ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్" యొక్క యజమాని, నెం. 7-148, గ్రౌండ్ ఫ్లోర్, స్ట్రీట్ నెం. 1, బాంబే డైయింగ్ పక్కలేన్, నాగేంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్-500007, 9849090080. **2) ముత్తమ్మ అత్తారి @అలియాస్ అత్తారి ముత్తమ్మ, భర్త: గురురాజ్ అత్తారి,** వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: చిరునామా-1: ఫ్లాట్ నెం. 1301, బ్లాక్-ఎ, ఎస్పైర్ అపార్ట్‌మెంట్స్, దుర్గం చెరువు రోడ్, కావూరి హిల్స్, విజేత సూపర్ హిల్స్, మాదాపూర్, కె.వి. రంగారెడ్డి-500081, చిరునామా-2: ఫ్లాట్ నెం. 45 భాగము, 4వ అంతస్తు, లోటస్ అవెన్యూ, బ్లాక్-ఎ, ఈనాడు కాలనీ, వివేకానంద నగర్ కాలనీ దగ్గర, కూకట్‌పల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500072, 9666800098. **3) సంపత్ బొంతల @అలియాస్ బోనాల సంపత్ తండ్రి: రాజయ్య బొంతల,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 12-11-1390/26 (లేదా) 12-11-1390/26/1, 2వ అంతస్తు, సంజయ్ గాంధీ నగర్, బౌద్ధ నగర్, వారాసి గూడ, జామా ఉస్మానియా రైల్వే స్టేషన్ దగ్గర, సికింద్రాబాద్-500060, చిరునామా-2: నెం. 1-69, రాజాపూర్, శంకరపట్నం మండలం, రాజాపూర్, కరీంనగర్-505470, బి/ఓ: "సివిల్ కాంట్రాక్టర్", 9966021417. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 36,31,410/- | రుణము మొత్తం రూ. 22,00,000/- |

సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: **BSRBGTF2307280002** - స్థిరాస్తి వివరణ షెడ్యూల్ "ఎ": తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర గ్రామ పంచాయతీ మరియు మం॥, కీసర దయార గ్రా॥ వద్ద "సుఖీభవ ఆద్య టౌన్‌షిప్" వద్ద సర్వే నెంలు. 197 భాగము మరియు 211 భాగము లలోని 230 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 192.28 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 24 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** సర్వే నెం. 198, **పడమర వైపు:** ప్లాట్ నెం. 25, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 23, **దక్షిణం వైపు:** 30'0' వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 07.01.2025, — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ & కరీంనగర్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది: 17.12.2024 | ఎన్‌పిఎ తేది: 08.01.2024 |
| --- | --- | --- |
| **1) ఎంగు సక్కు బాయి, భర్త: ఎంగు సోమేశ్వర్ రావు,** వయస్సు: 57 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 16-11-23, మనీష్ అపార్ట్‌మెంట్స్, ఎఫ్. నెం. 103, ప్రభుత్వ పాఠశాల ఎదురుగా, మూసారాంబాగ్, అంబర్‌పేట్, న్యూ మలక్‌పేట్, హైదరాబాద్-500036, బి/ఓ: చిరునామా-1: "సాయి కృష్ణ ఎంటర్‌ప్రైజెస్" యొక్క భాగస్వామి, సర్వే నెం. 150, ఇం.నెం. 9-49, హనుమాననగర్, బోడుప్పల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500092, చిరునామా-2: నెం. 8-12-96/ఎస్/245 మరియు 246, శ్రీ రమణ కాలనీ, బైరామల్‌గూడ, ఖర్మాన్‌ఘాట్, సరూర్ నగర్, రంగారెడ్డి-500059, 8143912175. **2) ఎంగు సోమేశ్వర్ రావు, తండ్రి: ఎంగు శేషయ్య,** వయస్సు: 66 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 16-11-23, మనీష్ అపార్ట్‌మెంట్స్, ఎఫ్ నెం. 103, ప్రభుత్వ పాఠశాల ఎదురుగా, మూసారాంబాగ్, న్యూ మలక్‌పేట్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500016, బి/ఓ: మెస్సర్స్ శ్రీ సాయి తిరుమల ఎంటర్‌ప్రైజెస్" యొక్క భాగస్వామి, ఇం.నెం. 6-2-681/బి లేదా 16-2-681/బి, మెయిన్ రోడ్, మలక్‌పేట్, హైదరాబాద్, 9849261319. **3) చంద్ర శేఖర్ తౌట, తండ్రి: సత్యనారాయణ తౌట,** వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. ఫ్లాట్ నెం: 301, ఐడియా అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 2, ఆర్ కె పురం, కొత్తపేట, సరూర్ నగర్, హైదరాబాద్-500035, బి/ఓ: చిరునామా-1: "సా యి కృష్ణ ఎంటర్‌ప్రైజెస్" యొక్క భాగస్వామి, సర్వే నెం. 150, ఇం.నెం. 9-49, హనుమాననగర్, బోడుప్పల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500092, చిరునామా-2: నెం. 8-12-96/ఎస్/245 మరియు 246, శ్రీ రమణ కాలనీ, బైరామల్‌గూడ, ఖర్మాన్‌ఘాట్, సరూర్ నగర్, రంగారెడ్డి-500059, 9030825555. **4) టి. నరసింహ, తండ్రి: టి. బాలయ్య,** వయస్సు: 53 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 1-5-21/1, వి.వి. నగర్, హబ్సిగూడ, వీధి నెం. 8, హైదరాబాద్-500013, బి/ఓ: "మెస్సర్స్ భగవతి ట్రేడర్స్" యొక్క యజమాని, నెం. 1-2-70, గుంజ్. భువనగిరి, యాదాద్రి-భువనగిరి-508116. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 44,81,938/- | రుణము మొత్తం రూ. 25,00,000/- |

సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: **BSRBGTF2303290009** - స్థిరాస్తి వివరణ షెడ్యూల్ "ఎ": యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 688/ఎ & 688/ఎఎ లలో 741.00 చ॥గ॥లు దానికి సమానమైన 619.79 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంలు. 109 & 110 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** పొరుగువారి భూమి, **పడమర వైపు:** 30" అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 108, **దక్షిణం వైపు:** ప్లాట్ నెం. 111.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 07.01.2025, — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ & భువనగిరి — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# చదువుకోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది

- నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు విద్యార్థులు క్రమపద్ధతిన కృషి చేయాలి
- ఎన్ఆర్ఐ, సహారా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, సైకిల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం, జనవరి 08( నినాదం న్యూస్):** సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ సేవలు అందించే వారే శాశ్వతంగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సహారా మినిస్ట్రీ, తానా పౌండేషన్ సహకారంతో డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాలుగు లక్షల విలువ చేసే 8 ల్యాప్‌టాప్‌లు, 4 సైకిల్స్, ద్వివాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రఘునాథపాలెం కేజీబీవి విద్యార్థులకు అవసరమైన 20వేల రూపాయిలతో సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమని అన్నారు. ఖమ్మం అంటే సేవకు ప్రతిరూపంగా దాతలు ముందుకు వస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. సమాజంలో మనం చేసిన సేవే శాశ్వతంగా గుర్తుంటుందని తెలిపారు. సమాజం కోసం పనిచేసే వారికి విలువ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సహాయం చేసే ఆలోచనతో ఉండాలని, మన గ్రామాలను, జిల్లాను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చేయాల్సిన పనులు క్రమ పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు తాము ఎదుగుతూ, తోటి వారికి చేయతనిచ్చే గొప్ప మనసు కలవారని ఇలాంటి జిల్లాల్లో కలెక్టర్ గా పని చేయడం తనకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. విద్యార్థులు మనతోపాటు మన స్నేహితులు కూడా బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివితేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని ఆయుధాలుగా మలుచుకుని అద్భుతాలను సాధించే దిశగా విద్యార్థులు ప్రయాణించాలని ఆకాంక్షించారు. సహారా మినిస్ట్రీస్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్, తానా ఫౌండేషన్, రోటరీ వంటి సంస్థలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నాయని వారు అందించే సహాయాలను అందిపుచ్చుకొని లక్ష్యాలను చేదించేలా కష్టపడి మంచి జీవితంలోకి అడుగు పెట్టాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని సంస్థలు అందించే లాప్ టాప్ లను జీవితపు పురోగమనానికి ఉపయోగించుకోవాలని సూచించారు. సహారా మినిస్ట్రీస్ అధ్యక్షులు లాల్ బహుదూర్ శాస్త్రి మాట్లాడుతూలి విదేశాలలో సేవలందిస్తున్న సంస్థలు స్థానికంగా తమ సంస్థ కలిసి పని చేయడం ఈ ప్రాంత విద్యార్థులకు కలిసి వచ్చే అంశమని దాతలు అందించే సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తం, మునుకుంట్ల సుబ్బారావు, మానసిక శిక్షకులు రాణా ప్రతాప్ నున్న కృష్ణప్రియ, తుళ్లూరి నిర్మల, దొడ్డపనేని కృష్ణారావు, వాసిరెడ్డి అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

- ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో 25 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు
- రైతు బీమా క్లెయిమ్‌లు సకాలంలో పూర్తి చేయాలి
- ఎరువుల కొరత ఎక్కడ రాకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 8(నినాదం న్యూస్):** జిల్లాలోని రైతుల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, రైతు భీమా, ఎరువుల లభ్యత, క్రాప్ బుకింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ప్రతి క్లస్టర్ పరిధిలో రైతు భీమా క్రింద వచ్చిన క్లెయిమ్, ఎల్.ఐ.సి. కు సమర్పించిన క్లెయిమ్, చెల్లింపులు ఆలస్యానికి కారణాలు, వాటిని ఎలా సరి చేస్తారు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రైతు బీమా క్రింద 420 దరఖాస్తులు వస్తే వ్యవసాయ శాఖ నుంచి 347 దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించడం జరిగిందని, 311 రైతు కుటుంబాలకు సహాయం క్లెయిమ్ సొమ్ము అందిందని, 36 పురోగతిలో ఉన్నాయని అన్నారు.జిల్లాలో 73 రైతు బీమా దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించకపోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్ లతో సమన్వయం చేసుకుంటూ డెత్ సర్టిఫికెట్ లు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతు మరణించిన సమయంలో దుఖంతో ఉండే రైతు కుటుంబాన్ని కొంత ఆదుకునే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తుందని, నిర్ణిత సమయంలో రైతులకు తప్పనిసరిగా చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. వ్యవసాయ అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, రైతులు అందించిన దరఖాస్తులలో ఏవైనా డాక్యుమెంట్ లేకపోతే మనమే వాటిని సమకూర్చే మార్గం తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో క్లస్టర్ లలో పెండింగ్ రైతు భీమా దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి వచ్చే సమావేశం నాటికి పెండింగ్ ఉండకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పని చేయాలని, రైతులతో సంబంధాలు పెంచుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పనితీరు మెరుగుపరిచేందుకు మండల వ్యవసాయ అధికారులు సహకారం అందించాలని అన్నారు. క్రాప్ బుకింగ్ సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట అధికంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఎక్కడా ఎరువుల కొరత లేదని, ఎక్కడైనా తప్పుడు ప్రచారాలు వస్తే వెంటనే దానిని ఖండిస్తూ సంబంధిత అధికారులు వివరణ జారీ చేయాలని అన్నారు.జిల్లాలోని పెద్ద రైతులను, స్థానిక నాయకుల ను గుర్తించి వారికి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తూ ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని అన్నారు. గత సమావేశంలో ప్రతి క్లస్టర్ కు 10 ఎకరాల ఆయిల్ పామ్ సాగు డిడి కట్టించాలని లక్ష్యం నిర్దేశించామని, దాని ప్రగతిపై కలెక్టర్ చర్చించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తదుపరి సమావేశం నాటికి క్లస్టర్ పరిధిలో నూతనంగా 25 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా డీడీలు కట్టించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మిర్చి ధరలు తగ్గిన నేపథ్యంలో ఆ పంట స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఆయిల్ పామ్ పంట సాగు వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో చేపట్టిన క్రాప్ బుకింగ్, రైతు బీమా, ఆయిల్ పామ్ పంట సాగు బుకింగ్ పక్కగా జరగాలని అన్నారు. జనవరి నెలలో మన జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాలలో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో సన్న రకం వడ్లకు బోనస్ విజయవంతంగా అందించేందుకు కృషి చేసిన వ్యవసాయ విస్తరణ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సీజన్ లో పక్కాగా దాన్యం కొనుగోలు జరిగిందని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సిబ్బందిపై ఉన్న నమ్మకంతోనే కొత్త కొత్త కార్యక్రమాలు చేస్తూ రైతుల జీవన పరిస్థితులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.89 కోట్ల గంజాయి కాల్చివేత..



**ఖమ్మం, జనవరి08( నినాదం న్యూస్):** ఖమ్మం జి ల్లాలోని మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 71 కేసుల్లో పట్టుబ డిన 757 కేజీల గంజాయిని బుధవారం కాల్చివేశారు. కాల్చివేసిన గంజాయి విలువ రూ.1.89 కోట్లు ఉంటుందాని అంచనావేశారు. ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు ఖమ్మం 2, వైరా, సింగరేణి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు నాగేందార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలతోపాటు అసిస్టెంట్ కమిషనర్ జి . గణేష్‌లు ఈ కాల్చివేత కార్యక్రమంలో పాల్గోన్నారు.

## రైతులకు కలుపు నివారణపై అధికారుల సూచనలు



**ఖమ్మం, జనవరి08( నినాదం న్యూస్):** కదుపు నివారణ పై రైతులకు మండల పలు వ్యవసాయ అధికారి పలు సూచనలు చేశారు. బుధవారం రఘునాథపాలెం మండలం పాపటపల్లి రెవిన్యూ గ్రామంలో వెదజలిన వరి అదేవిధంగా నాటుపెట్టిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి కే ఉమామహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా రైతులకు కలుపు నివారణలో సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నాటిన 20 రోజులలోపు కౌన్సిలర్ యాక్టివ్ మరియు నామిని గోల్డ్ అనే కలుపు మందులను పిచికారి చేసుకొని కలుపుకొని సమర్థవంతంగా నివారించుకోవాలి.

# అక్రమ కేసులకు, అరెస్టులకు భయపడం

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం, జనవరి08( నినాదం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తలసేమియా వ్యాధి బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మరియు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఖమ్మం జిల్లాలోని మండల నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేయాలనే ఆలచన మంచిదని, ఆ ఆలోచన చేసి శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు.మనసున్న మారాజు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. జైళ్ళకు కానీ కేసులకు భయపడే పార్టీ కాదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేసులకు, లాఠీలకు, తూటాలకు భయపడి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఉద్యమంతోనే తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చామని, తెలంగాణ తీసుకొచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పార్టీ ఉందన్నారు.రాబోవు రోజులలో కందాల ఉపేందర్ రెడ్డి ని మరలా శాసనసభ్యులు గా ప్రజలు ఆశీర్వదిస్తారని వారు పేర్కొంటూ, జిల్లా పార్టీ తరఫున కందాల ఉపేందర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, మాజీ జెడ్పిటిసి వర ప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మరియు నాయకులు ఆసిఫ్ పాషా, మరికంటి రేణు బాబు, జానకి రాములు, సంజీవరెడ్డి, కృష్ణారావు, లక్ష్మణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వం

- కార్పొరేట్ల కోసమే నల్ల చట్టాలు
- జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను విరమింపజేయాలి
- రైతు సంఘం ఆందోళనలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం




**ఖమ్మం, జనవరి08( నినాదం న్యూస్):** వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే దిశగా పాలన సాగిస్తున్న మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన సబ్సిడీలను – ఎత్తివేయడంతో పాటు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని ప్రయత్నిస్తుందన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పంటలకు మద్దతు ధర ప్రకటించాలని 44 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను ప్రభుత్వం ఉపసంహరింపజేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు వెంకటాయపాలెం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ వ్యవసాయ –రంగానికి సంబంధించి మూడు నల్ల చట్టాలను తీసుకు వచ్చిందని సుదీర్ఘ కాలం పాటు భారతదేశ రైతాంగం సాగించిన బహుముఖ పోరాటాలతో తాత్కాలికంగా మూడు నల్ల చట్టాల అమలును ఉపసంహరించుకుందన్నారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తులకు –సంబంధించి కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని ప్రకటించేందుకు హామీ ఇచ్చిందని కాని మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దొడ్డిదారిన నల్ల చట్టాల అమలుకు పూనుకుంటుందని హేమంతరావు తెలిపారు. వ్యవసాయ రంగానికి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని ప్రకటించడంలో విఫలమైందన్నారు. జాతీయ సంస్థలను, జాతి సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు అప్పగించే పనిలో ఉందని ఆయన స్పష్టం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన తెలిపారు. నల్ల చట్టాల రద్దు, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం అమలు కోసం 44 రోజులుగా దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను ఉపసంహరింపజేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని వెంటనే ప్రకటించాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం ప్రకటించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని ఆయన తెలిపారు. అనంతరం డిమాండ్స్ కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడికంటి –వెంకటరెడ్డి, రామ్మూర్తి, తాటి వెంకటేశ్వరరావు, జాగర్లమూడి రంజిత్ కుమార్, పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, కూచిపూడి రవి, –ఏనుగు గాంధీ, రైతు సంఘం నాయకులు యడ్లపల్లి శంకరయ్య, నల్లమోతు నర్సింహారావు, శ్రావణ్, మల్లికార్జున్, ఆనందరావు, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్‌గా ప్రముఖ న్యాయవాది కె.కవిత శ్రీ రెడ్డి



**ఖమ్మం, జనవరి08( నినాదం న్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొప్పుల కవిత శ్రీ రెడ్డిని సంస్థ నేషనల్ చైర్మన్ స్వామి కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్‌గా నియమించారు. గతంలో కవిత శ్రీ రెడ్డి చేసిన సేవలను గుర్తించి వారికి ఈ అవకాశం ఇచ్చినట్లుగా సంస్థ నేషనల్ స్వామి తెలిపారు. తనను నమ్మి, సంస్థలో కీలక భాధ్యతలు అప్పగించినందుకు స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, వచ్చే నెల నుంచి జిల్లాల వారీగా కమిటీలు వేస్తామని, వినియోగదారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతులను చేస్తామని నూతనంగా ఎన్నుకోబడ్డ కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ కవిత శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

## పోలీసుల పనితీరుపై క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం న్యూస్):** నిజామాబాద్ పోలీస్ కమీషరేటు పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు ఫిర్యాదు దారుల సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటున్నారో ఈ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ తెలిపారు. ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదుదారుల అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను డీజీపీ కార్యాలయం నుంచి ప్రారంభమౌతుందన్నారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఫిర్యాదుదారుల నుంచి అభిప్రాయసేకరణ గురువారం ప్రారంభమౌతుందని ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం క్యూఆర్ కోడ్ పోస్టర్లను జనం రద్దీగా ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆళ్లపల్లి, జనవరి 8 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫేడర్షన్ టిపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను బుధవారం మండల పరిధిలోని అనంతోగు ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో విద్యాశాఖ అధికారి ఎంఈఓ కొమరం శాంతారావు, టిపిటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యా ప్రమాణాలుపెంపొందించు టకు కృషి చేయాలన్నారు.దేశ భవిష్యత్ రూపు దిద్దేది తరగతి గది అన్నారు. విద్యార్థుల చదువుల విషయం లో ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు కీలకపాత్ర పోషించాలన్నారు. టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మాట్లాడుతూ.. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటిడిఏ భద్రాచలం పరిధిలోగల ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలకు స్కావెంజర్స్ ను నియమించాలని వివిధ రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి. సిపియస్ విధానం రద్దు చేసి ఓపియస్ విధానం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించటంతో పాటు పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించెందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు బానోత్ భోజ్య, ఈసం ముత్తయ్య, బిక్షమయ్య, లాలయ్య, రామయ్య, రామకృష్ణ,రవి, బిక్షమయ్య,నారాయణ,సంపత్,రాజా, భద్రు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా శ్రీనాథ్ ఎన్నిక



**ఆళ్లపల్లి, జనవరి 8 (నినాదం న్యూస్):** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్లో బుధవారం ఆళ్లపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వాసం శ్రీనాథ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుంచం అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాసం శ్రీకాంత్, దారా అశోక్, భరత్, రవి, పాయం సూరయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

- బి.జే.పి నాయకులు పోలీసుల మధ్య తోపులాట
- బి.జే.పి నాయకుల అరెస్టు, టూటౌన్‌కు తరలింపు



**ఖమ్మం, జనవరి08 (నినాదం న్యూస్):** బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా ఖమ్మం నగరంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా బయలు దేరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించగా మయూరి సెంటర్‌లో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు బిజెపి నాయకులు మధ్య తోపులాట జరిగింది. బిజెపి నాయకులు కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకొని బిజెపి నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి బిజెపి నాయకుల తలలు పగలగొట్టి రక్తం వచ్చే విధంగా కొట్టినటువంటి కాంగ్రెస్ గుండాలను కఠినంగా శిక్షించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి అనటానికి ఇదొక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్ నాయక్, రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈదుల వీరభద్రం, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలు మరి వెంకట్, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు తాజనోత్ భద్రం, జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ నారాయణ యాదవ్, వీరవల్లి రాజేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, ఖమ్మం వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, ఖమ్మం 3 టౌన్ ప్రధాన కార్యదర్శిలు అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, నాయకులు వల్లాల రమేష్, కొప్పు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ




**మహాముత్తారం, జనవరి 08 (నినాదం న్యూస్):** పీఆర్టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలండర్, టేబుల్ క్యాలండర్లను తహసీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పీఆర్టీయూ టీఎస్ మండల,జిల్లా, రాష్ట్ర బాధ్యులతో కలిసి వారు ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యల పరిష్కారంలో పిఆర్టియు ముందంజలో ఉండి ఎన్నో జీఓలు తెచ్చిన ఘనత వారికే దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ములుగుపల్లి ఉన్నత పాఠశాల, మీనాజి పేట ఉన్నత పాఠశాల, కస్తూరిబా విద్యాలయం, మహాముత్తారం ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలపెగడ పల్లి, మాదారం మోడల్ స్కూల్ దొబ్బల పాడులలో కూడా క్యాలండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు భూక్యా రవి నాయక్, అజ్మీరా రవీందర్, రాష్ట్ర అసోసియేటేడ్ అధ్యక్షులు కుసుమ కృష్ణ మోహన్, కామిడి సతీష్ రెడ్డి, సంతోష్ బాబు, ఉపాధ్యక్షులు కడారి జయ మధుకర్ రావు, పల్నాటి సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాజేంద్ర ప్రసాద్, పాపయ్య, రమేష్, జ్యోతి, హన్మంతు, గీతా రెడ్డి, కట్ల సతీష్ రెడ్డి, రాజబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

## కమలాపురంలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు



**మంగపేట, జనవరి 08 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని కమలాపురం గ్రామంలో పలు దుకాణాలలో మంగపేట పోలీసులు స్పెషలిస్ట్ డాగ్ స్క్వాడ్ తో బుధవారం ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపేట సెకండ్ ఎస్ఐ ఎం.సురేష్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి ప్రమాదకర మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా వాటి అమ్మకాలకు అనువైనవిగా అనుమానించే పలు పాన్ షాపులు, కిరాణా దుకాణాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. యువతను పెడత్రోవ పట్టించి కుటుంబాలను చిన్నాభిన్నం చేసే మత్తు పదార్థాలను అమ్మితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలకు సంబంధించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులుకు తెలపాలని వ్యాపారస్తులకు సూచించారు . ఈ తనిఖీల్లో ప్రోహిబిషన్ ఎస్సైలు మహేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్‌ను రద్దుచేయాలి



**మంగపేట, జనవరి 08 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని అకినేపల్లి మల్లారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేసి తమ బిడ్డలకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం అకినేపల్లి మల్లారం ప్రాథమికోన్నత పాఠశాల ఎదుట గ్రామ ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన అకినేపల్లి మల్లారం పాఠశాలలో పనిచేయడానికి ఇష్ట పడని కొంత మంది ఉపాధ్యాయులు తమకు అనుకూలమైన ప్రాంతంలో పనిచేయడానికి అక్రమ డిప్యూటేషన్లు పొందారని ఆరోపించారు. ఉపాధ్యాయులు తమకు ఇష్టం వచ్చినట్లు డిప్యుటేషన్ పై వెళితే తమ పిల్లలకు చదువులు ఎవరు చెబుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు అక్రమ డిప్యూటేషన్లు శాపంగా మారాయని, చదువుల్లో తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి అకినేపల్లి మల్లారం ప్రాథమికోన్నత పాఠశాల నుండి డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను రద్దుచేసి తమ పిల్లల చదువులు సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరి 7లోగా వర్గీకరణ అమలు చేయాలే

- వేయి గొంతులు..లక్ష డప్పులు మహప్రదర్శనకు తరలిరావాలి
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి



**మహాముత్తారం, జనవరి 08(నినాదంన్యూస్):** ఎస్సీ రిజర్వేషన్‌లోబాగంగా ఏబీసీడీ వర్గీకరణను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ఫిబ్రవరి 7లోగా వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి మాదిగ అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని యామన్‌పల్లి కూడలిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా, మండలం నాయకులు, కవులు కళాకారుల బృందం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం చేస్తూ రోజులు గడుపుతోందని, ఫిబ్రవరి 7లోగా ఏబీసీడీ వర్గీకరణ చేయాలని, లేని పక్షంలో ఫిబ్రవరి 7న నిర్వహించే వేయి గొంతులు లక్షడప్పులు మహా ప్రదర్శన రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ భవిష్యత్ లేకుండ చేస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సూచనల మేరకు హైదరాబాద్‌లో ఫిబ్రవరి 07న జరగబోయే మహా ప్రదర్శన సభకు ప్రతి ఇంటికి తాళం వేసి బారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొల్లి బాపన్న మాదిగ, గాజుల బిక్షపతి మాదిగ, నోముల సీనన్న మాదిగ, మహాముత్తారం మండలం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుపాక లచ్చయ్య మాదిగ, మండల అధ్యక్షుడు పంగ రాజయ్య మాదిగ, ఎంఎస్పీ మండల అద్యక్షుడు పుల్యాల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి పంగ చందు మాదిగ, ఎంఎస్పీ మండల ప్రధగానకార్యదర్శి మంద శ్రీను మాదిగ, పంగ దేవేందర్ మాదిగతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం
- హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. బుధవారం లష్కర్ బజార్ ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కిచెన్ షెడ్, తాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సరిపడు భోజనం అందించడం జరుగుతుందా అని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఉమను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెతో నిలిచిన బియ్యం సరఫరా

- సమ్మె బాట పట్టిన హమాలీ కార్మికులు
- ప్రతినెల 1వ తారీఖున పంపిణీ కావలసిన రేషన్
- పండుగ సమీపిస్తున్న పంపిణీ కానీ బియ్యం
- గత ఎనిమిది రోజులగా హమాలీల నిరసన దీక్ష
- బియ్యం సరఫరా జరిగేలా చూడాలని కోరుతున్న ప్రజలు



**కోదాడ, జనవరి 8 (నినాదం న్యూస్):** పౌర సరఫరాల గోదాంలో పని చేసే హమాలీ కార్మికులు ఈనెల 2 నుంచి సమ్మె బాట పట్టారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలు, గురుకుల పాఠశాలలకు బియ్యం సరఫరా నిలిచిపోయింది. గోదాములో చేసే కార్మికులు బియ్యాన్ని ఎగుమతి, దిగుమతి చేస్తారు. ప్రస్తుతం కార్మికులు సమ్మె చేపట్టడంతో రేషనుకాణాలకు జనవరిలో పంపిణీ చేసే బియ్యం సరఫరా కాలేదు. పలు దుకాణాలకు బియ్యం సరఫరా చేసిన వాటి వివరాలు అంతర్జాలంలో నమోదు చేయకపోవడంతో పంపిణీ నిలిచిపోయింది. 8వ తేదీ వచ్చినా బియ్యం ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు.. పండుగల సమయంలోనూ సకాలంలో బియ్యం అందజేయడంలో జాప్యం పట్ల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల ఏదో ఒక సాకు చెబుతూ నెలాఖరు దాకా బియ్యం పంపిణీ చేయడం లేదని అసహనానికి గురవుతున్నారు.

**ఎం ఎల్ ఎస్ పాయింట్ల నిరసన దీక్షలు ...**

ఏనిమిదిరోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎం ఎల్ ఎస్ పాయింట్ల వద్ద హమాలీలు నిరసన దీక్షలు చేస్తున్నారు. ఎగుమతి దిగుమతి చార్జీలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సి ఉంటుంది. పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని హమాలీలు అంటున్నారు. 2024 అక్టోబర్ లో కార్మిక సంఘాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు కూలి రేట్ల విషయమై చర్చించారు. కుదిరిన ఒప్పందం ప్రకారం కూలి రేట్ల పెంపు అమలు చేయకపోవడం అన్యాయం అంటూ నిరసన దీక్షలు చేస్తున్నారు. గతంలో బస్తాకు గోదాముల వద్ద లోడ్ చేయడంతో పాటు రేషన్ దుకాణాల వద్ద దిగుమతి చేసేందుకు 26 రూపాయలు చెల్లించేవారు. చర్చల ఫలితంగా 29 రూపాయలకు పెంచుతూ నిర్ణయించారు. నిర్ణయించిన ప్రకారం జనవరి 2024 నుండి పెంచిన కూలీ రేట్ల ను అమలు చేస్తామని నేటికీ అమలు చేయకపోవడంతో సమ్మె బాట పట్టారు. మండల లెవెల్ స్టాక్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మెతో బియ్యం సరఫరా నిలిచిపోవడంతో అధికారులు **సంప్రదింపులు జరిపేందుకు చర్యలు** తీసుకుంటున్నారు. సమ్మెను విరమింప చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. హమాలీలు పెంచిన కూలీ రేట్లకు సంబంధించి వెంటనే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వారు చేస్తున్న సమ్మెకు వివిధ పార్టీల నాయకులు, కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. దీక్షా శిబిరాల్లో నాయకులు కార్మికులకు సంఘీభావం తెలుపుతున్నారు.

**హమాలీల నిరసనతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు...**

ప్రతినెల మొదటి వారంలో విద్యాసంస్థలకు, రేషన్ దుకాణాలకు, అంగన్వాడి కేంద్రాలకు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం సరఫరా చేస్తారు. నిర్ణయించిన సమయంలోపు బియ్యం సరఫరా చేయకపోతే విద్యార్థులకు ఆహారం అందించటం కష్టమవుతుంది. ఒక్కొక్క మండల లెవెల్ స్టాక్ పాయింట్ల వద్ద 50 నుండి 60 వరకు హమాలీలు పనిచేస్తుంటారు. ఒక్కొక్క మండల లెవెల్ స్టాక్ పాయింట్ల నుండి ఏడు నుంచి పదివేల క్వింటాళ్ల బియ్యం ప్రతినెల ఎగుమతి దిగుమతి జరుగుతుంది. వందల సంఖ్యలో హమాలీలు పనిచేస్తుంటారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచిన కూలీ రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని హమాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని కూలీరేట్లతో నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు.

**మూతపడ్డ గోదాములు...**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ, పెద్దవూర, నిడమనూరు, నాంపల్లి, చండూరు, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్, గోదాములు మూతపడ్డాయి.

## ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- పూనెం రాంచందర్




**వెంకటాపురం(నూగూరు ), జనవరి 08(నినాదం న్యూస్) :**మండల కేంద్రంలోని స్థానిక కాఫెడ్ మైదానం లో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు ఆదివాసీ చట్టలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టి బి ఎస్ రాష్ట్రా అధ్యక్షుడు పూనెం రాంచందర్ హాజరైయ్యారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్దంగ 5 , 6వ షెడ్యూల్ ఆదివాసులకు కల్పించిన హక్కులను పాలక ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలి అని ప్రతి ఒక్కరు ఆదివాసి హక్కులు చట్టాలు పై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు సదస్సు ను ముందుగా ఆదివాసి పోరాట యోధులకు వాసం లక్ష్మయ్య గొంది శేషగిరిరావు గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు అనంతరం ఆదివాసి హక్కులు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు ఆదివాసీల హక్కులు చట్టాలపై ఆదివాసీ యువతకు వివరించి ప్రతి ఆదివాసి యువతీ యువకులు ఆదివాసి సమాజంపై హక్కులు చట్టాల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే పాలక ప్రభుత్వాలు ఆదివాసులకు చేసే మోసాన్ని తెలుసుకొని ఆదివాసి ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆయన అన్నారు భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు 5 ,6 షెడ్యూల్లో కల్పించినటువంటి హక్కులను పాలక ప్రభుత్వాలు అమలు పరచకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అధికారులు ఐటిడిఏ పిఓ జిల్లా కలెక్టర్ లు ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు జరిగే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు 1 / 59 1 /70 ఎల్ టి ఆర్ భూ బదలాయింపు నిషేధిత చట్టాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉల్లంఘన జరుగుతున్నదని దీనికి ప్రధాన కారణం బాధ్యత వహించాలని ఆయన అన్నారు ఆదివాసీలు గొరిల్లా లాంటి ఉద్యమ పోరాటాలు చేసి సాధించిన చట్టాలను ఉల్లంఘన జరుగుతుంటే ఆదివాసి ప్రజలు చైతన్యవంతులై వాటిని కాపాడుకోవాల్సినటువంటి అవసరం ఉందని హితవు పలికారు ఈ కార్యక్రమం లో పూనెం మునేశ్వరరావు ములుగు జిల్లా కన్వీనర్ చింత సోమరాజు తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తాటి నరసింహారావు సీనియర్ నాయకులు తాటి లక్ష్మణ్ మండల అధ్యక్షులు కోరం ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి పూనెం నాగరాజ్ మండల ఉపాధ్యక్షులు మద్ద నర్సింలు వాజేడు మండల అధ్యక్షులు మడకం గణేష్ వాజేడు మండల ప్రధాన కార్యదర్శి కారం సందీప్ వాజేడు మండల ఉపాధ్యక్షులు గుర్రం సాయి మండల కార్యదర్శి పూణే ఉషారాణి గుడ్డే స్వరూప ఇరుప లక్ష్మి వాసం రాధ పూనెం సాయి చరణ్ పపవన్ కుమార్ జజ్జరి మల్లయ్య యాలం సుధాకర్ మడకం సమ్మయ్య పోడం రాజేష్ మండల కార్యదర్శి వాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలు అభినందనీయులు

**-జాయింట్ కలెక్టర్, జె. శ్రీనివాస్**



**చింతపల్లి, జనవరి 8 (నినాదం న్యూస్) :** డిండి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన నిర్వాసితులను జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్ అభినందించారు.డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మర్రిగూడ మండలం శివన్న గూడ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన భూనిర్వాసితులకు మండల కేంద్రంలోని 154 వ సర్వే నెంబర్ లో ప్లాట్ల పంపిణీ చేయడానికి మండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళి గార్డెన్స్ లో బుధవారం డ్రా తీసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడానికి సహకరిస్తున్న నర్సిరెడ్డి గూడెం గ్రామ ప్రజలను అభినందించారు. జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు అభివృద్ధి చెందడానికి నిర్మిస్తున్న డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా శివన్న గూడెం రిజర్వాయర్ నిర్మాణానికి తమ ఇండ్లు భూములను త్యాగం చేసిన నర్సిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు అభినందనీయులని ఆయన అన్నారు. భూ నిర్వాసితులకు మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో సమకూర్చడం జరుగుతుందని ఆయన అన్నారు. నర్సిరెడ్డిగూడెం గ్రామ నిర్వాసితుల కోరిక మేరకు కాలనీలో ఆలయాల నిర్మాణం కూడా చేపట్టుతామని ఆయన తెలిపారు. త్వరలో టెండర్లు వేసి నిర్మాణాలను ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆర్డిఓ రమణారెడ్డి తో కలిసి 289 మంది లబ్ధిదారుల పేర్లను డ్రా ద్వారా తీసి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇ ఇ. రాములు నాయక్, చింతపల్లి, మర్రిగూడ ,తహసిల్దార్లు రమాకాంత్ శర్మ, శ్రీనివాస్,డి ఇ ఇ. ఖాసిమ్, ఏ ఇ. రఘు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సునిత, రామారావు, సర్వేయర్ రతన్ లాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**నర్సంపేట, జనవరి 8(నినాదం ):** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు.పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్టీ,ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చోరవ చూపించాలని వివరించారు.నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దన్నారు.సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని పేర్కొన్నారు.క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి ఏసీపీ కార్యాలయము ప్రాంగాణంలో మొక్కలను నాటారు.

ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఈ. ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసిపి కిరణ్ కుమార్ ,నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి రమణ, చంద్రమోహన్, ఎస్.ఐ లు అరుణ్ కుమార్, రవి , మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



**నూతనకల్ జనవరి 8 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని సోమ్లు తండా గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన గుగులోతు ద్వాలి(105).. ఐదు తరాలను చూసింది. మిత ఆహారమే ఇన్ని రోజులు బ్రతకడానికి కారణం అని అతని పెద్ద కొడుకు గుగులోతు గోలియా నాయక్ తెలిపారు. ఈమె భర్త వాచ్య నాయక్ 22 ఏళ్ల క్రితం మృతి చెందినట్లు తెలిపారు. ఈమెకు నలుగురు కొడుకులు, ఐదుగురు కూతుళ్ళ,21 మంది మనవళ్ళ, 22 మునిమనవళ్ల ఉన్నట్లు తెలిపారు.

## వరంగల్‌లో మెడికల్ షాపుపై డ్రగ్స్ కంట్రోల్ టీం దాడులు

**- యజమానిపై కేసు.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు**



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** ప్రభుత్వం నిషేధించిన మందును విక్రయిస్తున్నట్లుగా సమాచారం రావడంతో డ్రగ్స్ కంట్రోల్ టీం, ఔషధ నియంత్రణ అధికారులు బుధవారం సాయంత్రం వరంగల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలోని గుడ్ హెల్త్ మందుల షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం నిషేధించిన మత్తు కలిగించే టాబ్లెట్లను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యువతకు విక్రయిస్తునట్లుగా అధికారులు నిర్ధారించి సదరు మందుల షాపు నుండి నిషేధిత టాబ్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మందుల షాపు యజమానిని అదుపులోకి తదుపరి దర్యాప్తు కోసం ఇంతేజార్ గంజ్ పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్ఐ శివ కేశవులు, వరంగల్ డ్రగ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ అరవింద్ కుమార్, ఆర్ఎస్ ఐ పూర్ణతో పాటు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పాల్గొన్నారు.

## మోసగాడి ఆట కట్టించిన పోలీసులు

**-మంత్రి పిఏ అంటూ...హల్ చల్ చేసిన వ్యక్తి అరెస్ట్**

**-మాయమాటలతో చెప్పి డబ్బులు వసూలు**

**-ఏడు క్రిమినల్ కేసులు నమోదు**



**కోదాడ,జనవరి 8 (నినాదం న్యూస్):** మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పిఏ అంటూ హల్చల్ చేసిన వ్యక్తిని కోదాడ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం డిఎస్పి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.... మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన పంది యాదగిరి (24) హైదరాబాదు లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నట్లుగా తెలిపారు. సుమారు 6 నెలల క్రితం ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ కు ఫోన్ నెంబర్స్ గూగుల్ సెర్చ్ నుండి తీసుకొని వారికి ఫోన్ చేసి సమస్యలు పరిష్కరిస్తానని మాయమాటలు చెప్పి వారి వద్ద డబ్బులు వసూలు చేసేవాడని,. డబ్బులు ఇవ్వని వాళ్ళని బూతులు తిట్టి సెక్స్ వల్ గా వేధిస్తుండేవాడు అని తెలిపారు. కోదాడ ఐసిడిఎస్ సూపర్వైజర్ కోట సూర్య కళ సెల్ నెంబర్ ను గూగుల్ నందు తీసుకొని ఫోన్ చేసి తాను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ నరేష్ రెడ్డిని చెప్పి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తదుపరి ఆమెను లైంగికంగా వేధింపులకు గురి చేశాడన్నారు. హుజూర్నగర్, మేళ్లచెరువు నూతనకల్ నేరేడుచర్ల, పరిగి పోలీ స్టేషన్లో పరిధిలో పనిచేస్తున్న అంగనవాడి సూపర్వైజర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ను కూడా వేధించేవాడని, ఈ విషయమై పలు పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు అయినట్లుగా తెలిపా రు. బుధ వారం ఉదయం సమయంలో నిందితుడు బస్సులో విజయవాడ వెళుతున్నట్లు సమాచారం మేరకు కోదాడ టౌన్ సిఐ రాము ఆధ్వర్యంలో కోదాడ టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి పంది యాదిగిరిని అదుపులో తీసుకొని విచారించగా నేరాలను అంగీకరించాడని డిఎస్పీ తెలిపారు. నిందితుడు వద్ద ఒక మొబైల్ స్వాధీనం చేసుకొని 7 క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## మహా పడిపూజ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న గోపాల్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం, ఇరుముడి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి,నాగరాజ్ యాదవ్,12వ డివిజన్ సీనియర్ నాయకులు,యువ నాయకులు,అయ్యప్ప స్వామి మాలధారులు,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భళా-గణితమేళా

- ఎంఈఓ విజయరామారావు



**కొడంగల్, జనవరి 8 (నినాదం న్యూస్) :** దుద్యాల మండల స్థాయి గణితమేళా కార్యక్రమాన్ని ఆమండల ఎంఈఓ విజయరామారావు, ట్రైనీ ఎస్సై లు బాలకృష్ణ, రాహుల్ లు ప్రారంభించారు.విద్యార్థులు తయారు వివిధ నమూనాలు పరిశీలించిన ఎంఈఓ, ట్రైనీ ఎస్సై లు విద్యార్థులను అభినందించారు. గణితమేళా వంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకత ను వెలికితీస్తాయని,తార్కిక,మేధా, జ్ఞాన సముపార్జన నకు ఉపకరిస్తాయనీ అన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.రవీందర్ గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేణుగోపాల్, నరేందర్, మల్లప్ప, శంకరప్ప,లు మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు.

## వీబీఆర్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో రక్తదానం



**కొడంగల్, జనవరి 8 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని విబిఆర్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.జాతీయ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వి.భీమరాజు జన్మదినం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం లో పలువురు యువకులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం అందించారు. ఈసందర్భంగా తాండూరు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు వైద్యులు మాట్లాడుతూ, రక్తదానం చేయడం అంటే మరోప్రాణాన్ని బ్రతికించడం అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి పౌరుడు రక్తదానం చేయవచ్చని అన్నారు.వైద్యం అందించే సమయంలో రక్తం తక్కువగా ఉన్న పేషంట్లు రక్తం కోసం చాలా ఇబ్బందులు పడుతుటారనీ అలాంటి సమయంలో మీరిచ్చే ఉచిత రక్తదానం ఎంతో ఉపయోగపడంతుందనీ యువకు లకు సూచించారు.అనంతరం రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికేట్‌లు అందజేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం



**అల్వాల్, జనవరి 8 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అత్యంత ప్రాధానత్య కల్గిన మల్కాజ్గిరి నియోజకవర్గంనకు కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయింపులు పథకాలలో అర్హత ఉన్న సంఖ్యాపరంగా వెనుక బాటులో ఉందని తెలిపారు. మల్కాజిగిరి పరిధిలో గల డిగ్రీ కళాశాల అదనపు భవనల నిర్మాణం కొరకు, ఋషి నిధులు కావంటే సొంత స్థలం ఉండాలి అని తెలపడంతో కలెక్టర్ , గతంలో మేము ఇచ్చిన అభ్యర్థనలు ఆధారంగా ఉత్తర్వులు ఇది వరకే జారీ చేశామని త్వరలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని మంజూరు కానున్నాయని తెలిపినందుకు గాను ధన్యవాదాలు తెలిపారుమౌలాలి పారిశ్రామికవాడ అభివృద్ధి కొరకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని,అలాగే నియోజకవర్గ సమస్యలనే కాకుండా జిల్లా పరిదిలో ఉన్న ప్రధాన అంశాలు వ్యవసాయం, మహిళల సంక్షేమం, ఐసీడీఎస్, ఎంఎస్ ఎం ఈ స్వచ్ఛ భారత్, పెన్షన్లు, త్రాగునీటి సదుపాయాలు ఏర్పాటు, ఇళ్ల నిర్మాణం, అమృత్ 2.0 క్రింద పట్టణాభివృద్ధి చర్యలు పీఎంఆర్వై, ఆర్ యు బి. ఆర్ఓబి ల నిర్మాణ పనులు మరియు ఇతర అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిదిలో ఉన్న టిఆర్ఎస్ శాసన సభ్యులు, కార్పొరేటర్ల ముఖ్య నేతలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలో రాణించాలి

- షాబాద్ సీఐ కాంతా రెడ్డి, చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి




**చేవెళ్ల, జనవరి 08 (నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని షాబాద్ సీఐ కాంతా రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి లు అన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడా పోటీలను సిఐ కాంతారెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి సిఐ కాంతారెడ్డి, చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిలు మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి, శరీరదారుఢ్యానికి దోహదపడతాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.... క్రీడా పోటీలు నాలుగు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్వామి వివేకానంద జయంతి రోజున బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం

# దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి, జనవరి 8 (నినాదం న్యూస్) :** ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్‌లో ఫిబ్రవరి 01వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్ లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో భాగంగా నిర్వహించిన “దిశ” కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, అరికెపూడి గాంధీ హాజరై స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలు, చేపట్టవలసిన చర్యలపై చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో 10% మూసి బాధితులకు ప్రభుత్వం ఇస్తామని అంటున్నా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వచ్చి ఉండేందుకు వారు ముందుకు రావడం లేదు. కాబట్టి మిగిలి ఉన్న ప్లాట్ లలో కనీసం 10% స్థానికంగా ఉన్నవారికి కేటాయింపులు చేపట్టాలి.కుత్బుల్లాపూర్ లో వివిధ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద లబ్ధిదారులకు ఇల్లు అప్పగించాము, వారికి అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించలేదు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అంగన్ వాడి సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేషన్ షాపులను ఏర్పాటు చేయాలి అని సూచించారు. ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికంగా ఎటువంటి స్మశాన వాటికలు లేవు. ప్రభుత్వ స్థలాలలో (హిందూ, ముస్లిం, క్రిస్టియన్లతో పాటు ఇతరులకు) స్మశాన వాటికలకు స్థలాన్ని కేటాయించి అన్ని వసతులతో కూడిన స్మశాన వాటిక లను నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద అన్నీ మతాల వారికి అనుగుణంగా ప్రార్థన మందిరాలు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయించాలి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్లలోని నడిచే 33 స్వచ్ఛ ఆటోలలో 30 ఆటోలు పాడైపోవడంతో చెత్త తరలింపులో తీవ్ర జాప్యం జరగడంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుంది. గతంలో పారిశుద్ధ నిర్వహణలో ఎన్నో “స్వచ్ఛ్ అవార్డు”లను గెలుసుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నేడు ఇటువంటి పరిస్థితి నెలకొని ఉండడం బాధాకరం. వెంటనే ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలకు మందులను రంగారెడ్డి జిల్లా నుంచి తీసుకురావాలంటే రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతుంది. మందులను రంగారెడ్డి జిల్లా నుంచి కాకుండా మేడ్చల్ జిల్లా నుంచి సరఫరా చేసినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, బస్తీ దవాఖానాలకు వేగంగా మందులను అందజేయవచ్చు. కుత్బుల్లాపూర్ లోని హెచ్ఎంటి స్థలంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థల సేకరణ చేపట్టడం జరిగిందని, వెంటనే మెడికల్ కాలేజీ నిర్మాణంతోపాటు నర్సింగ్ కళాశాలను నిర్మించే పనులను ప్రారంభించాలి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లో, హెల్త్ సెంటర్లలో మౌలిక వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలను చేపట్టాలి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప, ప్రగతి నగర్ లోని 5వ, 32వ వార్డులను అంగన్ వాడి కేంద్రాలకు నూతన భవనాలను నిర్మించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని సెంటర్లలో అంగన్వాడి టీచర్లు, ఆయాల కొరత తీవ్రంగా ఉన్నందున నూతన నియామకాలు చేపట్టి అంగన్వాడీలలో సిబ్బంది కొరతను తగ్గించాలి. మధ్యాహ్న భోజనానికి వినియోగించే వంట సామాగ్రి కొరత కూడా తీవ్రంగా ఉన్నందున వంట సామాగ్రిని అందజేసినట్లయితే మధ్యాహ్న భోజన సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుంది. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని మహేశ్వరం, బాచుపల్లి అంగన్వాడి కేంద్రాలకు ఎటువంటి ప్రహరీ గోడ లేదు. టాయిలెట్లను కూడా నిర్మించకపోవడంతో విద్యార్థులతోపాటు సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాబట్టి వెంటనే ఈ అంగన్వాడి సెంటర్లలో ప్రహరీ గోడ, బాత్రూం నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి
- సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్



**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి మండల్ ఆఫీస్ వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ నాయకులు నరసింహ, ఎన్ ఎల్లమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, అనంతర కాలంలో మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుండా కార్మికులకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని పలు దఫాలుగా విన్నవిస్తూ నిరసనలు తెలియజేస్తున్నా , ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పోరాటం చేయటానికి కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులకు పని ప్రాధాన్యతను బట్టి నిర్ణయించిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి శ్రీను, లక్ష్మి, వెంకటి, కే లక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

- ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్
- జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ జనవరి 8 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ వేడుకలు డిపో మేనేజర్ ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ రోడ్డు భద్రతా మారోత్సవ వేడుకల సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్లు వారి విధి నిర్వహణ సమయంలో మానసిక ఆందోళనలు, కుటుంబ సమస్యలు ఆలోచించకుండా ప్రశాంతంగా టాపిక్ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహిస్తే ప్రమాదాలు నిర్వహించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారిస్తే విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులతో పాటు అందులో ప్రయాణించే ప్రయాణికులంతా సురక్షితంగా వారి నివాసాలకు చేరుకుని కుటుంబంతో ఆనందంగా జీవిస్తారని పేర్కొన్నారు. సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలంటే బస్సు నడిపే డ్రైవరు పూర్తి జాగ్రత్తతో నడపడంతో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను, ఓవర్టేక్ చేస్తున్న వాహనాల తీరును గమనిస్తూ తమ బస్సులను నడిపించాలని సూచించారు. తమ నడిపే వాహనాలను సురక్షితంగా ప్రమాదాలు జరగకుండా నడపడంతో ఉద్యోగులు, ప్రయాణికులు క్షేమంగా ఉండడంతోపాటు ఆర్టీసీ సంస్థ మరింత మనుగడ సాధిస్తుందని, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తుందని వివరించారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్ కండక్టర్ లతోపాటు సంస్థ లో పనిచేసే ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా సిఐ వివరించారు. అనంతరం డిపో మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జనవరి 1 నుండి 31వ తేదీ వరకు నెల రోజులపాటు నిరాటంకంగా సాగుతాయని తెలిపారు. జీడిమెట్ల ఆర్టీసీ డిపో లో పనిచేస్తున్న డ్రైవర్లు అందరూ ఎంతో జాగ్రత్తగా తమ విధులు నిర్వహించి రోడ్డు నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అప్పుడే ఆర్టీసీ సంస్థ మనుగడకు దోహదం చేసిన వారు అవుతారని వాపోయారు. ప్రతి డ్రైవర్ తాను విధులు నిర్వహిస్తున్న పూర్తి సమయాన్ని ప్రమాదాల నివారణ పై, సమస్త మనుగల పైనే దృష్టి సారించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడం వలన అమాయకుల ప్రాణాలను కాపాడడం తో పాటు ఆర్టీసీ సంస్థ అభ్యున్నతికి పాటుపడిన వారు అవుతారని ఈ సందర్భంగా డ్రైవర్ కండక్టర్లకు ఇతర ఉద్యోగులందరికీ డి ఎం ఆంజనేయులు వివరించారు. బస్సులను నేరుగా నడపడంతో పాటు రివర్స్ తీసుకునే సమయంలో అందులో పని చేస్తున్న కండక్టర్ డ్రైవర్ కు పూర్తి సహకారం అందించాలని, బస్సు వెనుక వైపున ఏమైనా వాహనాలు, మనుషులు కానీ ఉన్నాయా అనేది గమనించి బస్సును వెనుకకు వచ్చేలా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు ఆర్టీసీ డిపో అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్( ఏ ఎం టి) నీలమణి, ఎం ఎఫ్ సందీప్, ఇతర సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం సరికాదు

- ఎల్ హెచ్ పియస్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్యనాయక్



**కొడంగల్, జనవరి 8 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలో మారుమూల తాండాలలో ఉన్న ప్రభుత్వ ఏకోపాధ్యాయ పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఎల్ హెచ్ పియస్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్యనాయక్ ఆరోపించారు.బడికి వెళ్లిన ఉపాధ్యాయులు ఉదయం పూట పాఠశాల లో ఉండి మధ్యాహ్నం నుండి పలురకాల సమావేశాలలో పాల్గొంటూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ, దీనిపై విద్యాశాఖ నిఘాలోపమే కారణమంటూ ఆరోపించారు. ఇప్పటికైనా ఎప్పటికప్పుడు విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో శంకర్ నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల దర్శనంలో భాగంగా పంబానదిని చేరుకున్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నినాదం న్యూస్):** శబరిమల యాత్రలో శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ అనంతరం ఇరుముడి వేయించుకొని శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకొనుటకు బయలుదేరిన బిజెపి నేత గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి బుధవారం శబరిమలలోని పంపానదిని చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో గజేంద్ర బాబు గురు స్వామి, మల్లేష్ స్వామి, సాయి స్వామి, రంజిత్ కుమార్ స్వామి తదితరులు పాల్గొని పంబానదిలో పుణ్యస్నానాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొనుటకు పాదయాత్రలో గుట్టపైకి బయలుదేరారు.

## బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



**అల్వాల్, నవంబర్ 8 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అల్వాల్ సర్కిల్ నాయకుడు రాచూరి అనిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం , నిర్వహించారు.అల్వాల్ సర్కిల్ బిజెపి యువమోర్చా నాయకులు మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై అక్కడే ఉన్నటువంటి రాష్ట్ర నాయకుల పైన మరియు దళిత నాయకుల పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.రాజకీయ క్షేత్రంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమైనప్పటికీ ఇలాంటి భౌతికమైన దాడులను పిరికిపందల చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోసారి ఇలాంటి భౌతికమైన దాడులకు పాల్పడితే తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తున్నాం. ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్ , సంతోష్ గౌడ్ నియోజకవర్గ కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్ , అల్వాల్ డివిజన్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్ . వెంకటాపురం డివిజన్ అధ్యక్షులు ఆంటోనీ రవి కిరణ్ జిల్లా నాయకురాలు సుజాత , తూప్రాన్ లక్ష్మణ్, అరవింద్ రెడ్డి, సర్వేశ్వరరావు, రవి, రాకేష్, రాజు, భరత్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతిని దర్శించుకున్న శర్మ



**అల్వాల్, జనవరి 8(నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కనాజిగూడలో మా టీవీ శ్రీకరం శుభకరం వకంతం చంద్రమౌళి గురువు వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ సత్యనారాయణ శర్మతో కలిసి అభిషేకంలో పాల్గొన్నారు. ఈ ఆలయమును దర్శించుకోవడంలో తృప్తి చెందానని తరచూ స్వామివారిని దర్శించుకుంటానని తెలిపారు. భక్తులు అనేకమంది బుధవారం దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

- జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి
- ఓదెల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 8(నినాదం న్యూస్ ):** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తానని కరీంనగర్,ఆదిలాబాద్ -నిజామాబాదు,మెదక్ పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు... బుధవారం పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలో పలువురు పట్టబద్ధులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన నరేందర్ రెడ్డి కి కొలనూరు పెగడపల్లి వద్ద స్థానిక యువత బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు.అనంతరం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇతర దేశాలకు వలసలు వెళుతున్నారని నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తానని.. పేర్కొన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను పునరుద్ధరించి ఈ - లైబ్రరీగా మారుస్తానని వెల్లడించారు. గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు లేక నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్ని గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తారని అన్నారు.. ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్స్ స్కీమ్ తో పాటు 317 జి ఓ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా గెస్ట్ లెక్చరర్లు ,పార్ట్ టైం సిబ్బంది చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి మంత్లీ పే స్కెల్ అమలుకు కృషి చేస్తారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదలకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు టీచర్లకు హెల్త్ కార్డులతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు వారి యాజమాన్యాలతో మాట్లాడుతానని పేర్కొన్నారు. పట్ట బద్రుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని వారికి ఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు.. అదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తానని బీసీ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిలలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని అన్నారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు..ఈ కార్యక్రమంలో తానిపర్తి తిరుపతిరావు, ఎర్రం శెట్టి మునిందర్ , గీతాంజలి రాజేశం , బోడకుంట రాజేష్, అంకం రమేష్ , దొడ్డే శంకర్, వేముల కిరణ్ బ్రహ్మచారి హరికృష్ణ గౌడ్ శివ శ్రీకాంత్ గౌడ్ పుప్పాల రాజశేఖర్ ఎస్ఎల్ మూర్తి, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఆల్ ఫోర్స్ వి నరేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ పూజారులు సంప్రదాయ వస్త్రాలతో నరేందర్ రెడ్డిని సత్కరించారు.

### ఎంపీ నిధుల కేటాయింపు పట్ల

## హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం న్యూస్) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ అసెంబ్లీ పరిధి లోని నాలుగు మండలా లకు కేంద్ర ప్రభుత్వ నిధులను మంజూరు చేయడం పట్ల జమ్మికుంట బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈజీఎస్ నిధుల నుండి కరీంనగర్ పార్లమెంటు అన్ని మండల కేంద్రాలతో పాటు హుజురాబాద్ అసెంబ్లీ లోని నాలుగు మండలాలకు సుమారు 2 కోట్ల 76 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. మన జమ్మికుంట మండలంలోని 10 గ్రామాలలో రోడ్లు డ్రైనేజీల పని నిమిత్తం సుమారు 41 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం పట్ల ప్రజలు బిజెపి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఇంకా త్వరలో పెండింగ్ పనులు జాబితా తయారు చేసి మళ్లీ నిధులు మంజూరు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తెలిపారు.

## హెరిటేజ్ భవనం మల్టీ పర్పస్ పాఠశాలను కాపాడాలి

- మల్టీపర్పస్ పార్కు పనుల పరిశీలన
- నాణ్యతలో లోపాలున్నాయి ఇప్పటికైనా సరిదిద్దాలి
- కాంట్రాక్టర్ అధికారులకు పలు సూచనలు చేసిన సుడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 8(నినాదం న్యూస్):** స్మార్ట్ సిటీ పనులలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వాటా, రాష్ట్ర ప్రభుత్వ వాటా ధనం దాదాపు పదకొండు కోట్లతో పనులు చేపట్టిన మల్టీ పర్పస్ పార్కు పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్పొరేటర్లతో కలిసి పరి శీలించారు.నాణ్యతలో లోపా లున్నాయని ఇంకా అసంపూ ర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు అధికారులకు సూచించారు.ఎవరి ఒత్తిడి ఉన్నప్పటికీ నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని గతంలో చేసిన పొరపాట్లు చేస్తే చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో నడువదని చూస్తూ ఊరుకోమని కాంట్రాక్టర్ ను అధికారులను హెచ్చరించారు.హంపి తియెటర్ వెనక వారసత్వ కట్టడం మల్టీ పర్పస్ పాఠశాల దెబ్బతిని ఉందని దాన్ని కొంత తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సుడా చైర్మన్ వెంట కార్పోరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,భూమాగౌడ్,సరిల్ల ప్రసాద్ నాయకులు ఎండి తాజ్,ఆర్ష మల్లేశం,కాశెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పెద్దిగారి తిరుపతి,కుర్ర పోచయ్య,దన్న సింగ్,జక్కుల మల్లేశం,జీడి రమేష్, మీరాజ్,బషీర్,సుదర్శన్,ఎల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి,ఈఈ స్మార్ట్ సిటీ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళలను ప్రోత్సహించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జనవరి 8(నినాదం న్యూస్):** జానపద కళలను ప్రోత్సహిం చాలని, అందుకు భవిష్యత్తు తరాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవ వేడుకలు కళాభారతిలో బుధవారం జరి గాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, యేండ్ల తరబడి కళాకారులుగా ఉన్నవారు తమకున్న అపార అనుభవంతో భవిష్యత్తు తరాలకు కళను నేర్పించాలని అన్నారు. కళా రంగంలో భవిష్యత్తు తరాలను తయారు చేయాలన్నారు. ఇందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ప్రజలు కళలను ఆదరించాలని, జానపదాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు జానపద కళలను వీక్షించేలా చూడాలని సూచించారు. మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ జానపదం జీవించి ఉండాలంటే కొత్త తరం రావాలని ఆకాంక్షించారు. మిద్దె రాములు వంటి కళాకారులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచేది కళాకారులేనని అన్నారు. కళాకారులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం జానపద వృత్తిలో రాణించిన వారికి కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కారం, యువ పురస్కారాలు, బాల పురస్కారాలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాఖ్య అధ్యక్షులు సదానందం, తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షులు కృపాదానం, తాడూరి కరుణాకర్, వంగ సురేందర్ పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్ష పదవి ఎవరికో.?

- బరిలో పలువురు ఆశావాహులు
- అధిష్టానం మొగ్గు మాజీ జెడ్పిటిసి వైపే
- బరిలో నేను సైతం అంటున్న దొంతర వేన రమేష్ యాదవ్



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం న్యూస్) :** జమ్మికుంట బిజెపి మండల అధ్యక్ష పదవికి చాలామంది ఆశావహులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కానీ క్రమశిక్షణకు మారుపేరైన బిజెపి పార్టీ అధిష్టానం సరైన నాయకుడి కోసం అన్వేషిస్తున్నారు. ప్రస్తుతం అధిష్టానం మదిలో పలువురి పేర్లు ఉండగా ప్రధానంగా మాత్రం మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పేరు ప్రధమంగా వినబడుతుంది, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ విద్యావంతుడు కావడం ప్రజల్లో మంచి పేరు ఉండడం గతంలో జడ్పిటిసి గా పోటీ చేసి గెలుపొందడం ఆయనకు ఉన్న అదనపు అర్హతలు. దీనితో అధిష్టానం శ్రీరామ్ శ్యామ్ కు అవకాశం ఇస్తే బాగుంటుంది అని ఆలోచనలో ఉన్నట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరిన శ్రీరామ్ శ్యామ్ పార్టీ తనకు అప్పగించిన ప్రతి పనిని బాధ్యతతో చేస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా అధిష్టానం మెప్పు పొందడంతో ఆయనకే మండల అధ్యక్షుడు పదవి లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**-నేను సైతం అంటున్న రమేష్ యాదవ్..**

జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన దొంతరమైన రమేష్ యాదవ్ నేను సైతం మండల అధ్యక్షుడి బరిలో ఉన్నానని అధిష్టానం నాకు అవకాశం కల్పిస్తే పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని ఆయన తన ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో మాచనపల్లి ఉపసర్పంచిగా పనిచేసిన ఆయన స్వల్ప మెజార్టీతో ఎంపీటీసీ అభ్యర్థిగా ఓడిపోయాడు. అయినప్పటికీ బిజెపి పార్టీలో కొనసాగుతూ పార్టీ కోసం అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తూ ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు కొనసాగుతున్నారు. అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేస్తానని ఆయన అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. అధిష్టానం ఆలోచన ఏ విధంగా ఉందో మండలాధ్యక్ష పదవి ఎవరిని వరించనుందో వేచి చూడాల్సిందే.

## ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు అమానుషం

- హుజురాబాద్‌లో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసనలు
- బిజెపి ఎంపీ రమేష్ బిదురి దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ నేత వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి ఎంపి రమేష్ బిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజురాబాద్ పట్టణంలో ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీ రమేష్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సందర్భంగా ఎన్ఎస్యు ఐ నాయకులు మాట్లాడుతూ, ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి ఎంపీ రమేష్ చేసిన వ్యాఖ్యలు దారుణమని ఆయనను బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఒక మహిళ ఎంపీ పై బిజెపి ఎంపీ రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటుగా ఉన్నాయని బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతోనే అర్థం అవుతుందని ఎన్ ఎస్ సి యు ఐ నాయకులు ప్రశాంత్ యాదవ్ అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో ఏ ఒక్కసారి కూడా మహిళలను కించపరిచిన రోజులు లేవని బిజెపి ప్రభుత్వం మాత్రం మహిళలలో కించపరుస్తూ మహిళలపై అసభ్య పదజాలన్నీ ఉపయోగించి చరిత్ర సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం గౌరవము చిత్తశుద్ధి ఉన్న రమేష్ ను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో బిజెపి నాయకులను రోడ్లమీద తిరగనియ్యమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు అరవింద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి నాగరాజు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్ కుమార్ మండల వైస్ ప్రెసిడెంట్ రాజకుమార్ సందీప్ విష్ణు అరుణ్ కార్యదర్శి పంజాల రాజు నాయకులు టేకుల శ్రావణ్ సంపత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఖబర్దార్ బిజెపి పార్టీ నాయకుల్లారా

- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్



**జమ్మికుంట,జనవరి 8 (నినాదం న్యూస్):** వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి పార్టీ మాజీ ఎంపీ రమేష్ బీధురి, ప్రధాని మోడీ దిష్టిబొమ్మను హుజురాబాద్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం వచ్చాక మహిళల పట్ల,దళితుల పట్ల అనేక దాడులు జరిగాయని చట్ట సభలకు వెళ్లే నాయకులు ఒక మహిళా ఎంపీ అని చూడకుండా ఈవిధంగా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు? మహిళల పట్ల కించపరిచే విధంగా మాటలు.మాట్లాడడం దురదృష్టకరమని.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకపక్క మహిళలను మేము చాలా గౌరవిస్తామని. చెప్పుకుంటూ. మరోపక్క వారి పార్టీ నాయకులు మహిళలను అగౌరవపరిచే మాటలు మాట్లాడుతున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు?ప్రియాంక గాంధీ కి వెంటనే బిజెపి పార్టీ మాజీ ఎంపీ రమేష్ బీదూరి క్షమాపణ చెప్పాలని. బిజెపి పార్టీ రమేష్ బీదూరిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని.. ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ పక్షాన. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బిజెపి పార్టీని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు , ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్ , మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్ , రేణుకుంట్ల సందీప్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బండ నవీన్ ,శనిగరం తరుణ్ కుమార్, మార్క సురేందర్ ,చిట్యాల రేవంత్ యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్ , నవీన్, నరేష్ , కొండ్ర నాగరాజు, మోరే అజయ్, నాగరాజు, వంశీ, అజిత్ , సంపత్ ,వినయ్ రాజేష్ ,చక్రి ,అన్వేష్ ,మధు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాయిజాన్ని అడ్డుకుంటాం



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గుండాయిజాన్ని బిజెపి కార్యకర్తలు అడ్డుకుంటారని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. నిన్న బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని సంపత్ రావు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు పిరికిపందల చర్య అని, ఇలాంటి దాడులకు బిజెపి కార్యకర్తలు భయపడరని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సంపత్ రావు మండిపడ్డాడు.నిన్న బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి దానికి నిదర్శనమని అన్నారు. ఎక్కడో ఎవరో ఏదో అన్నారని బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏదైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపవలసిన కాంగ్రెస్ నాయకులు రౌడీలు, గుండాల వలె ప్రవర్తించారని, సంపత్ రావు ఆక్రోషించారు. ఇలాంటి దాడులు మరోసారి పునరావృత్తమైతే కాంగ్రెస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సంపత్ రావు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన పట్టణ, మండల అధ్యక్షులకు సన్మానం





**జమ్మికుంట, జనవరి 8 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా నియమితులైన వీరమనేని పరుశురాం, జమ్మికుంట టౌన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుంకరి రమేష్ నీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం శాలు వాలతో ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో, ఇటీవల నూతనంగా మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగింది.అందులో భాగంగా జమ్మికుంట మండల పార్టీ అధ్యక్షులుగా వీరమనేని పరుశురాంని, జమ్మికుంట టౌన్ అధ్యక్షులు సుంకరి రమేష్ నీ నియమించిన సందర్భంగా జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సూచనలు, సలహాలతో జమ్మికుంట మండలంలో కాంగ్రెస్ పార్టీనీ పూర్వ వైభవం తీసుకురావాలని, నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషిచేయాలని అధ్యక్షులకు సూచించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, అరుణ్, ఇల్లందకుంట యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు, కారింగుల రాజేందర్ నాయకులు పాల్గొన్నారు.

## నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, జనవరి 8(నినాదం న్యూస్):** కరీంనగర్‌ను అభివృద్ధి చేయ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనన్నారు కరీంనగర్ శాసనసభ్యులు మాజీ మంత్రి గంగుల కమలాకర్. నగరం లోని 12వ డివిజన్ 16వ డివిజన్లో వారు పర్యటించారు. మొదటగా 12వ డివిజన్లోని వెంకటేశ్వర కాలని కి సంబం ధించిన కమాన్ ను ప్రారంభిం చారు. అనంతరం సాధారణ నిధులు 27 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ తోటరాములు తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డివిజన్లోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుల మధ్య పూలు జల్లుతూ.,డివిజన్లోకి ఆహ్వానించారు. పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమానంతరం. 16వ డివిజన్ చేరుకున్న ఎమ్మెల్యే స్థానిక డివిజన్లోని పద్మనగర్ జంక్షన్ వద్ద నూతనంగా చేపట్టనున్న ఐలాండ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ,మా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సీఎం అస్సూరెన్స్ నిధులకింద ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల చొప్పున సుమారు 350 కోట్లు నిధులను విడుదలచేసి. కరీంనగర్ ను అభివృద్ధి చేశారన్నారు.అదేవిధంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ ను అభివృద్ధి చేశామన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం అస్యూరెన్స్ నిధులను బంధు చేసిందని తద్వార కరీంనగర్లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అస్యురెన్స్ నిధులను విడుదల చేసి మధ్యలో ఆగిన పనులను పూర్తిచేయాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ సునీల్ రావు, నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు, తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాజకీయ అవగాహన చాలా అవసరం

- నేటి సమాజంలో రాజకీయ ,సామాజిక విషయాల పట్ల అవగాహన అవసరం
- ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం న్యూస్):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయునిపై ఉంటుందని ,పిల్లల భవిష్యత్తు బంగారు మయంగా మారాలంటే విద్యార్థి దశ నుండే పిల్లలకు రాజకీయ ,సామాజిక విషయాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ప్రాముఖ్యమని ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ అన్నారు .బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నమూనా అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికార ,విపక్షాలుగా విడిపోయి వివిధ అంశాలపై శాసనసభలో చర్చించిన మాదిరిగా విద్యార్థులు చర్చించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు .ప్రతిపక్ష నాయకుని హోదాలో విద్యార్థిని ముఖ్యమంత్రి పాత్ర పోషించిన విద్యార్థినికి సంధించిన ప్రశ్నలు పలువురిని ఆకట్టుకున్నాయి .ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మంత్రులు నిర్వహించే వివిధ శాఖలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు .అలాగే ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ప్రభుత్వాన్ని అసెంబ్లీ హాలులో ఎలా నిలదీయాలో ,ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపక్ష నాయకుల పాత్ర ఏమిటనేది అసెంబ్లీలో నిరూపించే విధంగా విద్యార్థులు తమ పాత్రను నిర్వర్తించడం గమనార్హం . ఇరుపాక్షాలను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై చర్చించడం , శాసనసభను సజావుగా నిర్వహించడంలో ఎలాంటి పాత్ర పోషించాలనే విధంగా స్పీకర్ తమ విధులను నిర్వర్తించి విద్యార్థులకు తెలియజేశారు .

## రోజూ పాలలో కుంకుమ పువ్వు కలిపి తాగితే

# ఇన్ని లాభాలు ఉన్నాయా..?



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగుతుంటారు. ఆయుర్వేద పరంగా చూస్తే కుంకుమ పువ్వు అనేక లాభాలను అందిస్తుంది. కనుకనే గర్భిణీలకు కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగమని చెబుతుంటారు. అయితే వాస్తవానికి కుంకుమ పువ్వు కలిపిన పాలను కేవలం గర్భిణీలే కాదు, ఎవరైనా సేవించవచ్చు. కుంకుమ పువ్వు గొప్ప ఔషధంగా పనిచేస్తుంది. అందువల్ల దీన్ని కలిపిన పాలను తాగితే ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కుంకుమ పువ్వులో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. కుంకుమ పువ్వును పోషకాలకు గనిగా చెప్పవచ్చు. ఈ క్రమంలోనే రోజూ రాత్రి కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

**గాఢ నిద్ర పడుతుంది..**

కుంకుమ పువ్వులో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇందులో క్రోసిన్‌తోపాటు సఫ్రనాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే ఆరోగ్యంగా ఉండవచ్చు. రోగాలు రాకుండా శరీరాన్ని రక్షించుకోవచ్చు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట ఈ పాలను తాగితే మనస్సు ప్రశాంతంగా మారుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు.

**గ్యాస్ సమస్యకు పరిష్కారం..**

చాలా మంది భోజనం చేసిన వెంటనే గ్యాస్ వస్తుందని వాపోతుంటారు. అయితే ఇందుకు కుంకుమ పువ్వు పాలను చక్కని పరిష్కారంగా చెప్పవచ్చు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కుంకుమ పువ్వు చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. రోజూ రాత్రి పూట కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. అయితే కుంకుమ పువ్వులోనూ క్యాల్షియం ఎక్కువగానే ఉంటుంది. అందువల్ల రెండింటినీ కలిపిన మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే శరీరానికి క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు రోజూ కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే త్వరగా కోలుకోవచ్చు. ఈ పాలను సేవించడం వల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. చలికాలంలో సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. కానీ కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. గొంతు, ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫం కరిగిపోతుంది. రోజూ పాలలో కలిపి తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## భోజనం చేశాక రోజూ వాము తినండి

### ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు..!



మనం రోజూ వంట చేసేందుకు అనేక రకాల దినుసులను ఉపయోగిస్తుంటాం. అనేక రకాల మసాలా దినుసులు మన ఆహారాల్లో రోజూ భాగం అవుతున్నాయి. వాటిల్లో వాము కూడా ఒకటి. ఇది ఘాటు వాసన, రుచిని కలిగి ఉంటుంది. దీన్ని వంటల్లో వేస్తుంటాం. ముఖ్యంగా పిండి వంటల్లో వామును ఎక్కువగా వాడుతుంటారు. అయితే భోజనం చేసిన అనంతరం రోజూ రెండు సార్లు చిటికెడు వామును తీసుకుని నమిలి మింగుతుండాలి. వామును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. వాము పలు అనారోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. భోజనం చేసిన అనంతరం వామును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చుని వైద్య నిపుణులు అంటున్నారు. వామును తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**అదిక బరువు తగ్గుతారు..**

భోజనం చేసిన అనంతరం వామును తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా రాత్రి పూట నిద్రించేటప్పుడు కూడా శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. దీంతో అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. రోజూ వామును తింటే బరువు సులభంగా తగ్గుతారు. అదేవిధంగా వామును తినడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌ల ఉత్పత్తికి వాము ఎంతగానో సహాయ పడుతుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలను వాము తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**జీర్ణ సమస్యలకు..**

వామును తింటే సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం సమస్య నుంచి బయట పడవచ్చు. పొట్టలో గ్యాస్ ఏర్పడడాన్ని వాము నివారిస్తుంది. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారికి వాము ఎంతో మేలు చేస్తుంది. అలాగే కడుపులో మంట నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఆమ్లాలు అతిగా ఉత్పత్తి కాకుండా చూస్తుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. అలాగే అసిడిటీ కారణంగా వచ్చే గుండెల్లో మంట సమస్య కూడా తగ్గుతుంది. వామును తింటే ఆకలి నియంత్రణలో ఉంటుంది. అతిగా ఆహారం సేవించకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతో క్యాలరీలు తగ్గుతాయి. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది. కనుక తరచూ వామును తింటుండాలి.

**ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..**

కడుపు నొప్పి నుంచి కూడా వాము తక్షణ ఉపశమనం అందిస్తుంది. పొట్టలో ఏ కారణం చేత అయినా నొప్పి వస్తే వెంటనే వామును తినాలి. దీంతో తక్షణమే ఉపశమనం పొందవచ్చు. సాధారణంగా చాలా మందికి అజీర్తి లేదా మలబద్దకం వల్ల పొట్టలో నొప్పిగా అనిపిస్తుంది. అలాంటి వారు వామును తింటే అన్ని సమస్యలకు ఒకేసారి చెక్ పెట్టవచ్చు. వామును తినడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. వాములో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో ఉండే క్రిములను నాశనం చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా వామును తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## చలికాలంలో..

# వేడివేడిగా!

అవని




చలికాలం.. వాతావరణం విభిన్నంగా ఉంటుంది. ఉదయాన్నే కమ్ముకునే పొగమంచు.. మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. అయితే.. ఆ ఆహ్లాదం వెనకే, అనారోగ్యమూ దాగి ఉంటుంది. చల్లని వాతావరణం.. శరీరానికి అనేక సమస్యలను తెచ్చి పెడుతుంది. అయితే, ఒక చిన్న చిట్కా ద్వారా.. ఇలాంటి ఎన్నో సమస్యలకు చెక్ పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే 'వేడినీరు తాగడం'.. నిత్యకృత్యంగా చేసుకోవాలని సూచిస్తున్నారు. శీతకాలంలో ఎదురయ్యే ప్రధాన సమస్యలు.. జలుబు, ముక్కుదిబ్బడ. ముఖ్యంగా, సైనసైటిస్ ఉన్నవారికి ఈ చల్లని వాతావరణం నరకమే! ఉదయాన్నే ఒక గ్లాసు వెచ్చని నీరు తాగితే.. జలుబు, సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతులో శ్లేష్మాన్ని కరిగించడంలో వేడినీరు సాయపడుతుంది. వేడినీటి నుంచి వచ్చే ఆవిరి.. సైనస్ వల్ల కలిగే ఒత్తిడిని తగ్గిస్తుంది. చలి తీవ్రత పెరిగితే.. శరీరంలో రక్తనాళాలు కుంచించుకుపోతాయి. ఫలితంగా.. శరీర అవయవాలకు రక్త సరఫరా మందగిస్తుంది. అయితే.. వేడినీళ్లు అద్భుతమైన వాసోడైలేటర్‌గా పనిచేస్తాయి. ఇవి రక్తనాళాలను విస్తరింపజేసి.. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. ఫలితంగా, గుండె ఆరోగ్యానికీ ప్రయోజనం చేకూరుతుంది. కండరాల నొప్పి నుంచీ ఉపశమనం కలుగుతుంది. చలికాలంలో కొందరిలో 'అచలాసియా కార్డియా' సమస్య కనిపిస్తుంది. అన్నవాహిక కండరాలపై ప్రభావం చూపే ఈ సమస్య వల్ల ఆహారం తీసుకోవడం, నీళ్లు తాగడం కూడా కష్టమైపోతుంది. అయితే.. అన్నవాహిక కండరాలను సడలించడంలో వేడినీరు సాయపడుతుంది. తద్వారా అచలాసియా లక్షణాలు తగ్గి.. ఆహారం, నీళ్లు మింగడం సులభం అవుతుంది. వేడినీటిని తాగడం.. జీర్ణవ్యవస్థకూ ప్రయోజనకరంగా ఉంటుంది. జీర్ణ అవయవాలకు రక్త ప్రవాహాన్ని ప్రేరేపిస్తుంది. వాటి పనితీరును మెరుగుపరుస్తుంది. వేడినీటిలో ఒక టీస్పూన్ నిమ్మరసం కలుపుకొని తాగితే.. ఆహారం త్వరగా విచ్ఛిన్నం అవుతుంది. శరీరం పోషకాలను మరింత సమర్థంగా గ్రహించేలా సాయపడుతుంది. మలబద్ధకం, కడుపుబ్బరం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. వేడినీళ్లు.. పేగులను ఉత్తేజపరుస్తాయి. వాటి కదలికలను ప్రోత్సహిస్తాయి. ఆహారాన్ని సమర్థంగా విచ్ఛిన్నం చేస్తాయి. ఫలితంగా.. మలబద్ధకం దూరమవుతుంది. చల్లని వాతావరణానికి ప్రతిస్పందనగా శరీరం వణుకుతుంది. అలాంటి సమయంలో వేడినీటిని తాగడం వల్ల.. శరీర అంతర్గత ఉష్ణోగ్రత పెరిగి.. వణుకు తగ్గుతుంది. చలికాలంలో చెమట ఎక్కువగా పట్టదు. దీంతో శరీరంలోని వ్యర్థాలు లోపలే ఉండిపోతాయి. వేడినీరు తాగడం వల్ల.. శరీరంలో అంతర్గత ఉష్ణోగ్రత పెరిగి చెమట బాగా పడుతుంది. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపించేస్తుంది. ఫలితంగా.. కాలేయం, మూత్రపిండాల పనితీరుకు భరోసా ఇస్తుంది.




# NINADAM MARKET

## కేంద్రం పండుగలాంటి వార్త.. 2026 కల్లా ఏఐతో ఉద్యోగావకాశాలు




మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సిఇఒ సత్య నాదెళ్ల బుధవారం దేశంలో అనేక భాగస్వామ్యాలను ప్రకటించారు. ఇందులో 5 లక్షల మందికి నైపుణ్యం కల్పించడానికి ప్రభుత్వానికి చెందిన 'ఇండియా మిషన్'తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన ఒక విభాగం అయిన ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అవగాహన ఒప్పందం,ని కొత్త ఆవిష్కరణలకు, దేశవ్యాప్తంగా వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంఓయూలో భాగంగా మైక్రోసాఫ్ట్, ఇండియా కలిసి 2026 నాటికి విద్యార్థులు, అధ్యాపకులు, డెవలపర్‌లు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలతో సహా 500,000 మందికి వ్యక్తులకు నైపుణ్యాన్నిఅందించనున్నారు. అలాగే 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఎన్నడూ లేని విధంగా 3 బిలియన్ డాలర్లును పెట్టుబడిగా పెడుతున్నందుకు సంతోషిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ పెట్టుబడి భారత్?లో ఏఐ ఆవిష్కరణలకు ఊతం ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ప్రాంతీయ విస్తరణకు పెద్దపీట వేస్తోందన్నారు. దేశంలో 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడం సంతోషంగా ఉందని, దేశంలోని నలుమూలలా క్లౌడ్ విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నామని, 20 వేలమందిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు గతంలోనే ప్రకటించామన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా వారు 20,000 మంది అధ్యాపకులకు ఫౌండేషన్ కోర్సులను అందించడానికి 10 రాష్ట్రాల్లోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు కేంద్రాలలో ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా ఏఐ స్కిల్స్?పై శిక్షణ ఇస్తామని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందు వరుసలో ఉంటారన్నారు. ఏఐ ఆవిష్కరణలలో భారత్ పురోగమిస్తోందని సత్య నాదెళ్ల అబిప్రాయపడ్డారు. ఇండియా మిషన్ ప్రయోజనాలను దేశంలోని ప్రతి మూలకు విస్తరించడానికి, సాంకేతికత, వనరులకు యాక్సెస్ చేయడానికి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి మేము సంతోషిస్తున్నామని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ అన్నారు. భారతదేశంలోని ప్రతి వ్యక్తి, సంస్థకు సాధికారత కల్పించాలనేది మైక్రోసాఫ్ట్ లక్ష్యమని చెప్పిన సత్య నాదెళ్ల .. భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందుంటారని, అందుకే, 2025 నాటికి 2 మిలియన్ల మందిని ఏఐ నిపుణులగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గతంలో 'అడ్వాంటేజ్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అనుకున్నదానికంటే ముందే ఆ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అదే కార్యక్రమం కింద 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్ అందించాలని లక్ష్యమని సత్యనాదెళ్ల వెల్లడించారు. కంపెనీ ఇప్పటికే 2.4 మిలియన్ల భారతీయులకు, సివిల్ సర్వేంట్లు, కళాశాల విద్యార్థులు, వికలాంగులు నైపుణ్యాలతో సాధికారత కల్పించింది. ఇటీవల మైక్రోసాఫ్ట్ చేత నియమించిన ఐడీసీ అధ్యయనం భారతదేశంలో వినియోగం 2023లో 63 శాతం నుండి 2024 నాటికి 72 శాతానికి పెరిగింది. మంగళవారం, మైక్రోసాఫ్ట్ కొత్త డేటా సెంటర్ల స్థాపనతో సహా వచ్చే రెండేళ్లలో భారతదేశంలో క్లౌడ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో 3 బిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను ఆయన ప్రకటించింది.

## వచ్చే బడ్జెట్‌లో ప్రతీ వ్యక్తికి ఆరోగ్య.. జీవిత బీమా పాలసీ ఉంటుందా?

ఇందుకోసం ప్రభుత్వం పక్కా ప్రణాళికను రూపొందించింది. ఇది 2025 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించబడవచ్చు. ప్రభుత్వం 2047 నాటికి సార్వత్రిక బీమా కవరేజీని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ప్రతి వ్యక్తికి హెల్త్ పాలసీ, జీవిత బీమా పాలసీ అందించాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని అర్థం. ఇందుకోసం ప్రభుత్వం 20247 లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే భారీ సంస్కరణలు చేపట్టాల్సి ఉంటుందని బీమా రంగ నిపుణులు అంటున్నారు.

**సెక్షన్ 80సీ పరిమితిని ప్రభుత్వం పెంచనుంది**

ఫిబ్రవరి 1, 2025న కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భారీ సంస్కరణలను ప్రకటించవచ్చని పీబీ ఫిన్‌టెక్ ప్రెసిడెంట్ రాజీవ్ గుప్తా తెలిపారు. ఆర్థికంగా సురక్షితమైన, బీమా చేయబడిన భారతదేశాన్ని సృష్టించడంలో ఈ కేంద్ర బడ్జెట్ చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ పరిమితి రూ.1.5 లక్షలు అని ఆయన తెలిపారు. దాదాపు 10 ఏళ్లుగా ఈ పరిమితిని పెంచలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ పరిమితి గణనీయంగా తగ్గుతోంది. దీన్ని వెంటనే పెంచాలి. సెక్షన్ 80సి పన్ను చెల్లింపుదారుల పన్ను భారాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా దీర్ఘకాలిక పొదుపులు, పెట్టుబడుల కోసం ప్రజలను ప్రోత్సహిస్తుందని పన్ను నిపుణులు అంటున్నారు. సెక్షన్




కింద అనేక పెట్టుబడి, పొదుపు ఎంపికలు ఉన్నాయి. వీటిలో క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, దీర్ఘకాలంలో భారీ ఫండ్ సృష్టించవచ్చు. పీపీఎఫ్ ఈఎల్ఎస్ఎఎల్ దీనికి ఉదాహరణలు. పెట్టుబడి కోసం ఉత్తమ ఎంపికలలో రెండూ చేర్చారు.

**లైఫ్ పాలసీపై మినహాయింపు**

టర్మ్ ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం ప్రత్యేక పన్ను మినహాయింపు వర్గాన్ని ప్రకటించవచ్చని గుప్తా చెప్పారు. దీంతో జీవిత బీమా కొనుగోలు పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుంది. ఇది కుటుంబ ఆర్థిక భద్రతకు భరోసా ఇస్తుంది. అయితే ప్రభుత్వానికి ఆదాయంలో స్వల్ప నష్టం వాటిల్లుతుంది. కానీ, ఇది కుటుంబాల ఆర్థిక భద్రతను పెంచుతుంది. దీంతో సంక్షేమ పథకాలపై ప్రజలు ఆధారపడడం తగ్గుతుంది. ఇది దీర్ఘకాలంలో ప్రభుత్వం తన ఆర్థిక లోటును తగ్గించుకోవడానికి సహాయపడుతుంది.

**హెల్త్ పాలసీపై పన్ను మినహాయింపును పెంచాలి**

ఆరోగ్య బీమా ప్రీమియంపై మినహాయింపు పరిమితిని పెంచాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుతం, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80డి ప్రకారం, 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు ప్రీమియంలో రూ. 25,000 వరకు మినహాయింపు పొందుతారు. 60 ఏళ్లు పైబడిన వారికి రూ.50,000 మినహాయింపు లభిస్తుంది. ప్రభుత్వం ఈ పరిమితిని పెంచాలని గుప్తా చెప్పారు. 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి, మినహాయింపు పరిమితి రూ. 50,000 ఉండాలి. 60 ఏళ్లు పైబడిన వారికి, మినహాయింపు పరిమితి రూ. 1 లక్ష ఉండాలంటున్నారు.

## ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పిన హెచ్‌డీఎఫ్‌సీ..




హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంపిక చేసిన లోన్ కాలపరిమితి కోసం తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్)లో 5 బేసిస్ పాయింట్ల (బీపీఎస్) వరకు తగ్గింపును ప్రకటించింది. జనవరి 7, 2025 నుంచిఈ సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ తాజాగా తగ్గింపు రుణంపై వడ్డీ అనేది 9.15 శాతం నుంచి 9.45 శాతం మధ్య ఉంటాయి. ఎంసీఎల్ఆర్‌లో ఈ తగ్గింపు రుణగ్రహీతలకు వారి రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్‌తో అనుసంధానించిన వ్యక్తిగత, వ్యాపార రుణాల వంటి ఫ్లోటింగ్ రేటు రుణాలపై ఈఎంఐ కూడా తగ్గుతాయని స్పష్టం చేస్తున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్‌ని 9.20 శాతం నుంచి 5 బీపీఎస్ తగ్గించి 9.15 శాతానికి సవరించింది. అయితే ఒక నెల, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేట్లు వరుసగా 9.20 శాతం నుంచి 9.30 శాతంగా ఉన్నాయి. ఆరు నెలలు, ఒక సంవత్సరం, మూడు సంవత్సరాల ఎంసీఎల్ఆర్ రేట్లు ఒక్కొక్కటి 5 బీపీఎస్ తగ్గించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంసీఎల్ఆర్‌తో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బెంచ్ మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (పీఎల్ఆర్) సంవత్సరానికి 17.95 శాతంగా ఉంది. నిర్దిష్ట రుణాలకు వర్తించే బేస్ రేటు 9.45 శాతానికి సెట్ చేశారు. అలాగే గృహ రుణాల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్)ని అనుసరిస్తుంది. ఇది పాలసీ రెపో రేటుతో అనుసంధానించి ఉంటుంది. ప్రస్తుత రెపో రేటు 6.50 శాతంగా ఉంది. అడ్జస్టబుల్ రేట్ హెరీమ్ లోన్స్ (ఏఆర్‌హెచ్ఎల్) వడ్డీ రేట్లు లోన్ వ్యవధిలో మారుతూ ఉంటాయి. బ్యాంకులు కొంత మందికి ప్రత్యేక గృహ రుణ రేట్లను ఆఫర్ చేస్తూ ఉంటారు. వీరికి రెపో రేటుతో పాటు 2.25 శాతం నుంచి 3.15 శాతం అదనపు మార్జిన్ ఆధారంగా వడ్డీ రేట్లను 8.75 శాతం నుంచి 9.65 శాతం మధ్య వడ్డీ రేటు ఉంటుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్ అనేది ఒక నిర్దిష్ట రుణానికి ఆర్థిక సంస్థ విధించే కనీస వడ్డీ రేటు అని అర్థం.

## గేమింగ్ లవర్స్‌కు గుడ్‌న్యూస్..

### మెంటల్ ఎక్కే ఫీచర్లతో హెచ్‌పీ నయా ల్యాప్‌టాప్ లాంచ్..!



ఇటీవల కాలంలో యువత ఎక్కువగా కంప్యూటర్ గేమింగ్‌ను ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా కంపెనీలు గేమింగ్ ల్యాప్‌టాప్‌లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ హెచ్‌పీ సూపర్ ఫీచర్లతో నయా గేమింగ్ ల్యాప్‌టాప్‌ను పరిచయం చేసింది. సీఈఎస్ 2025 ఈవెంట్‌లో ఈ ల్యాప్‌టాప్‌ను పరిచయం చేసింది. ఇటీవల లాస్ వెగాస్‌లో జరిగిన కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షో సీఈఎస్ 2025 ఈవెంట్‌లో హెచ్‌పీ ఓమెన్ మ్యాక్స్ 16 గేమింగ్ ల్యాప్‌టాప్‌ను హెచ్‌పీ ఆవిష్కరించింది . ఈ ల్యాప్‌టాప్ అత్యంత శక్తివంతమైన గేమింగ్ ల్యాప్‌టాప్‌గా ప్రచారం చేస్తున్నారు. ఈ ల్యాప్‌టాప్ ఇంటెల్ కోర్ అల్ట్రా 9 ప్రాసెసర్, నివిడా టాప్-ఆఫ్-ది-లైన్ జీఫోర్స్ ఆర్టీఎక్స్ 50 సిరీస్ జీయూయూ గ్రాఫిక్ కార్డుతో వస్తుంది. ఓమెన్ మ్యాక్స్ 16తో పాటు హెచ్‌పీ అంతర్నిర్మిత గూగుల్ టీవీతో వచ్చే ఓమెన్ 32 ఎక్స్ స్మార్ట్ గేమింగ్ మానిటర్‌ను లాంచ్ చేసింది. ఈ ల్యాప్‌టాప్, మానిటర్ అధునాత ఏఐ ఫీచర్లతో వస్తాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. హెచ్‌పీ ఓమెన్ మ్యాక్స్ 16 ధర 1,699 డాలర్లు (దాదాపు రూ. 1,46,000) నుంచి ప్రారంభమవుతుంది. రాబోయే నెలల్లో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. ఇది రెండు రంగులలో లభిస్తుంది. సిరామిక్ వైట్ షాడో బ్లాక్ కలర్స్‌లో అందుబాటులో ఉంటుంది. హెచ్‌పీ ఓమెన్ 32 ఎక్స్ స్మార్ట్ గేమింగ్ మానిటర్ ధరను 749.99 డాలర్లు (దాదాపు రూ. 64,000)గా ఉంది. ఏప్రిల్ నుంచి ఈ గేమింగ్ మానిటర్‌ను అధికారిక బ్రాండ్ వెబ్‌సైట్ నుంచి కొనుగోలు చేయవచ్చు. సాధారణంగా ల్యాప్‌టాప్స్‌లో గేమ్స్ అంటే అవి త్వరగా హీట్ అవుతూ ఉంటాయి. అందువల్ల ఆ వేడిని మెరుగ్గా నిర్వహించడం కోసం హెచ్‌పీ ఓమెన్ క్రయో కాంపౌండ్ అనే కొత్త మెటీరియల్‌ని ఈ ల్యాప్‌టాప్‌ను రూపొందించారు. టెంపెస్ట్ కూలింగ్ ప్రో ఆర్కిటెక్చర్, ఫ్యాన్ క్లీనర్ టెక్నాలజీ వల్ల ఓవర్ హీట్ సమస్య ఉండదు. కస్టమర్‌లు హెచ్‌పీ ఓమెన్ మ్యాక్స్ ద్వారా లైట్ బార్, హైపర్ ఎక్స్ ప్రేరేపిత లాటిస్-లెస్, పర్సనలైజ్డ్ ఆర్‌జీబీ కీబోర్డ్‌ను ఎంచుకోవచ్చు అలాగే హెచ్‌పీ తన కొత్త 32 ఎక్స్ స్మార్ట్ గేమింగ్ మానిటర్ 144 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 4కే స్క్రీన్‌ను అందిస్తుంది. ఇది కన్సోల్‌లు, ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, పెరిఫెరల్స్, ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లకు మద్దతు ఇస్తుంది. ఈ మానిటర్ అంతర్నిర్మిత గూగుల్ టీవీతో అందుబాటులోకి తీసుకొచ్చిన తమ మొదటి ఉత్పత్తి అని కంపెనీ పేర్కొంది. ఈ మానిటర్ ఎక్స్‌టర్నల్ హార్డ్‌వేర్ లేదా సాఫ్ట్‌వేర్ అవసరం లేకుండా నాలుగు ప్లాట్‌ఫారమ్‌ల వరకు డిస్‌ప్లే నుంచి డైరెక్ట్ స్ట్రీమింగ్‌ను కూడా అనుమతిస్తుంది.


## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



పెద్దపల్లి, జనవరి 08(నినాదం న్యూస్): జిల్లాలో విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు త్వరితగతిన దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు,హస్టల్స్ మరమ్మత్తు పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని జూనియర్,కళాశాల డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ ఫార్మసీ,మొదలగు వివిధ కళాశాలలో చదివే విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలను త్వరితగతిన తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల ను పూర్తి స్థాయిలో వెంటనే సమర్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ తో మాట్లాడి గత సంవత్సరం కంటే 20% అదనంగా స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు,సంక్షేమ హాస్టల్స్ లో చేపట్టిన మరమ్మత్తు పనులను ఈ.ఈ.పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా బీ.సి. అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించిన ఈవీఎస్ ఎన్జీవో ఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్



8ఇంక్లైన్ కాలనీ, జనవరి 08, నినాదం న్యూస్: ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర గిరిజన ప్రాంత బిడ్డల మన్నెలలను పొందిన జర్నలిస్టు ముఖేష్ ను కాంట్రాక్టర్లు కిడ్నాప్ చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము, గిరిజన ప్రాంతాలలో పుట్టిన, చదువుకోని సమాజం కోసం భాధ్యత గల జర్నలిస్టు గా మఖేష్ చంద్రకార్ అనేక ప్రజా సమస్యలపై రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, అంశాలను వెల్లడిస్తూ తన పాత్రికేయ వృత్తిని నిర్వహించిన వ్యక్తి అని దండకారణ్యంలో 120 కోట్లు రోడ్డు నిర్మాణం లో కోట్లు రూపాయలు ప్రక్క దారి పట్టాయని, నాణ్యత ప్రమాణాలు పై సుదీర్ఘ వార్తలు రాసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పాపానికి కాంట్రాక్టు కిడ్నాప్ చేసి హత్య చేయడాని తీవ్రంగా ఖండిస్తూ, ఈ విషాద సంఘటనలో ముఖేష్ చంద్రకార్ కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, జర్నలిస్టులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. జర్నలిస్టుల రక్షణ చట్టం కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసురావాలని , వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాల పై వుంది అని తెలియజేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.. ఇట్టి కార్యక్రమాలో సాగంటి శంకర్, యాదగిరి తిరుపతి, మారెలి చిన్న రాజిరెడ్డి, మాడిపలి సాగర్,ఆరెలి ప్రశాత్ గౌడ్, కిశోర్ , అశోక్, శేఖర్ అన్న, శ్రీనివాస్,తిరుపతి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## బ్రాహ్మణ సంఘ భవనానికి భూమి పూజ
### -ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి,జనవరి 08 (నినాదం న్యూస్): పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డులో ఎస్.డి.ఎఫ్ నిధులు రూ.10 లక్షల తో బ్రాహ్మణ సంఘం భవనానికి పండితులతో మరియు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావుని పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, కౌన్సిలర్ పాగాల సోని శ్రీకాంత్, పట్టణ కౌన్సిలర్లు నూగిళ్ళ మల్లయ్య, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్,ధన్యాయక దామోదర్ రావు,నల్లజి తిరుమల్ రావు,దేవరకొండ రాజు,బ్రాహ్మణులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యున్ని సన్మానించిన గ్రామస్తులు



ని జనవరి 8( నినాదం న్యూస్): మంథని మండలం మైదుపల్లి గ్రామ మాజీ గ్రామ సర్పంచ్ తమ్మిశెట్టి కవిత రమేష్, గ్రామస్తులతో కలిసి ఆర్ఎంపి వైద్యుడు మొగిలిని బుధవారం ఘనంగా శాలువాతో సన్మా నించి సత్కరించారు. గత 20 సంవత్సరాలుగా గ్రామలపల్లి గ్రామంలో వైద్య సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్న మొగిలి వైద్య వృత్తిని ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెట్ల రాజేశం, సోమారపు రమేష్, ఈసంపల్లి శ్రీనివాస్, లైశెట్టి శ్రీధర్, రాహుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గురుకులాలను సద్వినియోగం చేసుకోండి
### -ప్రిన్సిపాల్ శ్రీనాథ్



మంథని టౌన్ జనవరి 08 (నినాదం న్యూస్): గురుకులాలను సద్వినియోగంచేసుకోగా రని మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాలకు 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపుదరఖాస్తులుచేసుకోవాలి,,దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కుల సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని ఆయన వివరించారు. గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన తెలిపారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం

- ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు
- పెద్దపల్లి ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో డీఈఐసి సెంటర్ ఏర్పాటు
- దివ్యాంగులు గుర్తింపు క్యాంపు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తాం
- ఉపకరణాలను స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్







పెద్దపల్లి, జనవరి 8(నినాదం న్యూస్): దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసామని,ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్ లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదల సమస్యలను గుర్తించేందుకు మన పెద్దపల్లి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందించేందుకు నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక నిర్ధారణ క్యాంపు నిర్వహించామని, మన పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 190 మంది దివ్యాంగులను ఎంపిక చేసామని, వారికి నేడు అవసరమైన పరికరాలను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరోమారు నిర్ధారణ క్యాంపు నిర్వహించి మిగిలిన దివ్యాంగులకు కూడా ఉపకరణాలు అందించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని, గతంలో కంటే ఔట్ పేషెంట్ సంఖ్య, ప్రసవాల సంఖ్య, వివిధ శస్త్రచికిత్సల సంఖ్య పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయంగా పెరిగిందని, దీనికి కృషి చేసిన కలెక్టర్ కు, సంబంధిత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని వంద పడకలకు విస్తరిస్తున్నామని, నెలాఖరు నాటికి టెండర్ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజలు ఆసుపత్రులలో డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రస్తుతం మన ప్రభుత్వాసుపత్రులలో అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని వీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, మార్కెట్ కమిటీ వైస్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటుకు కృషి చేస్తా






- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే
- 45 రోజులు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

సుల్తానాబాద్, జనవరి 08 (నినాదం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మ ధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీ ఇచ్చారు. బుధవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూ నియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే తన సొం త ఖర్చులతో45 రోజుల పాటునిర్వహించే మధ్యా హ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత వి ద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తన వం తు సహకారం కృషి ఉంటుందని అన్నారు. గ్రామీ ణ ప్రాంతం నుంచి ఉదయం పూట కాలేజీకి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం క ల్పంగా మారిందని అధికారులు తన దృష్టికి తీసు కువచ్చారని, ఇందుకు తాను ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టానని వివరించారు. ఈ కాలేజ్ పూర్వ విద్యా ర్థిగా తాను ఈ స్థాయికి ఎదగడం ఎంతో సంతోషం గా ఉందని,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ప్రభు త్వ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లేం దుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సుల్తానా బాద్ కాలేజ్ అభివృద్ధిలో భాగంగా హై స్కూల్ వి భాగం కు నూతన భవనాన్ని నిర్మించనున్నట్టు చె ప్పారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు సన్నద్ధం అయ్యే స్టూడెంట్స్ కు అవసరమైనపుస్తకాలనుఅందిస్తా నని చెప్పారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించేందు కు విద్యార్థులు కష్టపడి చదవాలని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడ ల్ అధికారి కల్పన, మున్సిపల్ వైస్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమ త కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీం దర్, ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు దామోదర్ రావు, దున్నపోతుల రాజయ్య,కుమార్ కిషోర్,అమిరిశెట్టి రాజ లింగం, తిరుపతి, చిలుక సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రేయింగ్ డ్రోన్ పై అవగాహన సదస్సు



పెద్దపల్లి రూరల్ జనవరి 08 (నినాదం న్యూస్): ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో బుధవారం పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి సహకారం తో సౌత్ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో (యూఏవి) స్ప్రేయింగ్ డ్రోన్ వారితో సుల్తాన్ పూర్ గ్రామ రైతులకు వరిలో ఆరు-తడి వ్యవసాయం మరియు స్ప్రేయింగ్ డ్రోన్ వాడుకపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సౌ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండీ సూరజ్ తేజ పోట్లపల్లి పాల్గొని రైతులకు వరి పంటలో మిథేన్ అనే విష వాయువు,సల్ఫర్ డయాక్సైడ్ పై తెలిపారు. రైతులు ఆరు-తడి పద్ధతి ద్వారా వ్యవసాయం చెయ్యాలని,దానివల్ల రైతులకు నీరు ఆదా,తెగుళ్లు,వేరు కుళ్ళు తెగుళ్లు తగ్గడం,భూసారం,దిగుబడి పెరగడం, డ్రోన్ వాడకం వల్ల కలిగే లాభం, రైతులకు తక్కువ ఖర్చు తో డ్రోన్ సపోర్ట్.వివిధ లాభాలపై తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో డ్రోన్ యు.వి.ఎ.టెక్ కంపెనీ ఎండీ మౌళిక్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ,వరిలో రైతులు ఎరువు వాడకం,పెస్టిసైడ్ వాడకం వల్ల వచ్చే కూలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పని ముట్లు వాడకం ఎంతో ఉపయోగం,రైతులకు తక్కువ ఖర్చు,తక్కువ శ్రమతో,స్ప్రేయింగ్ డ్రోన్ తో ఫర్టిలైజర్ స్ప్రే చేసుకొని,శ్రమ, ఖర్చు ఆదా చేసుకోండి.సౌ అండ్ రీప్ కంపెనీ తో కలసి పనిచేయడానికి ముందుకు వచ్చామని,కావున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఈఓ గణేష్ మాట్లాడుతూ మిథేన్ విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్,వాయు తగ్గించే ఉద్దేశ్యంతో రైతులకు ఆరు-తడి వ్యవసాయం గురించి రైతుల దగ్గరకు ఎగ్జిక్యూటివ్స్ అందరు మీ పొలంలోకి వచ్చి మీకు ఆరు-తడి వ్యవసాయం పైన తగిన సలహా-సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మీకు వరి పొలంలో ఏదైనా సందేహాలకు ఎగ్జిక్యూటివ్ తో మమ్మల్ని సంప్రదిస్తే సంబంధిత అధికారులతో చర్చించి సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్ రావు,ఐతరాజ్ పల్లి మాజీ ఎంపీటీసీ,యు.ఎ.వి.డ్రోన్ కంపెనీ ప్రతినిధులు,సౌ అండ్ రీప్ కంపెనీ సీఓఓ మురళీధర్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లు వెంకటరమణ,వశిష్ట కుమార్,జిల్లా కోఆర్డినేటర్ స్వప్న, హేమంత్,ప్రత్యూష, మరియు ఎగ్జిక్యూటివ్ లు,రైతులు పాల్గొన్నారు.

# మల్లన్న బ్రహ్మోత్సవాలకు రండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేసిన మంత్రి సురేఖ
- స్వామివారి తీర్థప్రసాదాలను అందించిన ఆలయ ఈవో, అర్చకులు



వరంగల్ బ్యూరో, నినాదం ( నినాదం న్యూస్ ) : హన్మకొండ జిల్లా ఐనవోలు మండలకేంద్రంలో జనవరి 13 నుంచి అంగరంగ వైభవంగా జరిగే మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, సిబ్బంది స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, శేష వస్త్రాలతో సత్కరించారు. అర్చకులు రేవంత్ రెడ్డికి వేదాశీర్వచనం అందించారు. జానపదుల జాతరగా ఖ్యాతికెక్కిన ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాల వైభవాన్ని, దేవాలయ చారిత్రక నేపథ్యాన్ని, ఆలయ ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది, అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. అంతకుముందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చకులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లో మంత్రి కొండా సురేఖను వారి నివాసంలో కలిసి మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఆలయ సిబ్బంది మంత్రి గారికి మల్లికార్జున స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో మంత్రి సురేఖకు వివరించారు. జనవరి 13 నుంచి ఉగాది పర్వదినం వరకు వైభవోపేతంగా నిర్వహించే మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ, పోలీస్, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఆర్టీసీ తదితర శాఖలు చేపడుతున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని సూచించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేసిన ఏరియా జీఎం



8 ఇంక్లైన్ కాలనీ, జనవరి 08, నినాదం న్యూస్: జీఎం ఛాంబర్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య సింగరేణి సంస్థ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను విడుదల చేసి ఉద్యోగులకు అందజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్ ను విడుదల చేసిన అనంతరం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపి మన ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించి ఏరియా ను ముందు వరుసలో నిలపాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా అధికారులు, సంఘం అధ్యక్షులు ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, ఎస్ ఓ టు జీఎం ఎం.రాముడు, డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ మరియు ఏఐటీయుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## చావు అంచుల నుంచి సురక్షితంగా బయటపడ్డ మహిళ



పెద్దపల్లి రూరల్ జనవరి 08 నినాదం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యూటర్న్ అయ్యే క్రమంలో లారీ కిందికి టీ.వీ.ఎస్. చాంప్ దూసుకెళ్లడంతో,మహిళ లారీ టైర్ కింద ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో ఆ మహిళకు ఎలాంటి గాయాలు జరగకుండానే సురక్షితంగా బయటపడింది. పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామానికి చెందిన తిరుపతి లక్ష్మీ దంపతులు కరీంనగర్ వెళ్లేందుకు టీవీఎస్ చాంప్ పై బయలుదేరారు. బస్టాండ్ వెళ్లే క్రమంలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సిగ్నల్ పడడంతో అక్కడే ఆగారు. సిగ్నల్ మా అవడంతో యూటర్న్ తీసుకునే క్రమంలో వెనుకంల వస్తున్న లారీ తాకడంతో ఒక్కసారిగా లారీ టైర్ కిందికి ఆ మహిళ దూసుకెళ్లింది. స్థానికులు అందరూ ఒక్కసారిగా ఆ మహిళ మృతి చెందిందని అనుకున్నారు. మహిళకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా బయటపడడంతో స్థానికులంతా ఊపిరి పీల్చుకున్నారు.

## రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలి
### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, జనవరి 08 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుం చి కాల్వ శ్రీరాంపూర్ రోడ్డు విస్తరణ పనులు త్వర గా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్ట ర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సు ల్తానాబాద్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష... మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టెపల్లి వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశా ల, ఆసుపత్రి, ఆర్&బి శాఖకు సంబంధించిన స్థల ర కు సంబంధించి వారికి సమా చారం అందించి వెంటనే తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలని కలె క్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల కు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత కళాశాల షెడ్లు సైతం తొలగించాలని అన్నారు. పట్టణంలో జంక్షన్అభివృద్ధి చర్యలుచేపట్టాలన్నారు. ఆ అంబేద్కర్ విగ్రహం వద్ద కూలిపోయే స్థితిలో ఉన్న పా ఠశాలనుతొలగించాలని,సుల్తానాబాద్ పట్టణం లో నూతనంగా పాఠశాల, జూనియర్ కళాశాల నిర్మా ణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కలె క్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ ,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎంపీడీవో దీ ప్యదర్శనరావు, ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి,సం బంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం


- స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఖమ్మం, జనవరి 8( నినాదం న్యూస్):** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉదయం ప్రజా భవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిపై జిల్లా కలెక్టర్ లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని, మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగాబలోపేతంఅవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 4 ప్రదేశాల్లో 24 ఎకరాల స్థలాన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించినట్లు, ఇంకనూ 150 ఎకరాల మేర స్థలం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలతో తదుపరి చర్యలకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ ఎస్ఇ సురేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నినాదం క్లిక్ క్లిక్

## నిరంతర వెలుగులు..



ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో నిరంతరం వీధి దీపాలు వెలుగుతూనే ఉంటున్నాయి. నిబంధనల ప్రకారం సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మాత్రమే వీధిదీపాలు వెలగల్సి ఉండగా సిబ్బంది నిర్లక్ష్యంతో నిరంతరం వెలుతురు ఇస్తూనే ఉన్నాయి. పంచాయతీ నిర్లక్ష్యం వల్ల విద్యుత్ వృధా అవుతుంది. విద్యుత్ బిల్‌తో పాటు విద్యుత్ దీపాలు చెడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు పగలు వెలగకుండా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

– హరీష్ రాజిరెడ్డి ఆర్సి ఇన్‌చార్జ్ మంథని

# అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఎల్ఐసీ స్టాల్ ప్రారంభం



**హైదరాబాద్/నాంపల్లి, జనవరి8 (నినాదం న్యూస్) :** నాంపల్లిలో జరుగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తమ స్టాల్ ను బుధవారం ప్రారంభించింది. ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ ఈ స్టాల్ ను ప్రారంభించారు. ఎల్ఐసీ కస్టమర్లు, ఔత్సాహికులు ఈ స్టాల్ ద్వారా సేవలను పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా భావనను వివిధ వర్గాల ప్రజల అవసరాలను ఎల్ఐసీ ఎలా తీరుస్తుందో వివరించారు. ఎల్ఐసీ ఏజెంట్లుగా మారడం ద్వారా కలిగే ఉద్యోగ అవకాశాల గురించి ఇటీవల ప్రారంభించిన 'బీమా సఖి' కార్యక్రమం కింద మహిళలకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యత గురించి కూడా ఆయన వివరించారు. కాగా ఎల్ఐసీ అందిస్తున్న ఈ–సేవలు, ఆన్‌లైన్ సేవలు పాలసీదారుల ప్రయోజనం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించిన సమాచారం ఎల్ఐసీ స్టాల్ ద్వారా ప్రజలకు అందించబడుతుంది. ప్రతి సంవత్సరం ప్రదర్శనలో ఎల్ఐసి పాల్గొంటున్నందుకు స్టాల్ అలంకరణ నిర్వహణలో బహుమతులు గెలుచుకున్నందుకు ఎగ్జిబిషన్ సొసైటీ గౌరవ కార్యదర్శి శ్రీ బి. సురేందర్ రెడ్డి సంస్థను అభినందించారు. ఎల్ఐసీ నుండి ఆర్. సతీష్ బాబు, ఉతప్ జోసెఫ్, సరస్వతి గోపకుమార్, జిబివి రామయ్య, ప్రమోద కుమార్ సాహూ మరియు ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆ సన్నివేశాలను తొలగించండి

## : కోర్టును ఆశ్రయించిన రమ్య



అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని ఫుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.

# నేను ఎవరినీ ఉద్దేశించి అలా వ్యాఖ్యలు చేయలేదు : రాజేంద్రప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే.. ఈ విషయంపై మరోసారి స్పందించాడు రాజేంద్రప్రసాద్. ఈ విషయంపై నేను ఇటీవల అల్లు అర్జున్‌ని కలిశాను. అయితే బన్నీ మాట్లాడుతూ.. మీరు ఆ మాటలు అనలేదని నాకు తెలుసు అన్నాడు. పిచ్చోడా నేనే అన్నాను అని చెప్పాను. దానికి బన్నీ మీరు అన్నది తెలుసు. కానీ మీరు వేరే ఉద్దేశ్యంతో అనలేదు అని తెలిపాడు. సరిగ్గా చెప్పావు. నా ఉద్దేశ్యం అది కాదు. ఇప్పుడు సోషల్ మీడియా ఎలా తయారయ్యింది అంటే.. నేను నాకు తెలిసిన ఒక మీడియా మిత్రుడిని అడిగాను. నేను మాట్లాడింది ఒకటి అయితే నువ్వు టైటిల్ వేరే ఎందుకు పెట్టావు అని నిలదీయగా.. వాడు అలా థంబ్‌నెల్స్ లేకపోతే ఎవరు చూడట్లేదని తెలిపాడు. దీంతో నేను షాక్ అయ్యాను. ఇలా చేయడం వలన తెలికుండానే నెగిటివ్‌గా పోతున్నాయి. అంటూ రాజేంద్ర ప్రసాద్ చెప్పుకోచ్చాడు.

# గేమ్‌ఛేంజర్.. డాకు మహారాజ్‌కు ఏపీ హైకోర్టు బిగ్‌షాక్



ఈ ఏడాది సంక్రాంతికి టాలీవుడ్ నుంచి పెద్ద సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన చిత్రం గేమ్ ఛేంజర్, నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్.. విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు పండుగ బరిలో నిలిచాయి. ఇందులో గేమ్ ఛేంజర్ మూవీ ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఈనెల 12న డాకు మహారాజ్ విడుదల కానుంది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం వస్తుంది. ఈ సినిమాల విడుదల సందర్భంగా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతులు సైతం మంజూరు చేసింది. అయితే ఈ టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయిన విషయం తెలిసిందే. టికెట్ల ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇందులో గేమ్ ఛేంజర్, డాకు మహరాజ్ సినిమాలకు సంబంధించిన మూవీటీమ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల పెంపు జరిగిందని ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేయాలని పిల్‌లో కోరారు. అయితే ఈ పిటిషన్‌ని నేడు విచారించిన హైకోర్టు టికెట్ల రేట్లపై సంచలన తీర్పును వెల్లడించింది. ఈ రెండు సినిమాల టికెట్ రేట్లను 14 రోజులు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వగా.. ఈ అనుమతిని 10 రోజులకు కుదించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం విడుదలైన 10 రోజుల వరకు పెంచిన రేట్లు అందుబాటులో ఉండనున్నాయి.


# రజినీ కూలీ సినిమా వాయిదా కారణం ఏంటో తెలుసా..?



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం కూలీ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ కోసం థాయ్‌లాండ్‌కు కూడా పయనమయ్యాడు. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని.. నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13 నుంచి జనవరి 28 వరకు కొనసాగుతుందని కూడా చెప్పాడు. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే కూలీ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేస్తున్నారంటూ ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇదే నిజమైతే ఇంతకీ కారణమై ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా స్పష్టత ఇస్తారేమో చూడాలి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వార్ 2 కూడా ఇదే రోజు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. లోకేశ్ కనగరాజ్ టీం ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించారిన తెలిసిందే. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# శర్వానంద్ కోసం నందమూరి.. కొణిదెల హీరోలు

హిట్టు ఫ్లాప్‌లు సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు టాలీవుడ్ నటుడు శర్వానంద్. గతేడాది మనమే అంటూ వచ్చి విజయాన్ని అందుకున్నాడు. అయితే ఈ నటుడు ప్రధాన పాత్రలో వస్తున్న తాజా ప్రాజెక్ట్ శర్వా 37. 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. వారిలో ఒకరు సంయుక్త కాగా మరొకరు యంగ్ బ్యూటీ సాక్షి వైద్య. ఇప్పటికే ఈ సినిమా నుంచి శర్వానంద్ తో పాటు సాక్షి వైద్య ఫస్ట్ లుక్స్ రిలీజ్ అయ్యాయి. తాజాగా ఈ మూవీ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ టైటిల్ లాంచ్ కోసం నందమూరి హీరోతో పాటు కొణిదెల హీరో ముఖ్య అతిథులుగా రానున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే వారెవరు అనేది తెలియాలంటే జనవరి 14 వరకు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీకి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్ ఫిక్స్ అయినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. గతంలో ఇదే పేరుతో బాలయ్య ఓ సినిమా చేశారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.




# విలన్‌గా మారిన స్టార్ హీరో



ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలలోను సీనియర్ స్టార్ హీరోలు విలన్ల అవతారమెత్తుతున్నారు. కొందరు లీడ్ రోల్ ఆఫర్స్ రాకపోవడంతో, మరికొందరు నటనలో వైవిధ్యతను చూపించేందుకు విలన్లుగా అవతారమెత్తి ఇండస్ట్రీలో ఎక్కువ కాలం ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా దక్షిణాదికి చెందిన ఓ స్టార్ హీరో ఇప్పుడు విలన్ అవతారమెత్తాడు. ఇంతకీ ఆ హీరో ఎవరంటే..

జాతీయ అవార్డు విజేత, దర్శకురాలు సుధా కొంగర ప్రస్తుతం తమిళ్ యాక్టర్ శివ కార్తికేయన్ 25వ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం విలన్ గా స్టార్ యాక్టర్ 'జయం రవిని' పరిశీలించారు. దీనికి ఆయన ఓకే కూడా చెప్పేశాడు. ఇదంతా ఎలా జరిగింది అనే అనుభవాన్ని హీరో శివ కార్తికేయన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన మాట్లాడుతూ.. "ఇందులో అత్యంత ఆసక్తికరమైన విషయం జయం రవి సర్ విలన్ పాత్ర చేయడం. ఇది చాలా బలమైన పాత్ర. ఆయన 'యస్... ఈ సినిమా చేస్తున్నాను' అని చెప్పినప్పుడు నాకు ఎంతగానో సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, నేను కాలేజీలో ఉన్నప్పుడే ఆయన సినిమాలు చూడడం ప్రారంభించాను. నా కాలేజ్ డేస్ సమయంలో ఆయన సినిమా రంగంలోకి ప్రవేశించారు. చిత్ర పరిశ్రమలో ఆయన నాకు సీనియర్. ఆయన సినిమాలను ఎంతో ఆస్వాదించాను. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం, ఒకరిపై ఒకరు పోరాడే సన్నివేశాల్లో నటించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఇక సుధా మేడమ్ చాలా శ్రద్ధగా ప్రణాళికలు సిద్ధం చేస్తారు. అందుకే ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం ఉండదు. ఆమె ఎప్పుడూ ఎనర్జీతో ఉంటారు" అన్నారు సినిమా థియేటర్లు "మేం ఈ సినిమాకి షూటింగ్ ప్రారంభించాం. రెండు రోజుల క్రితం ప్రోమో షూట్ జరిగింది. ఇంకా షూటింగ్ కొనసాగుతోంది. ఇది పెద్ద స్థాయిలో తెరకెక్కుతున్న పీరియడ్ డ్రామా. ఇది మరింత భారీ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమాలో శ్రీలీల, అథర్వా నటిస్తున్నారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు. రవి కె. చంద్రన్ గారు సినిమాటోగ్రాఫీ చేస్తున్నారు. మరోవైపు ఏఆర్ మురుగదాస్ గారితో చేస్తున్న నా సినిమా 90 శాతం పూర్తయ్యింది. మిగిలిన 10 శాతం, సల్మాన్ ఖాన్ తో తీస్తున్న సినిమా షూటింగ్ ముగించుకుని మురుగదాస్ గారు తిరిగి వచ్చిన తర్వాత పూర్తి చేస్తాం" అని చెప్పుకొచ్చారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741